


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

29-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 299, పేజీలు : 10+4 వెల : 6.50



నా ఇమేజ్ దెబ్బతీసేందుకు వేలకోట్ల ఖర్చు: రాహుల్

కొవిడ్‌తో రైళ్లల్లో తగ్గిన వృద్ధుల ప్రయాణాలు 5లో




### హైకోర్టు ఉత్తర్వులపై స్టేకు

# సుప్రీం నో

### ప్రభుత్వానికి కొంత ఊరట, నిర్మాణ పనుల పరిమితిపై స్టే

**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అంశంపై ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు కొంత వరకు ఊరట నిచ్చింది. ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వలేదు.అయితే నిర్దిష్ట వ్యవధిలో రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్న ఆ కోర్టు నిర్ణయంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్టే ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు ఈ విషయంలో ఇచ్చిన తీర్పుపై కీలక వ్యాఖ్యలు చేసింది. నెల రోజుల్లో కొన్ని పనులు, ఆరు నెలల్లో మరికొన్ని పనులు చేయాలని హైకోర్టు ఎలా ఆదేశించిందని ప్రశ్నించింది.ప్రభుత్వాన్ని హైకోర్టు నడిపిస్తుందా? అని అడిగింది. కోర్టే అన్ని నడిపితే మంత్రివర్గం, ప్రభుత్వం ఎందుకని ఘాటు గానే వ్యాఖ్యానించింది. హైకోర్టు ఈ విషయంలో తన పరిధిని అతిక్రమించిందని సుప్రీం కోర్టు అభి ప్రాయపడింది.హైకోర్టు ప్రభుత్వాన్ని నడిపిస్తుందా? లేక పట్టణ ప్రణాళికాసంస్థా? అని వ్యాఖ్యానించింది. అభివృద్దిని ఒకే చోట ఎలా నిర్వహిస్తారు. మరోచోట అభివృద్ధి చేయకూడదనడం ఎలా సబబు అని న్యాయస్దానం సూటిగానే ప్రశ్నించి నిర్మాణ పనులపై పరిమితులు విధిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.అమరావతి అంశంలో ఇంకా లోతుగా అధ్యయనం చేయాలని అభిప్రాయపడింది.

రాజధాని ఎక్కడ ఉండాలనేదికుడా కోర్టు నిర్ణయించాలా? అని ఆశ్చర్యం వ్యక్తం చేసింది.రాష్ట్ర ప్రభుత్వం తరపున మాజీ అటార్ని జనరల్ కెకె వేణుగోపాల్, శ్రీరామ్, నిరంజన్‌రెడ్డి వాదనలు విన్పించారు. రాజధాని ప్రాంత రైతుల తరపున సీనియర్ న్యాయవాది శ్యాందివాన్ వాధించారు. హైకోర్టు ఆదేశించిన ఆయా అంశాలపై స్టే విధించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును కోరారు.దానికి సుప్రీం కోర్టు నిరాకరిస్తూ కాలపరిమితికి సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులపై మాత్రమే స్టేఇచ్చింది. కేసు విచారణను సుప్రీం కోర్టు జనవరి 31కి వాయిదా వేసింది.



### రైతు సంక్షేమానికి

# 1.38 లక్షల కోట్లు

### ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రుణాల కింద రూ.200కోట్లుపైగా జమ

### సకాలంలో చెల్లించిన రైతన్నలకు రూ.160.55 కోట్లు వడ్డీ రాయితీ

### పంట నష్టపోయిన రైతులకు రూ.39.39 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతన్నలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రైతు ప్రయోజనాల కోసం గత మూడున్న ఏళ్ల తమ ప్రభుత్వంలో రూ.1,37,975.47 కోట్లును కేటాయించినట్లు సిఎం జగన్ వెల్లడించారు.2022 జూలై-అక్టోబరు మధ్య ఖరీఫ్‌లో కురిసన అధికవర్షాలకు,వరదలకు పంట నష్టపోయిన 45,998 మంది వ్యవసాయ, ఉద్యానవన రైతులకు రూ.39.39 కోట్లు ఇన్‌పుట్ సబ్సీడీని తరుణం(సీజన్)ముగియక ముందే ప్రభుత్వం కేటాయించింది. వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ సున్నావడ్డీ రుణాలను రబీ 20-21, ఖరీఫ్ 2021లో రుణాలు సకాలంలో చెల్లించిన 8,22,411 మంది రైతన్నలకు రూ.160.55కోట్లు వడ్డీ రాయితీ సోమ్ము ప్రభుత్వం కేటాయించింది.ఈ రెండింటి సంబంధించిన సుమారు రూ.200 కోట్లకు పైగా మొత్తాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలకు జమ సిఎం వైఎస్ జగన్ చేసారు. ఈ మొత్తానికిగాను భారీ చెక్కు నకళును ఆవిష్కరించారు.తన కార్యాలయం వేదిక సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ముందుగా ర్యాప్తంగా ఆయా జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో సిఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు నష్టపోయిన 21.31లక్షల మంది రైతన్నలకు ఇన్‌పుడ్ సబ్సిడీ అక్షరాల రూ.1,824.78 కోట్లు అందించిందన్నారు.గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.1,180 కోట్లుతో ఈ రోజు అందించిన రూ.160.55 కోట్లు కలిపి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు వైఎస్సాఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 73.88లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.1,834.55 కోట్లు రైతులకు అందించామన్నారు.

రైతు మోమున చిరునవ్వులు విరిసితేనే రాష్ట్రం కళకళలాడుతుందన్నారు. రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించే మరో శుభకార్యానికి శ్రీకారం చుట్టామన్నారు. రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో ఏ తరుణానికి ఆ తరుణాన్నే ప్రామాణికంగా తీసుకుంటున్నామన్నారు. మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చూడుతున్నామన్నారు. రైతులు ఇబ్బంది పడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో 62శాతం జనభా వ్యవసాయం మీద ఆధారపడిజీవిస్తున్నారన్నారు. అటువంటిరైతు ఇబ్బంది

≫2

# 'మార్గదర్శికి' నోటీసులిస్తున్నాం

### స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రామకృష్ణ



**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో చిట్‌ఫండ్‌ల్లో అత్యధికం భాగం నిబంధలను విరుద్దంగానే నిర్వహిస్తున్నారని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రామకృష్ణ స్పష్టంచేసారు. ఇందుకు మార్గదర్శి చిట్‌ఫండ్స్ మినహాయింపు కాదన్నారు. ఈ సంస్థల్లో డబ్బుకు ఏ మేరకు భద్రత ఉందనే సందేహం ఉందన్నారు.మార్గదర్శి ఖాతాదారులకు డబ్బుకు భరోసా ఇవ్వగలిగే స్థితిలో ఉందో ఆలోచించాల్సి ఉంది. చిట్స్ నిర్వహణకు సంబంధించి స్పష్టమైన నిబంధనలున్నాయన్నారు.వాటిని అతిక్రమిస్తే నేరమవుతుందన్నారు.చిట్స్,లాటరీలు తదితర అంశాలకు సంబంధించి నిబంధనలను ఉల్లఘించడం చట్టాన్ని నిర్లక్ష్యం చేయడం అవుతుందన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తరువాత స్టాట్యూటరీ డాక్యుమెంట్లు ఫైల్ చేయలేదన్నారు. మార్గదర్శి ఆర్థిక

≫2

### వివేకా హత్య కేసు బదలీపై

## రెండు రోజుల్లో స్పష్టత

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ వ్యవసాయశాఖ మంత్రి దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని పిటిషన్‌పై ఒకట్రెండు రోజుల్లో తీర్పు ఇవ్వనున్నట్లు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్‌షా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు విషయంలో తమకు స్వరాష్ట్రంలో న్యాయం జరిగే అవకాశాలు లేకపోవడం, సాక్షులపు బెదిరించే అంశాలు

≫2

# కలెక్టరేట్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ కార్పొరేటర్ తన స్థలం అమ్మేశాడని, ఎన్ని కార్యాలయాలు ఎన్ని రోజులు తిరిగినా న్యాయం జరగలేదని సోమవారం బాధిత మహిళ సత్తార్ మస్తానమ్మ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోబోయారు. విషయం తెలుసుకున్న నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరంరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు తిరుమలనాయుడు బాధితుల వద్దకు వెళ్లి వారితో చర్చించి డీఆర్‌వో నారాయణమ్మ వద్దకు తీసుకెళ్లి సమస్య వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మన స్థిరాస్తులు అలాగే ఉంటాయనుకోవడం భ్రమపడటమేనని, రైల్వేస్టేషన్‌లో బ్యాగులు గల్లంతయినట్లు స్థిరాస్తులు కూడా గల్లంతయిపోతున్నాయని ఆరోపించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని చాణిక్యపురిలో నివసించే మస్తానమ్మ వలస కూలీలుగా ఉంటూ నెల్లూరు 29వ డివిజన్‌లో 48 అంకణాలు స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. 17 సంవత్సరాల ముందు ఆ

≫2





**VIJAYAWADA:** VARUN MOTORS: 9885701729 | MITHRA AUTO AGENCY: 8886063544 **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956 | 7799787967 **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 9500164999 **NELLORE:** BHARGAVI AUTOMOBILES: 9248788999 | VISHNU CARS: 7995088876 **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



గోవాలో జరిగిన ఇఫి ముగింపు వేడుకల్లో సోమవారం కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ చేతులమీదుగా 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకుంటున్న చిరంజీవి

# జీవితాంతం సినీరంగలోనే ఉంటా: చిరంజీవి

## ఇఫీ వేడుకల్లో 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్న మెగాస్టార్

**పనాజీ, నవంబరు 28:** గోవాలో జరిగిన 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ముగింపు వేడుకలో మెగాస్టార్ చిరంజీవి 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ..తాను ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. గతంలో నిర్వహించిన చలన చిత్రోత్సవాల్లో ఒక్క దక్షిణాది నటుడి ఫోటో లేకపోవడంపై చాలా బాధపడ్డానన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఇఫీ, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

'నేను ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించా. శివశంకర వరప్రసాద్ అనే నాకు..సినీ పరిశ్రమ చిరంజీవిగా మరో జన్మనిచ్చింది. చిత్ర పరిశ్రమలో 45 ఏళ్ల ప్రయాణం నాది. మధ్యలో ఓసారి రాజకీయాల్లోకి వెళ్లా..అప్పుడే సినిమా విలువ ఏంటో తెలిసింది..ఏ రంగంలో అయినా అవినీతి ఉండొచ్చు..చిత్రరంగంలో ఉండదు. ఇక్కడ టాలెంట్ ఒకటే ఉన్నతస్థాయికి తీసుకెళ్తుంది అని చిరంజీవి అన్నారు. తానీ స్థాయిలో ఉండటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులే కారణమని, వారి ప్రేమకు తాను దాసుడనన్నారు. కొన్నేళ్ల క్రితం జరిగిన చలన చిత్రోత్సవాల్లో ఒకదానికి వచ్చానని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. ఆ సందర్భంగా జరిగిన అవార్డు ఫంక్షన్‌లో దక్షిణాదికి చెందిన ఒక్క హీరో ఫోటో కూడా లేకపోవడం చూసి చాలా బాధపడ్డానన్నారు. ఇదొక ప్రత్యేక అవార్డు. ఈ క్షణం కోసం తాను దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్నానని చిరంజీవి అన్నారు. సినిమా ఎక్కడైనా తీయొచ్చు. కానీ, అది భారతీయ సినిమా అని గుర్తు పెట్టుకోవాలి. ఇప్పుడు ప్రాంతీయభేదాలుపోయి భారతీయ సినిమా అనే రోజు వచ్చింది. తనకు యువ హీరోలు పోటీ కాదని, తానే వాళ్లకు పోటీ అని, వాళ్లకు ఇక కష్టకాలమే అని చిరంజీవి నవ్వుతూ అన్నారు.

# నోటీసులిస్తున్నాం

≫ స్థితిపై అనుమానాలున్నా యన్నారు. ప్రతి చిట్ వివరాలు ఇస్తేనే వాస్తవం తెలుస్తుందన్నారు. ఒక చిట్‌కు సంబంధించిన డబ్బును ఇతర వ్యాపారాలకు వాడ కూడదని స్పష్టం చేసారు. అలా చేయగం ఆర్థిక నేరమవుతుందన్నారు. ఉషోదయ, ఉషాకిరణ్ సంస్థల్లో మార్గదర్శి పెట్టుబడులు పెట్టిందన్నారు. ఇందుకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. ఈ విషయంలో మార్గదర్శి ఖాతాదారులకు మోసగించిందన్నారు. ఈ విషయంలో సమాచారం అడిగితే మార్గదర్శి సహకరించడం లేదన్నారు. అంతేకాకుండా తప్పుడు ప్రచారాన్ని చేస్తోందన్నారు. తాము ఆ సంస్థ ప్రతినిధులను దుర్భాషలాడినట్లు ప్రచారం చేస్తోందన్నారు. చాలా రకాలుగా అక్రమాలకు పాల్పడినందున చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజుల్లో షోకాజ్ నోటీసులు ఇస్తామన్నారు. మార్గదర్శి అకౌంట్ల నిర్వహణ సక్రమంగా లేనందున స్పెషల్ ఆడిట్ చేయాలని ఆదేశించామన్నారు. ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశాలు ఇస్తామన్నారు. తెలంగాణా అధికారుల సహకారంతో హైదారాబాద్ సంస్థల్లో తనిఖీ చేస్తామన్నారు. మాకు ఏ సంస్థపైనా వివక్ష ఉండదన్నారు. 2018లో కఫిల్ చిట్‌ఫండ్స్‌పై చర్యలు తీసుకున్నామన్నారు. 2022 వరకు కపిల్ చిట్‌ఫండ్స్‌కు కొత్త చిట్‌కు అనుమతి లేదన్నారు. 2018లో కుడా మార్గదర్శి బ్యాంక్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదని ఐజీ రామకృష్ణ తెలిపారు. ఇవాళ్టికి కుడా మార్గదర్శి సెకండ్ అకౌంట్ వివరాలు ఇవ్వలేదని ఐజి రామకృష్ణ తెలిపారు, ఈ చిట్ ఫండ్ కంపెనీనే కాదు, ఇతర చిట్ సంస్థల విషయంలోను తమ శాఖ పరిధిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాము నిబంధనలను అధిగమిస్తున్నామనడంలో నిజంలేదన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# డాక్టర్ జవహర్‌రెడ్డి

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**విజయవాడ.నవంబరు28.ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరిగి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి పదవి డాక్టర్ జవహర్‌రెడ్డికే ఖరారైంది. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో ప్రధాన మంత్రి ఎవ్వరనే అంశానికి తెరపడింది. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో ప్రస్తుతం కొనసాగుతున్న డాక్టర్ సమీర్‌శర్మకు ఎక్స్‌టేన్షన్‌పై కొనసాగుతున్నారు. ఆయన పదవి కాలంపొడిగింపు మాసాం తానికి ముగుస్తోంది. అయితే ప్రభుత్వం ఆయన పదవి కాలాన్ని పొడిగించాలని అభిప్రాయపడింది. అనారోగ్యకారణాలతో ఆయన అందుకు సుముఖత చూపలేదు. ఇటీవలే ఆయన హృదయ సంబంధ చికిత్స జరిగింది. ఆ తరువాతకూడా ఆయన విధి నిర్వాహణలో ఉంటూ కుడా స్పృహ తప్పే పరిస్థితులు సంభవించాయి. ఈ మధ్య సీఎస్ హోదాలో చివరిసారిగా సమీర్‌శర్మ తిరుపతి వెంకన్నను దర్శించుకున్నారు. ఆయన స్థానంలో యర్రా శ్రీలక్ష్మిని నియమించాలని ప్రభుత్వం తొలుత భావించింది. అనారోగ్య కారణాలు ఉన్నందున, ఆమెకుడా సీఎస్ బాధ్యతల నిర్వాహణకు అంగీకరించలేదు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్యశాఖలోను, టిటిడిలోను, ఇతర ప్రభుత్వపరంగా కీలక బాధ్యతలు నిర్వహించి. ప్రస్తుతం సీఎంవో కీలకబాధ్యతను వ్యవహిస్తున్న డాక్టర్ జవహర్‌రెడ్డి అవుతారని ప్రచారం జరిగింది. అయితే ఆయన స్థానంలో గిరిధర్ అరుణిమేకు సీఎం అవకాశం కల్పించినట్లు బలీయమై కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే చివరి నిమిషాల్లో జవహర్‌రెడ్డికి ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు వస్తాయనన్నట్లుగా అవి విడుదలయ్యాయి..జవహర్‌రెడ్డితో సీఎం జగన్‌కు అత్యంత సాన్నిహిత్యం ఉంది.



సోమవారం న్యూఢిల్లీలో వివిధ శాఖలతో ప్రిబడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# ఆత్మహత్యాయత్నం

≫ స్థలాన్ని కొనుగోలు చేశారని, స్థలం వీళ్లదేనని ఎమ్మార్వో కూడా సర్టిఫికేట్ ఇచ్చి ఉన్నారని, అందులో కొంత భాగం ఆక్రమణకు గురైందని అన్నారు. 2019 నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి 15 సార్లు తిరిగారని, నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 15 సార్లు తిరిగారని, అన్నింటికీ రసీదులు ఉన్నాయని వివరించారు. ఎవరు న్యాయం చేయకపోవడంతో తమ బిడ్డలతో కలిసి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధమైపోయారని బాధను వ్యక్తపరిచారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రక్షించాల్సిన వారే భక్షకులుగా మారిపోయారని, కష్టపడి సంపాదించుకున్న 48 అంకణాలు స్థలాన్ని ఆక్రమించి అక్కడ పెద్ద బిల్డింగ్‌లు కడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. వారి స్థలంలో ఉన్న చిన్న రేకులు ఇంటిని కూడా ధ్వంసం చేశారని, అధికారం శాశ్వతం అనుకుని ఒళ్లు తెలియకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ఒక దోమకాటుకే మన ప్రాణాలకు అపాయం ఉందని, అధికారాన్ని చూసుకుని విర్రవీగొద్దని హితవు పలికారు. పేదలపై ప్రతాపం చూపిస్తున్నారని అరాచకాలను సృష్టిస్తున్నారని ఇదంతా సరైన పద్ధతి కాదని, ఈ విషయంప కలెక్టరేట్‌తో చర్చిస్తామని అన్నారు. పేద మైనారిటీ మహిళ ఆత్మహత్య చేసుకునే స్థితికి ప్రభుత్వం తీసుకొచ్చిందని, అధికారులు పోలీసులు అందరూ కలిసి వారికి అన్యాయం చేశారని ఆరోపించారు. మస్తానమ్మకు న్యాయం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# రెండు రోజుల్లో స్పష్టత

≫ న్నందున మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. ఈ కేసులో సోమవారం విచారణ జరిగింది. ముందుగా వచ్చిన సమాచారాన్ని అనుసరించి ఈ రోజు ఈ విషయంలో తీర్పు రావాల్సివుంది. అయితే తీరును ఒకటి లేదా రెండు రోజుల్లో వెల్లడిస్తామని సుప్రీం కోర్టు ధరా ్మసనం తెలిపింది. ఇదే సందర్భంలో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీం కోర్టులో సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. కేసు బదిలీ అంశంపై తగిన నిర్ణయం తీసుకున్న తరువాతనే బెయిల్ రద్దుపై విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ అంశానికి సంబంధించి కేసును డిసెంబరు2కి వాయిదా వేసింది.

### వారం - వర్జ్యం

**29-11-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
షష్ఠి మ.03-30; శ్రవణం మ.01-28
వర్జ్యం సా.5-12 ల 06-41
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# 1.38 లక్షల కోట్లు



రైతులకు పంటనష్టం, వడ్డీలేని రుణాల చెల్లింపు సంబంధిత చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

≫ పడితే మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రోడ్డున పడుతుందన్నారు. ఇది తెలిసి కుడా గతంలో రైతు సంక్షేమానికి ప్రయత్నించలేదన్నారు, తమ ప్రభుత్వం రైతుల కోసం ఆలోచించినట్లుగా ఏ ప్రభుత్వం ఆలోచించలేదన్నారు. ఇవాళ మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఈ -క్రాప్‌ద్వారా పారదర్శకంగా సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించి మరీ నమోదైన వాస్తవంగా బాధితులైన వారికి పంట నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు. ఈ క్రాప్‌డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా వేయడం జరిగిందన్నారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా రైతు భరోసా కేంద్రాల్లో లబ్దిదారుల జాబితాల ప్రదర్శన జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలోనే రైతులు తమ వివరాలు చూసుకొని పేర్లులేకపోతే ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు, పరిశీలనానంతరం పొరపాటు జరిగితే సరిదిద్దే కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఏ సీజన్ జరిగిన పంటనష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా క్రమం తప్పకుండా ఇన్‌పుట్ సబ్ ్సడీ నేరుగా రైతన్నల ఖాతాల్లోనే జమచేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 21.1లక్షల మంది రైతన్నలకు అందించిన ఇన్‌పుట్ సబ్సీడీ రూ.1,834.78కోట్లు అని తెలపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక వంటి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా సంస్కరణలను తీసుకుని వచ్చిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఏ ఒక్క రైతు వ్యవసాయంపై పెట్టుబడి నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ దిశలో రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందన్నారు. వ్యవసాయరంగంలో ఆర్బీకెలు కీలకంగా వున్నాయన్నారు. వీటిని కేంద్ర బిందువుగా చేసుకుంటూ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు జరుగుతాయన్నారు., ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతాంగానికి అదే వ్యవసాయ తరుణంలో నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 39నెలల కాలంలో 52.38 మంది లక్షల రైతులకు రూ.25,971.33 కోట్లు మేరకు రైతు భరోసా లబ్ధి, ఉచిత పంటల బీమా కింద 44,28లక్షల మందికి రూ.6,684.84 కోట్లు, ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన 2.34లక్షల మంది రైతులకు 1,834.78కోట్లు అందజేసామన్నారు. నేటి రూ.48,793.87 కోట్ల మేరకు ధాన్యం,7,156.00 కోట్లు మేరకు ఇతర పంటలను కొనుగోలు చేసామన్నారు. ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ కింద కింద రూ.27,800కోట్లు, ఆక్వారైతులకు విద్యుత్తు రాయితీ కింద రూ.2,647కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన ధాన్యం సేకరణ బకాయిలు రూ..960కోట్లు చెల్లించామన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు రూ.384కోట్లు కేటాయించామన్నారు. శనగరైతులకు బోనస్‌గా రూ.300కోట్లు కేటాయించామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ పథకాల కింద రైతన్నలకు జగనన్న ప్రభుత్వం అందించిన సాయం రూ.61.400.28కోట్లు కేటాయించామన్నారు. విత్తనాల సబ్సీడి కింద రూ.383కోట్లు బకాయిలను చెల్లించామన్నారు. విత్తనం నుంచి అమ్మకం వరకు రైతలకు తోడుగా ఉంటున్నామన్నారు. గ్రామాల్లో గిడ్డంగులు, ప్రాథమిక ప్రోసెసింగ్ సెంటర్లు, జనతా బజార్లు. నియోజకవర్గ స్థాయిలో సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ ఏడాదిలో పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉచిత విద్యుత్తు శాశ్వత ప్రాతిపదికన ఇవ్వడానికి 10వేల మెగా వాట్ల ప్రాజెక్టు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. వ్యవసాయం రాష్ట్రానికి కీలక ఆర్థిక వనరుగా ఉందన్నారు. తదనుగుణంగా ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే లక్ష్యంతోనే ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు, రైతులు క్షేమంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వఉద్దేశమన్నారు. ఆ దిశలోనే రైతులకు వ్యవసాయరంగంలో యాంత్రీకరణ దిశలో వినియోగించే పరికరాలను సైతం రాయితీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతేకాకుండా రైతు బజారుల్లోను వీటిని వ్యవసాయ అవసరాలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు, సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధికి రూ.13.58లక్షలకు ప్రయోజనం జరిగే విధంగా రూ. 1,264.24 కోట్లు కేటాయించామన్నారు. ఆయిల్‌ఫామ్‌రైతులు 0.32 లక్షల మందికి రూ.85.47 కోట్లు, వైఎస్సార్ యంత్రసేవ కింద రూ.1,023కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నిధికింద రూ.2000కోట్లు, పంటల ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3000కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వాం రైతులకు విత్తనం దగ్గర నుంచి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు ప్రభుత్వం సహకరిస్తోందని స్పష్టం చేసారు. వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఏపీ అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, సీఎస్ డాక్టర్ సమీర్‌శర్మ వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, ఉద్యానం, పట్టుశాఖ కమీషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్, వ్యవసాయశాఖ కమీషనర్ పి.హరికిరణ్, రెవెన్యూశాఖ ఎక్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృషభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు స్థాన చలనం.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. శుభ వార్తలు వింటారు.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. విశేష వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** కుటుంబ ఖర్చులు అధికం. దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
64.63కోట్లు
మరణాలు-66.37 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 291
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 2
మృతులు -0

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:28/11/22

| DAY - SINGAM SERIES Dr No:163 | DAY - KUIL SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.100000/- 739982 | 1st Prize Rs.100000/- 249395 |
| 2nd Prize Rs.7000/- 21013 | 2nd Prize Rs.7000/- 42472 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13527 15688 54152 56077 62647 | 01678 02653 07103 08397 36301 |
| 71916 82324 85019 85186 86621 | 56809 63942 79657 88643 95880 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0598 1819 2426 2507 2584 3893 4322 | 0788 3535 5332 5447 5487 6914 7762 |
| 7281 7521 7671 | 8120 9089 9694 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0663 1183 1920 4904 5772 6034 6461 | 0554 0711 0782 1954 2835 3412 4245 |
| 7744 7998 8152 | 5475 7718 9678 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1536 3473 5260 6494 7662 9179 | 0046 2131 3609 4969 6344 7912 8806 |
| 0133 1597 3477 5285 6559 7672 9298 | 0215 2139 3706 5108 6531 7914 8853 |
| 0277 1708 3636 5313 6594 7721 9312 | 0263 2145 3792 5271 6539 7935 8877 |
| 0421 1760 3712 5540 6724 7836 9353 | 0508 2256 3822 5301 6579 7964 9147 |
| 0433 1890 3724 5614 6815 7852 9364 | 0542 2313 3954 5309 6734 7980 9405 |
| 0592 1903 3908 5673 6879 7926 9519 | 0577 2587 4134 5495 6994 8104 9409 |
| 0629 2218 4125 5906 6901 8036 9580 | 0589 2609 4158 5610 7037 8126 9424 |
| 0681 2602 4191 6025 7002 8123 9602 | 0858 2906 4205 5671 7136 8135 9719 |
| 0861 2842 4563 6038 7031 8442 9719 | 0962 2953 4259 5804 7176 8164 9781 |
| 1155 2940 4603 6054 7132 8472 9805 | 1047 3176 4287 5820 7439 8186 9984 |
| 1282 2959 4783 6181 7317 8479 | 1585 3204 4334 5822 7497 8318 |
| 1403 2971 4959 6244 7399 8506 | 1698 3420 4452 5925 7585 8354 |
| 1425 3014 5042 6304 7427 8577 | 1741 3480 4500 6009 7651 8398 |
| 1483 3262 5063 6307 7518 8789 | 1756 3483 4760 6019 7692 8514 |
| 1494 3312 5201 6462 7554 8836 | 2007 3549 4812 6071 7853 8569 |

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:28/11/22

| DAY - ROSA SERIES Dr No:163 | DAY - DEER SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.100000/- 926587 | 1st Prize Rs.100000/- 529826 |
| 2nd Prize Rs.7000/- 46263 | 2nd Prize Rs.7000/- 70314 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09404 12520 28958 37185 45324 | 03116 11122 14770 20626 25642 |
| 56881 67633 76015 91068 96912 | 42360 77972 82889 96649 98565 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0925 2191 3958 4770 7001 7421 7625 | 1760 1782 1878 1916 2619 5640 6326 |
| 8232 8971 9400 | 7719 8658 9868 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0491 1996 2077 6225 6896 7010 7251 | 1912 2513 2999 4407 5275 5505 7439 |
| 7265 8334 9575 | 8880 9401 9693 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1365 2900 3989 5622 7440 9348 | 0035 1397 3451 4619 6543 8091 9305 |
| 0051 1601 2948 4001 5764 7593 9373 | 0142 1419 3490 4710 6569 8398 9314 |
| 0052 1633 2997 4100 5780 7688 9402 | 0188 1677 3505 4804 6730 8545 9402 |
| 0121 1639 3143 4246 5819 7839 9560 | 0230 1779 3513 4990 6837 8607 9423 |
| 0356 1780 3147 4360 5869 7842 9606 | 0651 1858 3556 5131 6903 8674 9466 |
| 0506 1782 3164 4489 5934 8138 9734 | 0750 2258 3629 5133 7171 8700 9469 |
| 0582 1864 3203 4689 6009 8139 9846 | 0873 2303 3791 5308 7197 8995 9553 |
| 0678 1998 3312 4698 6049 8624 9862 | 0883 2462 3954 5334 7791 9092 9920 |
| 0939 2030 3328 4709 6176 8625 9893 | 1071 2718 4082 5361 7837 9106 9955 |
| 1003 2179 3354 4760 6290 8633 9998 | 1139 2939 4141 5449 7850 9133 9973 |
| 1048 2253 3409 5018 6455 8715 | 1229 3087 4193 5460 7923 9175 |
| 1094 2261 3631 5098 6612 8899 | 1288 3190 4318 5593 7974 9220 |
| 1115 2481 3644 5287 6978 8961 | 1303 3195 4544 5910 8008 9272 |
| 1164 2722 3669 5415 7162 9113 | 1358 3273 4575 6292 8043 9296 |
| 1181 2802 3919 5505 7258 9294 | 1377 3415 4576 6322 8066 9297 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:28/11/22

| DAY - THANGAM SERIES Dr No:163 | DAY - VAIRAM SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.100000/- 457638 | 1st Prize Rs.50000/- 243154 |
| 2nd Prize Rs.7000/- 50275 | 2nd Prize Rs.7000/- 59521 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00354 18393 20222 31003 57412 | 14015 26616 28712 29426 39408 |
| 68122 75954 81314 85164 94784 | 44152 51729 69154 83122 98067 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0038 0197 0327 1981 2084 4264 4651 | 0020 0623 1083 2275 5734 5878 6039 |
| 5673 8927 9169 | 7281 8863 9150 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2425 3220 4909 5794 7859 8375 8432 | 2200 2767 4583 4685 5671 6078 7892 |
| 8821 8885 9217 | 8109 9537 9806 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1006 2742 4587 5806 7349 8706 | 0040 1791 3127 5124 6481 7437 9122 |
| 0119 1219 3023 4648 5907 7370 8795 | 0061 1864 3324 5217 6521 7506 9232 |
| 0172 1232 3314 4669 6139 7426 9246 | 0110 1925 3874 5245 6638 7633 9446 |
| 0180 1351 3448 4678 6333 7447 9496 | 0257 2010 3945 5287 6640 7674 9493 |
| 0184 1797 3682 4827 6444 7474 9510 | 0277 2171 3976 5305 6740 7815 9550 |
| 0247 1921 3798 4846 6472 7654 9529 | 0456 2186 3985 5447 6808 7828 9732 |
| 0298 2029 3846 4937 6490 7757 9678 | 0499 2201 4043 5463 6859 8035 9811 |
| 0535 2091 4048 5218 6552 7870 9841 | 0540 2211 4302 5556 6938 8118 9837 |
| 0689 2109 4106 5227 6726 7896 9904 | 0815 2336 4340 5794 6986 8213 9896 |
| 0727 2119 4134 5269 6776 8034 9946 | 0971 2383 4513 5903 7035 8262 9963 |
| 0757 2258 4177 5304 6920 8251 | 1026 2500 4672 6158 7081 8274 |
| 0820 2378 4269 5306 6971 8490 | 1066 2740 4748 6175 7124 8346 |
| 0830 2397 4343 5447 7012 8615 | 1429 2756 4777 6231 7148 8523 |
| 0904 2573 4429 5448 7153 8691 | 1497 3042 4949 6349 7272 8577 |
| 0907 2691 4496 5564 7198 8693 | 1656 3091 5055 6423 7356 8580 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:28/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:163 | DAY - MANI SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.50000/- 329733 | 1st Prize Rs.50000/- 744756 |
| 2nd Prize Rs.7000/- 86069 | 2nd Prize Rs.7000/- 89272 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08821 15653 25996 30161 40238 | 04781 25027 28571 62351 68932 |
| 55159 57362 93587 98947 99593 | 79817 81952 82825 88051 94494 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1308 1329 3392 3974 4516 5546 5903 | 0992 1430 3706 4315 4548 5673 6063 |
| 6479 7968 8565 | 7266 7840 8857 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0604 1952 3515 3837 4407 4896 6743 | 1911 4287 5452 5540 6060 6111 6622 |
| 9328 9877 9953 | 7063 7844 9643 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1832 3192 4944 6225 7668 9002 | 0026 1543 3257 4330 5537 7083 9092 |
| 0054 2037 3436 5232 6305 7943 9057 | 0051 1577 3402 4434 5901 7151 9137 |
| 0311 2133 3458 5265 6415 8026 9123 | 0239 1582 3499 4629 5980 7163 9226 |
| 0460 2457 3491 5327 6457 8104 9223 | 0246 2058 3507 4677 6057 7205 9252 |
| 0541 2478 3495 5340 6512 8163 9258 | 0330 2159 3551 4908 6106 7239 9279 |
| 0664 2504 3553 5390 6684 8197 9436 | 0369 2191 3583 4920 6110 7310 9315 |
| 0849 2545 3647 5397 6787 8259 9582 | 0568 2194 3595 4980 6126 7315 9679 |
| 0994 2591 3710 5452 6801 8270 9584 | 0642 2218 3691 5033 6271 7349 9933 |
| 1025 2592 3866 5492 7026 8416 9604 | 0702 2295 3696 5042 6283 7391 9945 |
| 1041 2659 4013 5666 7042 8458 9655 | 0809 2333 3826 5183 6378 7426 9969 |
| 1195 2719 4246 5684 7080 8494 | 1005 2486 3839 5240 6569 7680 |
| 1235 2890 4583 5832 7287 8606 | 1089 2555 3954 5241 6580 7785 |
| 1258 2894 4621 5912 7329 8813 | 1142 2624 3995 5252 6724 7828 |
| 1345 3017 4659 6100 7352 8858 | 1276 2902 4270 5377 6736 8418 |
| 1824 3127 4780 6123 7360 8938 | 1481 3103 4297 5434 7014 8908 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:28/11/22

| DAY - KUMARAN SERIES Dr No:163 | DAY - VISHNU SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.50000/- 643846 | 1st Prize Rs.50000/- 837542 |
| 2nd Prize Rs.7000/- 32399 | 2nd Prize Rs.7000/- 47878 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15192 21181 34350 35787 46460 | 05456 07362 21035 31408 31735 |
| 54855 62641 76104 82240 93163 | 45655 71552 78680 82167 95801 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0342 1042 2682 2802 3127 4478 6295 | 0770 2130 3900 4751 5702 7546 8333 |
| 7565 8908 8971 | 8346 8839 9683 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0378 1328 1928 3380 3539 3577 3590 | 0168 0223 2054 3207 6583 6692 6891 |
| 5547 5693 6394 | 8669 9775 9832 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0082 1670 3244 4394 5773 7060 8958 | 0015 1444 3015 4550 6755 8094 9037 |
| 0101 1689 3368 4413 5911 7284 9033 | 0068 1727 3088 4792 6778 8181 9059 |
| 0117 1791 3459 4483 6067 7336 9054 | 0072 1731 3152 4968 6832 8215 9275 |
| 0348 1795 3593 4524 6107 7389 9266 | 0246 1905 3276 5075 6973 8252 9300 |
| 0380 1834 3615 4652 6145 7393 9372 | 0533 2068 3284 5143 7005 8308 9364 |
| 0446 1992 3621 4703 6169 7731 9539 | 0583 2135 3335 5175 7168 8345 9554 |
| 0557 2200 3724 4846 6255 7929 9549 | 0623 2145 3508 5268 7231 8467 9565 |
| 0832 2343 3988 4967 6314 8005 9578 | 0954 2216 3675 5404 7416 8494 9654 |
| 0876 2347 4102 4981 6508 8006 9762 | 0959 2230 3848 5435 7522 8543 9752 |
| 0900 2354 4123 5014 6525 8472 9900 | 1029 2308 3920 5453 7533 8553 9813 |
| 0949 2367 4321 5151 6654 8594 | 1116 2622 4185 5740 7598 8560 |
| 0966 2829 4335 5156 6735 8812 | 1170 2706 4237 5881 7769 8712 |
| 1011 2885 4340 5572 6759 8822 | 1228 2742 4280 6484 7856 8850 |
| 1476 2887 4349 5715 6813 8860 | 1279 2792 4339 6676 7996 8994 |
| 1635 3089 4356 5718 7053 8915 | 1299 2948 4343 6744 8011 9028 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:28/11/22

| DAY - SWARNALAXMI SERIES Dr No:163 | DAY - LION SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.50000/- 321304 | 1st Prize Rs.50000/- 386589 |
| 2nd Prize Rs.7000/- 65145 | 2nd Prize Rs.7000/- 75713 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19264 21704 32504 43479 54356 | 18342 29829 31918 42499 53417 |
| 65565 76193 76706 87277 98632 | 64153 75334 86147 97318 97899 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0822 1965 4398 4841 5039 6098 6615 | 0444 1014 2958 3358 6027 6488 7469 |
| 7658 9134 9920 | 8585 9185 9851 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0000 0261 0852 1114 2043 3801 4992 | 0811 2307 2709 3395 3424 6541 6684 |
| 5176 8572 9929 | 9396 9457 9874 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1372 2876 4802 6483 7452 8876 | 0028 1363 2927 4292 6252 8360 9247 |
| 0042 1601 2904 4999 6547 7565 8884 | 0134 1439 2950 4343 6439 8377 9254 |
| 0204 1696 3046 5036 6686 7749 8914 | 0155 1458 2964 4422 6471 8482 9595 |
| 0477 1751 3179 5411 6688 7884 9069 | 0275 1559 3007 4750 6564 8498 9664 |
| 0621 1768 3268 5506 6698 7918 9402 | 0395 1643 3093 4761 6656 8534 9673 |
| 0629 1889 3276 5537 6741 7973 9431 | 0596 1660 3263 5081 6657 8562 9713 |
| 0737 1901 3611 5554 6783 8044 9473 | 0671 1841 3366 5278 7019 8616 9736 |
| 0763 2005 3761 6014 6815 8105 9625 | 0682 1986 3588 5353 7169 8687 9879 |
| 0771 2084 3799 6035 6821 8322 9656 | 0710 2005 3694 5489 7261 8725 9920 |
| 1028 2457 3923 6150 6838 8337 9691 | 0800 2058 3843 5637 7335 8787 9949 |
| 1038 2528 4073 6183 6971 8435 | 0813 2175 4078 5750 7370 8790 |
| 1165 2542 4322 6300 7063 8488 | 0902 2376 4097 5777 7445 8837 |
| 1226 2543 4417 6326 7110 8489 | 0995 2404 4216 5832 7623 8872 |
| 1229 2737 4621 6369 7320 8586 | 1212 2605 4217 6087 7779 9016 |
| 1254 2811 4801 6457 7446 8790 | 1298 2847 4224 6106 7914 9142 |

# చెరువులు ఖాళీ: వ్యవసాయం ప్రశ్నార్థకం

## ఈ యేడాది సాధారణ వర్షపాతమే!

**శ్రీకాళహస్తి,నవంబర్ 28 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ఇరిగేషన్ శాఖ పరిధిలోని చెరువులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది వరుణుడు ముఖం చాటేశాడు. సాధారణంగా అక్టోబర్ నెలలో 230 మి.మీల వర్షపాతం కురవాల్సి ఉండగా ఈ ఏడాది 88 మి.మీలు మాత్రమే వర్షం కురిసింది. కాగా నవంబర్ సాధారణ సగటు వర్షపాతం 332 మి.మీలు కాగా ఇప్పటి వరకు కేవలం 250మి.మీలుమాత్రమే నమోదైంది. ఇక్కడి వాతావరణ పరిస్థితి దృష్ట్యా అక్టోబర్‌లో కురిసే వర్షాలతో నేల బాగా తడిసి కాలువలు పారి నవంబర్ మాసంలో కురిసే వర్షాలతో చెరువులు నిండేది. అయితే ఈ ఏడాది ఆది నుంచి వర్షం కురవటం లేదు. తుఫానులు కూడా ఆదుకోలేదు: గత దశాబ్దంగా ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం లేదు. బంగాళాఖాతంలో ఏర్పడే అల్ప పీడనాలు, తుఫాన్లుతో మాత్రమే వర్షాలు కురిసి చెరువులు నిండి పంటలు పండి గాదులు నిండుతున్నాయి. అయితే ఈ ఏడాది రుతుపవనాలే కాదు తుఫాన్లు



కూడా ముఖం చాటేశాయి. దాంతో ఈ ఏడాది ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎత్తుభారంగామారింది. ఇప్పటికే బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతల్లో ఇడ్లి,దోసెలకు వాడే బుడ్డొడ్లు బియ్యం ఇప్పటికే మార్కెట్లో 38 నుంచిరూ.40వరకు పలుకుతుంది. ఈ ధరలు కిలో రూ 28 ఉండేది ఒక్క నెలలో కిలోపై పది రూపాయలు పెరిగింది. చెరువులు 917. నీళ్ల 25శాతమే:- శ్రీకాళహస్తి ఇరిగేషన్ సబ్‌డివిజన్‌లో 917 చెరువులున్నాయి. ఈ సబ్‌డివిజన్ పరిధిలో 11మండలాలు ఉన్నాయి. మూడు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కాళంగి, ఆరణియార్, స్వర్ణముః ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో చెరువులు ప్రాజెక్టుల పరిధిలో 1.06లక్షల ఎకరాల వ్యవసాయం సాగుతుంది. ఒక సీజన్‌లో పంట సాగు చేయటానికి కనీసం 20 టిఎంసిల నీరు అవసరం. ప్రస్తుతం చెరువుల్లో పరిస్థితి పరిశీలిస్తే కేవలం 25శాతం నీరుమాత్రమే ఉన్నట్లు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్ శనివారం తెలిపారు. అయితే ప్రస్తుతం తెలుగుగంగ పరివాహాక ప్రాంతంలోని సుమారు 30 చెరువుల్లో తప్ప మిగిలిన చెరువుల్లో కేవలం 25శాతం నీరుమాత్రమే ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దాంతో శ్రీకాళహస్తి, సత్యవేడు, కెవిబిపురం, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లోని చెరువులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మరి ఈ ఏడాది వ్యవసాయం సాగేదెట్టా? అని అన్నదాతలు ఆందోళనచెందుతున్నారు. అయితే బావులు, బోర్ల కింద వ్యవసాయం తప్ప చెరువుల కింద వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది.

# శిల్పగురు అవార్డును అందుకున్న కలంకారి కళాకారుడు

## - దక్షిణ భారతదేశంలో ఏపికే ప్రాధాన్యం



ఉపరాష్ట్రపతిచే శిల్పగురు అవార్డు అందుకుంటున్న శ్రీనివాసులు రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 28 ప్రభాతవార్త** :భారత ప్రభుత్వం 2019కి సంబంధించిన సంప్రదాయ కళాకారులకు అవార్డులను ప్రకటించింది. దక్షిణ భారత దేశానికి సంబంధించి శిల్ప గురు అవార్డు ఒక్కటే వచ్చింది, అది ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సంబంధించిన కలంకారి కళాఖండానికి దక్కింది. అవార్డులను సోమవారం న్యూఢిల్లీలోని ఆశోకా హోటల్‌లో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవంలో భారత ఉపరాష్ట్రపతి జగదీప్‌ధనకర్ ద్వారా కళాకారుడు శ్రీనివాసులురెడ్డి అందుకున్నారు. సోమవారం అవార్డుల ప్రధానోత్సవంలో కూడా శిల్పగురు అవార్డు బహూకరణలో ప్రథమ స్థానం ఆంధ్రప్రదేశ్‌కే ఇచ్చారు. భారతదేశంలోని కళాకారులకు ప్రభుత్వం అందించే సత్కారం, గుర్తింపు అవార్డులు. కలంకారికి విశేష గుర్తింపు: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కలంకారి కళ రాణిస్తుంది. ఇక్కడి కళాకారులకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట పండించింది. అంతేకాక గతంలో శిల్పగురు అవార్డును కలంకారి కళాకారులు గుర్రప్పచెట్టి అందుకున్నారు. ప్రస్తుతం శ్రీనివాసులు రెడ్డికి అవకాశం దక్కింది. శ్రీనివాసులు రెడ్డి సుమారు 30 సంవత్సరాల పాటు కలంకారి కళలో రాణిస్తున్నారు. ఎన్నో రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్న ఆయన చిరకాల వాంఛ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం. ఆయన కల ఫలించింది. ఆయన చిత్రించిన నవగ్రహాలు, అష్టదిక్పాలకులు, శ్రీచక్రంలో అష్ట దిక్పాలకులు, దశావతారాలు, పద్మవ్యూహాంలో అభిమన్యుని చంపే దృశ్యాలను చిత్రించారు. ఈ కళాఖండాలకు ప్రతిష్టాత్మకమైన, అరుదైన శిల్పగురు అవార్డు లభించింది, జాతీయ స్థాయిలో పది శిల్పగురు అవార్డులను ప్రకటిస్తే ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక్కటి మాత్రమే లభించింది. తమిళనాడుకు రెండు అవార్డులు దక్కింది. పలువురి ప్రశంసలు: శ్రీకాళహస్తికి చెందిన కళాకారుడు శ్రీనివాసులురెడ్డికి జాతీయ స్థాయి శిల్పగురు అవార్డు లభించటం పట్ల స్థానిక కలంకారి కళాకారులే కాకుండా ఇతర సంప్రదాయ కళాకారులు కూడా అభినందించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం రాహుకేతుదోష నివారణ పూజలతో ధార్మికత వెల్లి విరిస్తుండగా సంప్రదాయ కళాకారులు కలంకారిలో రాణిస్తున్నారు. జాతీయ స్థాయి అవార్డులు సాధించి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారు.

# బిసిల అభ్యున్నతే ప్రధాన ఉద్దేశం:సిఎం వైఎస్ జగన్

### మహాత్మాజ్యోతిరావు జాతిమరువలేని మహనీయుడు - పూలే స్ఫూర్తితో బిసిల అభ్యున్నతికి కృషి - బిసిల కోసం

### అనేక సంక్షేమ పథకాలు - వర్ధంతి సభలో నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు,బలహీనవర్గాల అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఆయన స్ఫూర్తితోనే బీసీలకు అండగా తమ ప్రభుత్వం నిలిచిందన్నారు. జ్యోతిరావుపూలే ఆదర్శాలు, ఆశయాలకనుగుణంగా తమ ప్రభుత్వ బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి పలు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు, బలహీనవర్గాల్లో మహిళలు చదువుకోవాలని ఆశించారన్నారు, దేశంతో మహిళా విద్య కోసం పూలే స్ఫూర్తితోనే తొలి మహిళా విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడ, సంఘం సేవకుడిగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను మరువలేమన్నారు. మహాత్మా జ్యోతిరావు వర్ధంతి సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి ముఖ్యమంత్రి జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్వీటర్లలోను, సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి తన కార్యాలయంలోని పూలే చిత్రపటానికి సీఎం జగన్ ఘన నివాళిని అర్పించారు. పేదల సంక్షేమానికి, బడుగుబలహీన, అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేసారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర మహనీయుడు సైతం ఆయనను ఆదర్శనీయంగా తీసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు ఎసీ ్స.ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నా, ప్రధానంగా బీసీల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు, బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్ధాయిలో సేవలందిస్తూ వస్తోందన్నారు, మంత్రివర్గంలో బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు.. ఉప ముఖ్యమంత్రి పదవితో కలిపి ఏడుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పించామన్నారు. బీసీలకుశాసన సభ స్పీకరు పదవినిచ్చామన్నారు.. బీసీల స్ధితిగతుల అధ్యయనం, వారి సమస్యలకు శాశ్వత ప్రతిపాదికన పరిష్కారానికి బీసీ కమీషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ పథకాల ద్వారా గత మూడున్నర ఏళ్ళలో మొత్తం సుమారు.2.90కోట్ల మందిపైగా బీసీలకు దాదాపు రూ.35000కోట్లుకు పైగా ప్రయోజనం కల్పించినట్లు చెప్పారు సంక్షేమ.పథకాల వారిగా బీసీ లబ్దిదారులకు కల్పించిన ప్రయోజనాన్ని గమనిస్తే జగనన్న అమ్మఒడి పథకం కింద1965589 మందికి రూ.2,948కోట్లుకు పైగా వైఎస్సార్ చేయూత కింద 13,48 మందికి రూ.2,527.73కోట్లుకుపైగా వైఎస్సార్ సున్నా వడ్డీ(మహిళలకు)కింద 48,38,886మందికి రూ.720.16కోట్లుపైగా వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 29,94,725 మందికి రూ.10,799.66కోట్లుపైగా వైఎస్సార్ రైతు భరోసాకింద 23,29,754మందికి రూ.4,780.53కోట్లు, మత్స్యకార భరోసా కింద1,07,921మందికి రూ.210.39కోట్లు, జగనన్న వసతి దీవెన కింద9,30,004 మందికి రూ.1,683.92కోట్లు, విదేశీ విద్యాదీవెన కింద 425మంది రూ.22.,36కోట్లు, జగనన్న వసతి దీవెన కింద7,43,030మందికి 552.68కోట్లు, జగనన్న విద్యాదీవెన కింద కింద 930004మందికి రూ.1,683.02కోట్లు ,వైఎస్సార్ వాహన మిత్ర కింద1,17,096 మందికి రూ.224.44 కోట్లు, లా నేస్తం కింద 708మందికి రూ.3.19కోట్లు, వైఎస్సార్ నేతన్న నేస్తం కింద 71.980 మందికి రూ.323. 31కోట్లు, ఎమ్ఎస్ఎమ్ఈ రీస్టార్ట్ ద్వారా 266మందికి రూ.10.63 కోట్లు, జగనన్న చేదోడు కింద 1, 88084మందికి రూ.188.08 కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద 42,59,599మందికి రూ.3.260 కోట్లు, ఆరోగ్యశ్రీ పరిధిలో4,02, 656 మందికి రూ.963కోట్లు, ఆరోగ్య ఆసరా కింద 69,751 మందికి రూ.56.28 కోట్లు, గోరుముద్ద కింద 17,53,646 మందికిపైగా రూ.224. 46కోట్లు పైగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద14,77,840మంది రూ.912కోట్లు కేటాయించారు .వైఎస్సార్- జగనన్న ఇళ్ళ స్థలాల పట్టాలు13,42,105 మందికి రూ.2,675.59కోట్లు, విద్యాకానుక కింద 21,95,057మందికి రూ.335. 64కోట్లు. మొత్తం అన్ని పథకాల మీద 2,71, 37,253 మందికి రూ.33, 424,06 కోట్లు ప్రయోజనం కల్పించింది. ప్రతి బీసీ కార్పొరేషన్‌కు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు, వృత్తుల పరంగాను, విద్యావిషయకంగాను, ఆర్ధికంగాను వారికి అండగా నిలుస్తోందన్నారు, బీసీలకు కులాల వారిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తానన్న ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకున్నట్లు సీఎం జగన్ తెలిపారు. వాగ్దానానికి అనుగుణంగా బీసీ కులాలకు ప్రత్యేకంగా సంక్షేమ, ఆర్ధిక సంస్థలు(కార్పొరేషన్లు) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు, ఆయా కార్పొరేషన్లు నామినేటెడ్ చైర్మనులను ఏర్పాటు చేసామన్నారువచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు, సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెటుబడి ఖర్చును దృష్టిలో



జ్యోతిరావు పూలే చిత్రపటానికి సీఎం జగన్మోహనరెడ్డి నివాళిని అర్పిస్తున్న దృశ్యం

ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్ధితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇదంతా కుడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్ని కుడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5లక్షల ఎకరాలను స్ధిరికరించేందుకు పోలవరం నుంచి నీటిని సరఫరా చేయలేమన్నారు.

# కెసిఆర్ అమలుచేసే పథకాలకు ఆటంకాలు రాకూడదు

## - తిరుమలలో తెలంగాణా బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో ప్రజల సంతోషం, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన సాగిస్తున్నారని, తమ కమిషన్ పలు కీలకమైన అంశాలపై అధ్యయనం నిర్వహిస్తోందని తెలంగాణా రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు తెలిపారు. కమిషన్ చేస్తున్న అధ్యయనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ,కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో అమలు చేస్తున్న పథకాలన్నీ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని, ఆయనకు గొప్ప శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని వేడుకున్నట్లు వకుళాభరణం తెలిపారు. తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సోమవారం ఉదయం కుటుంబంతో కలిసి తిరుమల వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకున్న ఆయన స్వామివారి ఆశీస్సులందుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.



# అల్లూరి జిల్లాలో 356 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు అత్యవసరం : జిల్లా పిడి సూర్యలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 19 ఐసిడియస్ ప్రాజెక్ట్ కార్యాలయాల పరిధిలో 356 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు అత్యవసరంగా గుర్తించడం జరిగిందని జిల్లా పిడి సూర్యలక్ష్మి అన్నారు. సోమవారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు. ఉద్యోగులు హాజరుని పరిశీలించి, అంగన్‌వాడీ కేంద్రాలకు పెండింగ్ బిల్లులుపై ఆరా తీసారు.



అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ 356 మినీ కేంద్రాలను గుర్తించిన వాటిలో 110 మినీ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలో ఏడు సిడిపిఓలు, మరో ఏడు ఏసిడిపిఓలు పోస్టులు భర్తీ కావాలన్నారు. జిల్లాలో 3,214 అంగన్‌వాడీ కేంద్రాలు పరిధిలో గర్భిణీలు 11,031 మంది, బాలింతలు 11,017 మంది, 7నెలల నుండి 3సం.లోపు వారు 57,027 మంది చిన్నారులు, 3సం. నుండి 6సం.లోపు చిన్నారులు 44,840 మందికి ప్రతీ రోజూ పోషకాహారం అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలో 1,791 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 1,423 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వాటిలో 1,328 సొంత భవనాలు, అద్దెలేకుండా 218 భవనాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. పాడేరు డివిజన్‌లో 130 అంగన్‌వాడీ భవనాలు నాడు.నేడు పథకంలో నిర్మిస్తున్నట్లు వివరించారు. పాడేరు డివిజన్‌లో 50 అంగన్‌వాడీ భవనాలను ఒక్కో భవనానికి రూ.5లక్షలు వంతున మరమ్మత్తులను చేయించనున్నట్లు పిడి అన్నారు. ప్రాజెక్ట్ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పిడి సూర్యలక్ష్మి, సిడిపిఓ మణెమ్మ, సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి, సిబ్బంది వీరబాబు, చక్రవేణి పాల్గొన్నారు.

# జిల్లాలో పంచాయతీలకు రూ. 21 కోట్లు నిధులు

## డిపిఒ కొండలరావు

**రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 430 పంచాయతీలకు టైడ్, బేసిక్ గ్రాంటులో భాగంగా రూ.21 కోట్లు నిధులు విడుదల అయ్యాయని జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి సచివాలయంలో అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో గల పంచాయతీ కార్యదర్శులుతో శానిటేషన్, త్రాగునీటిపై సమావేశం నిర్వహించారు. తదుపరి పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ టైడ్ నిధులను త్రాగునీరు, పారిశుద్యానికి ఖర్చు చేయాలన్నారు. జిల్లాలో 22 మండలాల్లో 993 మంది గ్రీన్ అంబాసిడర్లకు సెప్టెంబరు నెలవరకూ 15వ ఆర్థిక సంఘ నిధులు నుండి రూ.2కోట్ల 21 లక్షల 75 వేలు జీతాలు చెల్లించామన్నారు. గ్రామాల్లో చెత్తను చెత్తసంపద కేంద్రాలకు తరలించడంలో విధులను నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లాలో 399 చెత్త సంపద కేంద్రాలకు 249 పూర్తయ్యాయని, 31 కేంద్రాల నిర్మాణానికి అనుమతులు రావాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, రంపచోడవరం డియల్‌పిఓ వివేక్, ఇఒపిఆర్డీ ఐ.వి.వి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు, బాలశివప్రసాద్, సుదీర్ పాల్గొన్నారు.



సచివాలయంలో మాట్లాడుతున్న పంచాయతీ అధికారి కొండలరావు

1,000 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం చేసిన పోలీసులు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ జి.శరభవరం గ్రామసమీప అటవీ ప్రాంతంలో సారా తయారీకి సిద్ధం చేసిన 1000 లీటర్లు బెల్లం ఊటను జెడ్డంగి ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో దాడులు చేసి ధ్వంసం చేసి పాత్రలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రసాద్‌రెడ్డి, ఎపియస్‌పి పోలీసులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ 6,100 కానిస్టేబుల్, 411 ఎస్ఐ పోస్టులు

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ విడుదలైంది. పోలీసు శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి మొత్తంగా 6,100 కానిస్టేబుల్,411 ఎస్ఐ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వీటిలో 315 ఎస్ఐ.,96 రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టరు,3,580 కానిస్టెబుల్(సివిల్), ఏపీఎస్పీలో 2,520 కానిస్టేబుళ్ళ పోస్టుల భర్తీకి నోటిషికేషన్ విడుదలైంది. అభ్యర్ధుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు జనవరి22న,. ఎస్ఐ పోస్టులకు ఫిబ్రవరి19న ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఐ పోస్టులకు డిసెంబరు14 నుంచి జనవరి18 వరకు దరఖాస్తులు స్వీకరించారు.

# పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారునిగా పొతిరెడ్డి నాగార్జునరెడ్డి

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారునిగా పొతిరెడ్డి నాగార్జునరెడ్డిని నియమిస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఉత్తర్వులు జారీ చేసారు. రెండేళ్ళ పాటు ఆయన పదవిలో కొనసాగుతారని సమాచారం. నెలకు రూ. లక్షకుపైగా వేతనం, వాహనం, కార్యాలయం సదుపాయం కల్పిస్తారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్ధలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న సంస్కరణలు, తదనుగుణంగా అనుసరించాల్సి న విధానాలపై పొతిరెడ్డి నాగార్జునరెడ్డి మార్గ దర్శనం,, సలహాలు అంద జేస్తారు.

# ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి ఎస్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

### తోపుదుర్తితో కలిసి అడుగులేసిన పార్టీ శ్రేణులు

### - జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన పైలా నరసింహాయ్య, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో ఓటమిని తప్పించుకునందుకు తోపుదుర్తి కుటుంబంపై అభాండాలు వేస్తున్న పరిటాల డౌన్‌డౌన్.. టిడిపి గూండాల్లా ఖబడ్దార్ అంటూ వైఈసపీ శ్రేణులు అనంతపురంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామంటూ టీడీపీ నాయకులు ప్రకటించడంతో సమాచారం అందుకున్న వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబునాయుడు సలహాతో పరిటాల సునీత, శ్రీరామ్ ప్రోద్బలంతో టిడిపి గూండాలు మా ఇంటిపై దాడికి వచ్చారని పోలీసులు సకాలంలో స్పందించి అడ్డుకున్నారని తోపుదుర్తి చందు ఎస్పీకి వివరించారు. వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తోపుదుర్తి చందు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాప్తాడులో గెలవలేమని తెలిసే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ తదితరులు కలిసి నిత్యంప్రజాసేవ చేస్తున్న మా సోదరుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మా కుటుంబ సభ్యులపై దుష్ప్రచారాలు, అసత్యప్రచారాలు చేస్తూ వ్యక్తిత్వహరించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మీకు మీడియా ఉందని ఇష్టం వచ్చినట్లు మామీద అబాండాలు వేస్తూ కథనాలు రాయిస్తుంటే మాకెంత బాధ ఉంటాది. గెలిచినప్పటి నుంచి ప్రజాసేవచేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైన, మా కుటుంబ సభ్యులపైన లేనిపోని ఆరోపణలు చేస్తూ కథనాలు రాయిస్తే బాధకాదా..? మీ ప్రభుత్వంలో ఏర్పాటు కావాల్సిన ఫేజ్ కంపెనీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దాన్ని మీద రుద్దుతారా..? ప్రజలకు సేవ చేసుకుంటున్న ఎమ్మెల్యే అన్యాయంగా, దుర్మార్గంగా ఇలాంటికథనాలు రాయిస్తున్నారన్నారు. మా అమ్మ, నాన్న, ఇతర కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేసే విధంగా కథనాలు రియిస్తారా.... ఇదేనా భవిష్యత్ తరాలకు నేర్పించేది. వయసులో పెద్దోడిని చంద్రబాబుకు గౌరవిస్తాం. అపద్దాలు చెబుతూ దాన్ని నిజం అని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ నవాబుల నగరం అనేది అందరికీ తెలుసు. అయినాచంద్రబాబు తానే నిర్మించానని చెబుతూ నమ్మించాలని చూస్తున్నారన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఐటి పార్కుకు శంకుస్థాపన చేసింది నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి. చంద్రబాబు చేయని వాటిని కూడాచేసినట్లు ఓ వర్గం మీడియాను అడ్డుపెట్టుకుని దు ష్ప్రచారం చేస్తున్నారన్నారు. వయస్సులో పెద్దవడు ఇలా అపద్దాలు చెబితే ఎలా..? న్యాయబద్ధంగా ఉంటూ ఆదర్శంగా ఉండాల్సిన పెద్ద మనిషి వ్యక్తిత్వాన్ని హరించేలా జగన్‌మోహన్‌రెడ్డి మొదలు ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారు. గాలి నా కొడుకు అని మాట్లాడతారా..? చంద్రబాబు గురించి తాను మాట్లాడితే మీకు బాధ కలిగిందా..? మరి జగన్‌మోహన్‌రెడ్డి గురించి పశుభాష మాట్లాడితే మాకెంత బాధ ఉంటాది. భవిష్యత్తు తరాలకు నేర్పించేది ఇదేనా..? ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే క్రమంలో మేం సమిధలయ్యేందుకు కూడా సిద్ధం. ఆ రోజు ప్రాణాలను ఫణంగా పెట్టి పరిటాల రవీంద్ర దౌర్జన్యాల మీద ఉద్యమించాం. ఈ రోజు కూడా ఇలాంటి దుర్మార్గులను ఎదుర్కొనేందుకు మా ప్రాణాలు వీడేందుకు కూడా సిద్ధం. మా జెండా.. అజెండా వైఎస్ఆర్ మాత్రమే.. వైసీపీ ఏ రోజు కూడా ఫ్యాక్షన్‌ను ఎంకరేజ్ చేయలేదన్నారు. 30 ఏళ్లుగా రాప్తాడు ప్రాంతం తీవ్ర అన్యాయానికి గురైంది. అనేక మంది హత్యలకు గురయ్యారు. రెండు కుటుంబాల మధ్య ఉన్న ఫ్యాక్షన్‌ను రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నాయి. వాటన్నింటినీ అధిగమించి ఈ రోజు నియోజకవర్గంలో

# ఆమ్ ఆద్మీ రిలే నిరాహారదీక్షలు

## - ఎపికి ప్రత్యేక హోదా మాకోసం కాదు భావితరాల కోసం

**విజయవాడ, నవంబరు 28, ప్రభాతవార్త :** ఏపి ప్రత్యేక హోదాకోసం మూడు రోజులుగా ఆమ్ ఆద్మీ రిలే నిరాహారదీక్షలు సోమవారం చివరిరోజు విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే పన్నుల రాయితీ వుంటుంది. చదువుకున్న యువతకు బావి భవిష్యతు తరాలకు ఎంత ఉపయోగకరమో యీ నిరాహార దీక్షలో పాల్గొన్న విద్యేవేత్తలు, వివిధ సంఘాల వారు, పలువురు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ చేసిన రిలే నిరాహారదీక్షను మూడవ రోజు స్కూలు విద్యార్ధులచే నిమ్మరసం తీసుకుని నిరాహార దీక్ష విరమించారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ కెవిబి వరప్రసాద్, రాష్ట్ర సలహదారులు పోతిన వెంకట రమణ, రాష్ట్ర నాయకులు జివిఎస్ ఫణిరాజు, నరాల శివ, కాకినాడ జిల్లా కన్వీనర్, గుండా శ్రీలక్ష్మి మహిళా కన్వీనర్ పాల్గొన్నారు.



వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం!


ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఎన్ని సార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతంవదిలి పెట్టడం లేదు. పాలకులు ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసినా ఈజాడ్యం ఆగకపోగా విస్తరించిపోతున్నది. చాలా సందర్భాల్లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగుచూడడం లేదు. అక్కడక్కడ బాధితులు ఫిర్యాదులు చేసిన సందర్భాల్లో కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదో నామమాత్రపు సస్పెన్షన్‌తో చేతులు దులుపుకుంటున్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిపై పలువురు సీనియర్లు ర్యాగింగ్ చేసి తీవ్రంగా కొట్టారు. దీనిపై ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన యూనివర్సిటీ పన్నెండు మందిని యేడాదిపాటు సస్పెండ్ చేసింది. ఈ నెల మూడోవారంలో 'సార్' అని పిలవడం లేదని కొందరు సీనియర్లుజూనియర్లపై దాడిచేసి కొట్టారు. దీనిపై ఐదుగురు సీనియర్ విద్యార్థులపై యూనివర్సిటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు రాజేంద్రనగర్ వెటర్నరీ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లు కొందరు జూనియర్లు వేర్వేరుగా లేఖలు రాసి ఫిర్యాదు బాక్సులో వేశారు. దీనిపై అక్టోబరు 26న ఉపకులపతి ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ దర్యాప్తు అనంతరం ర్యాగింగ్ నిజమేనని నిర్ధారణకు రావడంతో 25మంది సీనియర్లను సస్పెండ్ చేశారు. మొత్తం మీద ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ దేశవ్యాప్తంగా ఈర్యాగింగ్ జరుగుతూనే ఉంది. వాస్తవంగా కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు,భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్ధాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు.2009లో దేశవ్యాప్తంగా 160కిపైగా ర్యాగింగ్ కేసులు నమోదుకాగా పదిమంది బాధితులు ఏకంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలతో ర్యాగింగ్ నిరోధానికి యుజిసి మార్గదర్శకాలను విడుదల చేసింది. భౌతికంగానే కాదు, మానసికంగా వేధించినా, ర్యాగింగ్ కిందికే వస్తుందని సవరణలు తెచ్చింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా కొందరు చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను సున్నితమనస్కులు తట్టుకోలేకపోతున్నారు. గతంలో ఈ బాటలోనే మెరికల్లాంటి ఇంజినీరింగ్ విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకున్నారు.మరికొందరు ఈ ర్యాగింగ్ క్రీడకు భయపడి ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెప్తున్నారు. ఒకదశలో దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే మరిన్ని ప్రాణాలు బలయ్యేప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆ పరిస్థితుల్లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ కల్పించుకుని ర్యాగింగ్‌ను నిరోధించడానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలను, ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. అప్పట్లోనే ఆరు రాష్ట్రాలు ఈ విషసంస్కృతిని అరికట్టేందుకు చట్టాలు తీసుకువచ్చాయి. 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తెచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టంప్రకారం వేధింపులకు గురి చేస్తే ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరి మానా, లేదా రెండు శిక్షలూ విధించవచ్చు. ర్యాగింగ్‌లో భాగంగా దౌర్జన్యంచేస్తే యేడాదిపాటు జైలుశిక్ష,రెండువేల రూపాయల జరిమానా అవసరం అనుకుంటే రెండు శిక్షలూ వేయవచ్చు. అలాగే గాయపరిస్తే రెండేళ్లపాటు జైలుశిక్ష, ఐదువేల రూపాయల జరిమానా లేక రెండూ విధించేఅవకాశాలు ఉన్నాయి. ర్యాగింగ్ పేరిట కిడ్నాప్ చేసినా, రేప్ చేసినా ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా కూడా విధించవచ్చు. మరణానికి కారకుడైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం లేదా, పదేళ్ల పాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటి కంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా సంస్థల నుంచి డిస్మిస్ చేయడమేకాక మరో చోట అడ్మిషన్ ఇవ్వరాదని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు మంత్రులు, ఎందరు హెచ్చరికలు చేస్తున్నా ఈ రాక్షసక్రీడ కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు ఈ వికృత క్రీడ కళాశాలల ఆవరణదాటి ఏకంగా బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లు తదితర పబ్లిక్ ప్రదేశాల్లోకి ప్రవేశించింది.ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహనం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా కొందరు సీనియర్లు తమ కాలేజీలకు చెందిన జూనియర్లు కాకపోయినా, ఏ కాలేజీల్లో చదువుతున్నా ర్యాగింగ్ చేసే హక్కు తమకు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో వెలుగు చూశాయి. ఈవిషసంస్కృతికి ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు ప్రత్యక్ష సాక్ష్యాలు ఉండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకువచ్చి సాక్షాలు చెప్పడానికి ఇష్టపడరు.దాంతో న్యాయస్థానాల్లో రుజువు కాదనే ధైర్యంతో కొందరు వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా ఈజాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది.



షేక్స్పియర్

## ప్రజావాక్కు

### విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

గ్రామాల్లోను, పట్టణాల్లోను తరచుగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా 33కెవి విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలోపొలంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు కౌలు రైతులు, ఒక కూలీ చనిపోయారు. కాకినాడలో మూడు సంవత్సరాల బాబు విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక ముందే తగిన రక్షణ చర్యలు తీసుకోవడం వల్లనేప్రాణాలు రక్షించగలం. జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే మార్పు చేయాలి. పొలాల మధ్యగా వెళ్లిన విద్యుత్ లైన్లు ఎత్తు పెంచేలాచర్యలు చేపట్టాలి. విద్యుత్‌శాఖ అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలను నివారించాలి.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### చౌకబారు ప్రచారాలు

రాష్ట్రంలో విద్యుత్ సరఫరావ్యవస్థ పూర్తిగా లోపభూయిష్టంగా మారింది. నిత్యం తీగలు తెగిపడడం,లేదా తీగలు నివాస కట్టడాలకు అతిదగ్గరగా ఉండటంతో పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలుకోల్పోతున్నారు. తాజాగా కాకినాడ ప్రాంతానికి చెందిన మూడేళ్ల చిన్నారి దర్శిత్ చనిపోవడం పతి ఒక్కరినీ కలిచివేసింది. పలుమార్లు విద్యుత్ శాఖ వారికి చెప్పినా తీగలను మార్చకపోవడంతో చిన్నారి ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. అలాగే వైద్యసహాయంలో మంత్రిగారి రాకకోసం శస్త్రచికిత్స ఆలస్యం చేయడంతో చిన్నారి ప్రాణాలు కాపాడలేకపోయారు. పాలకులుప్రాధాన్యతలు మరచి చౌకబారు ప్రచారాలు చేసుకోవడంతోనే ప్రజల కష్టాలు పెరిగిపోతున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కులం కార్డుని తిప్పికొట్టండి!

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి రాజకీయ పార్టీ కులం కార్డును ప్రయోగిస్తున్నారు. ఈ కులం కార్డు ప్రయోగం ఆయా కులాల్లోని పేదలను మోసగించడమే! ఈ రకంగా కుల విభేదాలు సృష్టించి విభజించి పాలించు సూత్రాన్ని తెలివిగా అమలు చేస్తున్నారు. కుల సమావేశాలు పెట్టి భావోద్వేగాలను పెంచుతూనేమరల ఒకకులం ఓట్లతో అధికారం రాదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజానికి ప్రాంతాలకతీతంగా కులాంతర,మతాంతర వివాహాలు అన్నికులాల వారు చేసుకుంటున్నారు. ఇంకాకుల ప్రస్తావన, దురాభిమానం అవసరమా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.ఆరునెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా బదులు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో స్కావెంజర్లు లేక అనేక పాఠశాలలో ఉపాధ్యాయులే చీపుర్లుపట్టి ఊడ్చేపరిస్థితిదాపురించింది. గ్రామ పంచయాతీ సిబ్బందిని పాఠశాలలు ఊడ్చడానికి వాడుకోవచ్చునని ఆదేశాలున్నా అరకొర సిబ్బంది ఉన్న గ్రామ పంచాయతీ వారుపాఠశాలలు శుభ్రం చేయడానికి ముందుకు రావడం లేదు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే వారి వేతనాల నుండి కొంత మొత్తం తీసి దినసరి పనిచేసే వారిని గదులు శుభ్రం చేయడానికి నియమించుకుంటూ ఉన్నారు. ఇకనైనా విద్యాశాఖ, ప్రభుత్వం స్పందించి అన్ని పాఠశాలల్లో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మానవ హక్కుల ఉల్లంఘణ

ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.మహిళలు, బాలికల విషయంలో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులఉల్లంఘన తీవ్రస్థాయిలో జరుగుతోందని ఐక్య రాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. కొవిడ్–19 మహమ్మారి తదితర ఉత్పీర్ణత కారణంగా కుటుంబ ఆర్థికపరిస్థితులు తలకిందులు అవడం వల్ల ఆడవారిపై శారీరకహింస పెరిగింది.ఆన్‌లైన్‌ద్వారా కూడా మహిళలు,బాలికలు హింసనుఎదుర్కొంటున్నారు.ఫొటోల మార్ఫిడి, లైంగిక వేధింపులు, అసభ్యపదజాలంతో దూషణలు ఎక్కువైనాయి. వేధింపులకు గురైన బాధితులకు తక్షణమే ఉచిత న్యాయ సహాయంఅందచేయాలి.కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలుకూడా మహిళా హక్కుల ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాణ్యత లోపించిన జగనన్న గోరుముద్దలు!

జగనన్న గోరుముద్దలు తిన్న పాఠశాల విద్యార్థులు అస్వస్థుల పాలవుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. నాడు-నేడు విద్యారంగంలోవిప్లవాత్మక మార్పులు అంటూపత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి గోరుముద్దలు కాస్త నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'ఎర' రాజకీయాలకు తెర!

**నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు. అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ, నిధులు దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు.**

మోటె చిరంజీవి

తెలంగాణ గడ్డ పోరాటాల అడ్డ. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాట పటిమను ప్రదర్శించిన నేల, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని స్వరాష్ట్ర సాధనకై ఆత్మత్యాగాలను సైతం త్యాగం చేసి, త్యాగాల పునాదుల మీద ఏర్పడిన 60 ఏళ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం. అమరవీరుల అమరత్వం కెసిఆర్ నాయకత్వంలో ఎనిమిదేళ్ల పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్రానికే దక్కుతుంది. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తం చేయాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీని నెలకొల్పిన నాటి నుండి తెలంగాణలో అధికార పార్టీని అస్థిరపరచాలని ఎన్నో కుట్రలు చేస్తుంది ఓపార్టీ. ప్రలోభాలకు గురి చేస్తూ, రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా, అభివృద్ధి, సంక్షేమం గాలికివదిలేసి, నియంతృత్వ పోకడలకు పోతూ, స్పష్టమైన మెజారిటీ ఉన్నా ఎనిమిది రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాలపై కన్నేసి ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయాలనే దృఢ సంకల్పంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ లేనిపోని అపనిందలు, అభాండాలు వేస్తూ, ఐటి,ఈడి, సిబిఐ దాడులు చేస్తామని బెదిరింపులకు గురిచేస్తూ, పబ్బం గడుపుకుంటుంది. ఒకప్పుడు రాజకీయాలంటే సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ఇక్కడా పరిస్థితి లేదు. ప్రస్తుత రాజకీయాలు ఓట్లను కొనడం, ఓటర్లను కొనడం,ఓట్లేసి గెలిపించిన ప్రజాప్రతినిధుల్ని కొనడం,ఆ ప్రజాప్రతినిధుల్ని, ప్రభుత్వాలను సైతం ఏర్పాటు చేసేంతగా కొనడం వంటి స్థాయికిఎదిగిపోయింది. అందుకే ఇప్పుడు మనదేశంలో పొలిటికల్ పవర్‌కాదు మనీ పవరే కీలకం. డబ్బుతో అధికారం కొనేస్తున్నారు. ఆ అధికారంతో తిరిగి డబ్బు సంపాదిస్తున్నారు. డబ్బులతో ఏదైనా చేయవచ్చని అధికారాన్ని చేజిక్కించుకోవచ్చని అనుకుంటున్నారు. ఫలితంగా ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యం ప్రతిరోజూ అమ్ముడుపోతుంది. ఎవరో ఒకరు ఎక్కడో ఒకచోట ప్రజాప్రతినిధుల్ని కొనుగోలు చేస్తూనే ఉన్నారు. ఇది నిరంతరం ప్రక్రియ. తాజాగా నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓ ఫామ్‌హౌస్‌లో తమను తాము అమ్మకం చేసుకోవడానికి బేరాలు జరుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు మధ్యవర్తులు కూడా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేలను యాభైకోట్లకు, వందకోట్లకు ఎరవేసి, ఇక్కడున్న ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఓ రాజకీయపార్టీ చేసిన కుటిల ప్రయత్నం. ఆ ప్రయత్నం విఫలమైంది. కాగా అడ్డంగా దొరికిపోయిన వారు కటకటాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వం దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిట్ వేసి విచారణ జరుపుతుంది. ప్రజలు మాత్రం డబ్బులు తీసుకుని ఓట్లేయడం మానేయాలి కానీ డబ్బులు తీసుకొని ఓట్లు వేసే పరిస్థితి దాపురించింది. ఇక్కడ ప్రజాస్వామ్యం అమ్మేది ప్రజలే. ఓటును వెయ్యికో రెండువేలకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. కులం,మతంతో పాటు నోటు కూడా తప్పనిసరి అయింది. రాజకీయ పార్టీలు కుల రాజకీయాలను చేస్తూనే మరోవైపు డబ్బు ఆశచూపి ఓటర్లను ఆకర్షించుకుంటున్నారు. ఇంతకుముందు రాజకీయ పార్టీలకు న్యాయమనేది ఉండేది. న్యాయాన్ని పక్కకుపెట్టి అధికారమే పరమావధిగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నాయి. రాజకీయ పార్టీలు, రాజ్యాంగ విరుద్ధమైన, చట్టవిరుద్ధమైన ఫిరాయింపులు చేస్తున్నాయి. ప్రజాస్వామ్య కొనుగోళ్ళు, అమ్మకాల విషయంలో బరితెగింపులకు దిగి ఈడీ, సిబిఐ దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఎమ్మెల్యేలను, ఎంపిలను వారి పార్టీవైపు తిప్పుకునే దుస్థితి ఏర్పడింది.విజ్ఞానవంతులైన భారతదేశ ప్రజలు ఒక్కసారి వాస్తవాలను గమనించాలి.



29రాష్ట్రాల్లో కేవలం 8 రాష్ట్రాలలోనే బిజెపికి స్పష్టమైన మెజారిటీ ఉంది. స్పష్టమైన మెజారిటీ లేని రాష్ట్రల్లో కూడా బిజెపి పాగా వేయాలని చూస్తుంది. మనదేశ భవిత కోసం, మనదేశ పిల్లల భవిష్యత్తు కోసం భారతదేశ గడ్డమీద పుట్టిన ఒక సామాన్యుడు నుండి మొదలుకొని మేధావులంతా ఆలోచించాలి. మంచి నిర్ణయం తీసుకోవాలి. గుజరాత్ మాడల్ పేరుతో దేశ రాజకీయాలలో మార్పులు తీసుకువస్తా అని ప్రతిన బూనిన నాయకులుఅనుకున్న స్థాయిలో హామీలను నెరవేర్చకపోవడమే కాకుండా కార్పొరేట్ సంస్థలకే వెన్నుదన్నుగా నిలిచాయి.ఇప్పుడు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నాయి పార్టీలు. మెజారిటీ ఎమ్మెల్యేలు గెలుచుకొని అధికారంలోకి వచ్చినా పార్టీలను సైతం కేంద్రంలో ఉన్న పార్టీ న్యాయమనేది లేకుండా ప్రభుత్వాలను కూల్చివేసి అధికారపార్టీని కూల్చి ప్రభుత్వాలనే మార్చేశారు. ఎమ్మెల్యేలకు డబ్బులు రాజకీయం కొత్త వాటిని చూసేసరికి ఆగలేకపోతున్నారు. 2019లో కర్ణాటకలో మార్చి 2020లో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడం ద్వారా బెదిరించడం ద్వారా ప్రభుత్వాల కూల్చివేతలు సఫలీకృతమయ్యాయి. మొన్నటికిమొన్న శివసేన ఎమ్మెల్యేల్లో చీలిక తీసుకువచ్చి ఉద్ధవ్‌ఠాకరే నాయకత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కొనేశారు.రాజకీయ పార్టీల అధికార, డబ్బుదాహమే ప్రజాస్వామ్యానికి పెనుశత్రువుగా మారింది.నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు.అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ,నిధులూ దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు. అధికారంలో ఉన్నపార్టీలు కేవలం డబ్బుతోనే కొనుగోళ్లు చేయడమే కాకుండా పార్టీలో చేరని వారిపై కేసులుపెట్టడం ఇటీవలి కాలంలో ఒక ధోరణిగా మారింది. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పాలక పార్టీకి చెందిన ఏ ఒక్క సభ్యుడిపైన ఎలాంటి కేసులు లేవు. ఆ పార్టీలో చేరిన వారిపై కూడా అప్పటివరకుఉన్న కేసులు ఆగిపోయాయి అంటే కొనుగోళ్లలో ఈ కేసులు కూడా కీలకమైన వస్తు మార్పిడి అంశం అని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు కొన్ని వందల, వేల కోట్లు వెచ్చించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిలను కొనడం చట్టరీత్యానేరం. అయినప్పటికీ అధికారం కోసం వారు అనేక తప్పులు చేస్తున్నారు. దేశంలో రాజకీయ అవినీతి ఏస్థాయిలో ఉందో ఎమ్మెల్యేలకు ఇన్నివేల కోట్లు వెచ్చించి కొనడం ఏంటని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒక్కసారి అధికారం వచ్చిందంటే చాలు రాష్ట్రసంపద మొత్తం తమ గుప్పిట్లోకి వస్తుందని, సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేస్తున్నారు. ఎన్నికల నిధులు తీసుకుంటున్నారు. హవాలా మార్గంలో రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నారు. రాజకీయపార్టీగా ఆర్థికపరంగా అండగా ఉండేందుకు పారిశ్రామికవేత్తలను ఎంచుకొని వివిధరకాలుగా వారికి సంపదను కట్టబెడుతూ వారిద్వారా సంపదను తీసుకొని,ఎన్నికల్లో కొన్ని వందలకోట్లు ఖర్చుపెడుతున్నారు. ప్రజల్ని కుల,మత,ప్రాంత ఉచ్చులో సోషల్ మీడియా, ఇతర మీడియా ద్వారా ప్రలోభానికి గురిచేసి అంగడిలో సరుకులాగా ఓటర్లు మొదలుకొని ఎన్నికైన ప్రజాప్రతినిధులను సైతం కొనేస్తున్నారు. చివరకు నిత్యం కొలిచే దేవుళ్లతో సైతంరాజకీయాలు చేస్తున్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలు రగిలించి వారి ఒకరినొకరు తన్నుకోనేట్టుగా ఉసిగొల్పుతున్నారు. సర్పంచ్ ఎంపిటిసి, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపి ఇలా ఏ ప్రజాప్రతినిధి అయినా ఉన్న లోపాలను గుర్తించి డబ్బును ఎరగా చూపిస్తూంపు రాజకీయాలుచేస్తూ అధికార పార్టీలు లొంగదీసుకుంటున్నాయి.ఇంతకుముందు ప్రజాప్రతినిధులు అంటే సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవారు.కానీ ఇప్పుడున్న రాజకీయనాయకులు తమ సిద్ధాంతాలను గాలికివదిలేసి చదువు లేని వారు, నిరక్షరాస్యులు, రాజకీయాల్లో గెలిచి తమ కులం, తమ మతం పేరు చెప్పుకుని గెలిచి అన్ని రంగాల్లో అంగబలం, ఆర్థికంగా ఎదుగుతున్నారు. ప్రజలు మేలుకోవాలి. పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి. ●

# మానవ హక్కుల అమలు తీరు తెన్నులు!

డాక్టర్ కోలావాలం రామ్‌కిశోర్

ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి అంతర్జాతీయంగా ఐక్యరాజ్యసమితిలోని 'మానవ హక్కుల సంఘం' సమావేశమై తన సభ్యదేశాల్లో మానవ హక్కులు ఏ విధంగా అమలు జరుగుతున్నాయి? లోపాలు ఏమిటి? వాటిని భవిష్యత్తులో ఏ విధంగా క్రియాశీలకంగా అమలు చేయాలనే విషయంపై సమీక్ష చేస్తుంది. ఆ సమావేశంలో జరిపిన చర్చల ఆధారంగా సభ్యదేశాలకు ఆచరణయోగ్యమైన సలహాలు, సూచనలను ఇస్తుంది.ఇందులో భాగంగా 10 నవంబరు 2022నాడు సభ్యదేశాలలోని ప్రభుత్వ,ప్రభుత్వేతర మానవతావాద,మానవ హక్కులసంస్థలు, పాత్రికేయులు, పరిశోధకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సంస్థలు పేర్కొన్ననివేదికపై కూలకషంగా చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల మండలిలో సభ్యత్వం గల 43దేశాలవారు భారత దేశంలో మానవ హక్కుల అణచివేతపై అనేక ప్రశ్నలను లేవనెత్తారు. వాటిలో ముఖ్యంగా భారతదేశంలోని కవులు, కళాకారులు, పత్రికా విలేఖరులు, ప్రజాస్వామిక వాదులను, పౌర హక్కుల నేతలను అక్రమంగా అరెస్టు చేయడం, వారిని జైళ్లలో నిర్బంధించి చిత్రహింసలు పెట్టడం, వారికి చట్టప్రకారం బెయిల్ రాకుండా సెక్షన్లు బనాయించడంపై లోతుగా చర్చించారు. అలాగే భారతదేశంలో స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వేతర సంస్థలకు అంతర్జాతీయంగా అందించే విదేశీ ఆర్థిక సహాయాన్ని, ఛారిటీ సంస్థల నిధులను నిలిపివేయడం, అందుకోసం రూపొందించిన ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ చట్టం అమలుపై అనేక ప్రశ్నలను లేవనెత్తడం జరిగింది. ఈ ఎఫ్‌సిఆర్ఏ చట్టంలో వున్న నిబంధనలు వివక్షతతో కూడుకున్నవని అత్యంత కఠినంగా వాటిని రూపొందించి స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆర్థికంగా నిధులు రాకుండా అడ్డుకోవడంతోపాటు, సుమారు ఆరువేల ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను అక్రమంగా మూసివేయడంపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కులకు, రాజకీయ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు పత్రికల భావప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారని, శాంతియుత సమావేశాలకు సైతం పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా భావించి వారు తమ అసంతృప్తిని వెల్లడించారు. జమ్మూ, కాశ్మీరులో సుదీర్ఘకాలం ఇంటర్నెట్‌ను నిలిపివేయడాన్ని అప్రజాస్వామిక చర్యగా, బహిరంగ మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. ముఖ్యంగా క్యూబా, కోస్టారికా, మెక్సికో, బ్రెజిల్, జార్జియా, వెనుజులా, కెనడా, ఐరిష్ మొదలైన చిన్న సభ్యదేశాలు సైతం భారత ప్రభుత్వ చర్యలను తప్పుపట్టాయి. గతంలో మానవ హక్కుల ఉల్లంఘన విషయంలో వచ్చిన ఆరోపణలపై భారత ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన అనేక హామీలను ఆచరణలో నెరవేర్చలేదని సభ్యదేశాలు ఆక్షేపించాయి. భారత దేశంలో మైనారిటీ మతస్తులపై సామూహిక దాడులపై వచ్చిన పత్రికా కథనాలు, స్త్రీలపై జరిగిన హత్యాచారాలపై, బాలబాలికలపై అలాగే అనేక హింసాత్మక సంఘటనలపై వివిధ సంస్థలు సమర్పించిన ఆడియో, వీడియో, మీడియా కథనాలను డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌ల ఆధారంగా భారత ప్రభుత్వం చర్యలపై తమ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తపరిచాయి. అయితే పై ఆరోపణలకు భారత అటార్నీ జనరల్ నాయకత్వంలోని పదిమంది సభ్యులుగల ప్రతినిధి బృందం భారత ప్రభుత్వం తరపున అధికారికంగా సమాధానం ఇచ్చింది. తమ దేశంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టప్రకారం నడుచుకోవడం లేదని, భారతదేశ చరిత్ర, సంస్కృతికి, మతవిశ్వాసాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని తెలిపింది.భారతదేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను విధ్వంసం చేసే ఉగ్రవాద సంస్థలపై మాత్రమే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భారతదేశంలో 'ఉపా' చట్టం, నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, ఆర్మడ్‌ఫోర్స్ స్పెషల్ పవర్స్ చట్టాలు కూడా దేశంలో ఉగ్రవాదుల ఏరివేతకు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మాత్రమే వాడుతున్నామని తెలిపారు. భారత దేశంలో తమ ప్రభుత్వ పౌరహక్కులకు,మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందనిఅంతర్జాతీయ చట్టాలను, సూచనలను, సలహాలను గౌరవిస్తుందని తమ తరపున ప్రతిస్పందనను వినిపించారు. ●

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి!

ఉజ్జిని రత్నాకర్ రావు

ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలు 2022 డిసెంబరు 16–20 తేదీలలో కేరళరాష్ట్రం అల్లపూజలో జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల నవంబర్ 27,28,29 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరుగుతున్నాయి. ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. గత మహాసభలో తీసుకున్న నిర్ణయాలు, నిర్వహించిన ఉద్యమాలు,కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాలపై, కార్మికవర్గ చట్టాలను అమలు చేయకపోవడం వారి ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుంది. ఈమహాసభకు దాదాపు లక్షసభ్యత్వం కలిగి ఉన్నఆర్గనైజడ్ కార్మిక సంఘాల నుండి రెండులక్షల సభ్యత్వం కలిగి ఉన్న అసంఘిత రంగ కార్మిక సంఘాల నుండి వెయ్యిమంది ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్రంలో తిరిగి రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలతో ముందుకుపోతున్నది. అభివృద్ధి, మార్పు, ఉపాధి కల్పన, అవినీతిరహిత పాలన అంటూ అధికారంలోనికి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంపాలన మొదటి ఐదు సంవత్సరాలు గడిచింది. తిరిగి రెండవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో విదేశీ పెట్టుబడుల కోసం ఎర్రతివాచీలు పరిచి మోకారిల్లుతున్నది. అభివృద్ధి పెరుగుతుందని చాటింపు చేస్తున్నారు. స్థూలంగా ఈ విధానాలు కార్మికుల్ని యధేచ్ఛగా దోపిడీ చేసేందుకు, బడా కార్పొరేట్లకు మరింత సంపద చేకూర్చేందుకే దోహదపడుతున్నాయి. అచ్చేదిన్ సంపన్నులకే కానీ సామాన్య ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదు.మోడీ పాలన 2022 మే నాటికి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిదేళ్ల పాలనలో మోడీ ప్రభుత్వం అనుచిత, అనాలోచిత, ఏకపక్ష విధానాలైన పెద్దనోట్లరద్దు మొదలుకొని ఎన్నో భారాలను మోయలేక సామాన్యజనం సతమతమవుతున్నారు. అన్ని రంగాలు మోడీ పాలలో అధోగతిపాలయ్యాయి.రాజ్యాంగ వ్యవస్థలు స్వతంత్రతను కోల్పోయి ప్రభుత్వ జేబు సంస్థలుగా మారాయి. మోడీ నాయకత్వంలో చేపట్టిన రాజకీయ,ఆర్థిక విధానాలు,ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారానికి గాని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు గాని, రాజ్యాంగం నిర్దేశించిన మౌలిక భావనలకు గాని, దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి గాని తోడ్పడలేదు.సరికదా అవిసమాజంపై ప్రతికూల ప్రభావాన్ని చూపాలి.మోడీప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరిస్తూ అధికార వికేంద్రీకరణ చర్యలుతీసుకుంది.ప్రణాళికసంఘం రద్దుచేసి, నీతిఆయోగ్ ఏర్పాటుతో రాష్ట్రాలు ఆర్థిక అవసరాలకు కేంద్రం మీద ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చింది. ఆ తరువాత ఒక దేశం– ఒకేపన్ను అంటూ తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జిఎస్టీ) సమాజంలోని అన్నివర్గాలపై తీవ్ర ప్రభావం చూపింది. కేంద్రానికి లక్షలకోట్ల ఆదాయం పెరిగింది.రెండోవైపు పేదప్రజలకు, రైతులకు సబ్సిడీలను తగ్గిస్తూ కొద్దిమంది కార్పొరేట్ పెట్టుబడిదారులు చెల్లించాల్సిన 13 లక్షలకోట్లు ఎనిమిది సంవత్సరాలలో రద్దు చేశారు. కేంద్రం 2021-22 వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను అమ్మివేస్తామని వ్యాపారం చేయడం ప్రభుత్వాల బాధ్యత కాదని చాలా బాధ్యతారాహిత్యంగా ప్రకటించింది. దేశ స్వావలంబనకు మూల స్తంభాలుగా ఉండే 300 ప్రభుత్వరంగ పరిశ్రమలను, సంస్థలను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు అప్పగించడానికి నిర్ణయించి మొదటి ఐదేళ్లకాలంలో 64కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను మూసివేసింది. బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలను ప్రైవేట్‌కు అప్పచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో దేశ ప్రజా,ప్రభుత్వ సంపదను, ఆస్తులను లీజుపేరుతో అప్పనంగా ప్రైవేట్‌కు అప్పచెప్పేటందుకు నిర్ణయించారు. నిజానికి 1990 నుండి ప్రభుత్వరంగ సంస్థల వాటాలను విక్రయించడం మొదలైంది. అందువల్లనే కార్మికవర్గం దేశవ్యాప్తంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం,ఆ తరువాత ఎన్డీయే,యూపిఏ ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నేడు కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలపై కార్మిక వర్గం 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో ముఖ్యమైన 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్‌లో తనకున్న మందబలంతో కనీస చర్చలు జరపకుండా బిల్లులను ఆమోదించుకున్నారు. దానికి కారణం బిజెపియేతర ప్రభుత్వాలు ఈ కోడ్లను అమలు చేయడానికి నిరాకరించడం ఒక కారణమైతే,మరో కారణం దేశంలో కార్మికవర్గం నిరంతరంచేస్తున్న పోరాటాలు, ఆందోళనలు 21సార్లు దేశ వ్యాప్తంగా చేసిన సమ్మెలు చివరిసారిగా 2022 మార్చి 27,28 తేదీలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు ప్రభుత్వం విధించిన నిర్బంధాలకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా పాల్గొని నిరసన తెలిపారు. మనదేశంలో 90శాతానికి పైన శ్రామికశక్తి అసంఘటిత రంగంలోనే ఉంది.అంతర్జాతీయ కార్మికోద్యమ ప్రభావంతో స్వాతంత్ర్యానికి ముందే అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా అనేక చట్టాలను సాధించుకోవడం,స్వాతంత్ర్యం తరువాత గత ఆరు దశాబ్దాలకాలంలో మరికొన్నిచట్టాలను సాధించుకోవడం జరిగింది.వీటిని నిర్వీర్యం చేస్తూకార్మికుల హక్కులను హరిస్తున్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం భారతదేశంలో సులభతరం వ్యాపారం పేరుతో కార్మిక హక్కులను హరించి వేస్తున్న తీరు వ్యాపారుల, కార్పొరేట్ల అనుకూల పార్టీగా కార్మికవర్గ వ్యతిరేక పార్టీగా నిరూపితం అవుతుంది. కోడ్ల మూలంగా కార్మికులకు లాభంజరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఇది వాస్తవంకాదు ఎనిమిది గంటల పని దినాన్ని 12గంటలుగా మార్చడం, ఎన్ని గంటలు పనిచేస్తే అన్ని గంటలకి వేతనం చెల్లించే పద్ధతిని, పనిప్రదేశాలలో చట్టం ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాలు ఎత్తివేయడం ప్రమాదనష్టపరిహార చట్టం ఎత్తివేయడం, ట్రేడ్‌యూనియన్ పెట్టుకునే హక్కును ఏడుగురు నుండి వందమంది సభ్యులకు తప్పనిసరి చేయడం, యూనియన్ పెట్టుకునేందుకు కష్టతరంచేయడం, సంప్రదింపుల హక్కులు కాలరాయడం,హరించడం లాంటి అనేక చట్టవ్యతిరేక నిబంధనలతో కార్మికులకు అన్యాయంచేస్తూ కార్మికులకు లేబర్ కోడ్‌లమూలంగా లాభం జరుగుతుందని ప్రచారం చేయడం కుట్రపూరితమైనది.ఓటిగంటలు పెంచి ఉన్నకార్మికులపై పనిభారం పెంచికొత్త ఉద్యోగాలు లేకుండా చేయడం కేంద్రప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలలో భాగమైపోయింది.స్వరాష్ట్రంకోసం ఉద్యమించి సకలజనుల సమ్మెచేసి రాష్ట్రం సాధించుకున్న తెలంగాణలో కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.ప్రజాఉద్యమాలపైన గతంలో కన్నా రెట్టింపుతో ఉక్కుపాదం మోపుతుంది. అందుకు ధర్నాచౌక్ వద్ద నిషేధాజ్ఞలు,ఆర్టీసీలో యూనియన్ల నిషేధం,కార్మిక,ఉద్యోగ సంఘాల సమ్మెలను నిషేధించడం, సింగరేణిలో ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలను జరపకుండా ఆపివేయడం. సమస్యలను చెప్పుకునేందుకు ఏఉద్యోగ కార్మిక సంఘాలకు ప్రవేశం లేకుండా ఉన్నది. ఈ నేపథ్యంలో జరుగుతున్న మహా సభలో కార్మిక,ఉద్యోగ,శ్రామిక ప్రజాసమస్యలపై చర్చించి ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలి. ●

(రచయిత:ఏఐటియుసి వర్కింగ్ కమిటీ సభ్యులు)

## ఇమేజ్ దెబ్బతీసేందుకు బిజెపి వేలకోట్లు ఖర్చు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**ఇండోర్:** తనపై జరిగే వ్యక్తిగత దాడులు తాను సరైన మార్గంలోనే పయని స్తు న్నాననే విషయాన్ని చెపుతున్నాయని అంటున్నారు కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ. భారత్ జోడో పేరిట యాత్ర కొనసాగిస్తున్న ఆయన ఇండోర్‌లో మాట్లాడారు. నా ఇమేజ్‌ను దెబ్బ తీసేందుకు బిజెపి వేల కోట్ల ఖర్చు చేస్తోంది. వాళ్లు నా గురించి ఒక నిర్దిష్ట చిత్రాన్ని సృష్టించారు. కానీ, ప్రజలు ఇది హానికరం అని అనుకుంటారు. ఏది ఏమైనా నిజం నా వెంటే ఉంది. కాబట్టి ఇది నాకు ప్రయో జనకరంగా ఉంటుంది. నాపై వ్యక్తిగత దాడులు నేను సరైన దిశలో వెళుతు న్నానని చెబుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. అమేథీలో మళ్లీ పోటీ అంశంపై అడిగిన ప్రశ్నకు ప్రస్తుతం తన ఫోకస్ అంతా భారత్ జోడో యాత్ర మీదే ఉందని, యేడాది లేదంటే ఏడాదిన్నర తర్వాత అమేథీ పోటీ అంశం గురించి ఆలోచిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి చేదు అనుభవం ఎదురైంది. సోమవారం ఇండోర్‌లో పాద యాత్ర చేపట్టిన సమయంలో మోడీ, మోడీ అంటూ నినాదాలు వినిపించాయి. దారి పక్కన నిలుచున్న కొందరు జైశ్రీరామ్‌తో పాటు మోడీ, మోడీ నినాదాలు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి.

## ఢిల్లీలో స్కూల్‌లో బాంబు కలకలం

### అటువంటిదేమీ లేదని తేల్చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. దక్షిణ ఢిల్లీలోని డిఫెన్స్ కాలనీ ప్రాంతంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు రావ డంతో భయాందోళనకు గురైన యాజమాన్యం పాఠశాలను ఖాళీ చేయించింది. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించగా పాఠశాలలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఆ తర్వాత ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిల పనిగా పోలీసులు భావిస్తున్నారు. బిఆర్‌టి మార్గ్‌లోని సాదిక్ నగర్‌లో ఉన్న పాఠశాల అధికారిక ఈ మెయిల్‌ఐడికి పాఠశాల ఆవరణలో బాంబు పెట్టినట్లు మెయిల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. దీంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే విద్యార్థులను ఖాళీ చేయించారు. స్కూల్ మొత్తం వెతికినా బాంబు దొరకలేదని తెలిపారు. సైబర్ బృందం ఈ మెయిల్ చెక్ చేసిందని, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్‌తో పాటు డిఫెన్స్ కాలనీకి పోలీస్‌స్టేషన్ నుంచి బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని బాంబు కోసం గాలించాయి. ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిల పనే ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

## పంజాబ్ మాదిరిగానే గుజరాత్‌లోనూ గెలుస్తాం

### ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ధీమా



**న్యూఢిల్లీ, నవంబరు28:** పంజాబ్ ఫలితాలే గుజరాత్ లోనూ పునరావృతం అవు తాయని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్ ధీమా వ్యక్తంచేశారు. సూరత్‌లో నిర్వహించిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో ఈ దఫా ఆప్ ప్రభుత్వం ఏర్పాటు అవడం ఖాయమని అన్నారు. ఈ మేరకు గుజరాత్‌లో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ఓ కాగితంపై రాసి మరీ మీడియాకు చూపించారు. రాష్ట్రంలో త్వరలో జరగ బోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తుంది. ఢిల్లీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గెలుస్తుందని నేను చెప్పా. అది నిజమైంది. గుజరాత్‌లోనూ అదే జరుగుతుంది. ఈ ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే ప్రభుత్వ ఉద్యోగుల మద్దతు కూడా చాలాముఖ్యం. ఎన్నికల్లో మాపార్టీకి మద్దతివ్వాలని ప్రభుత్వ ఉద్యోగు లకు చేతులుజోడించి అభ్యర్థిస్తున్నా. రాష్ట్రంలో ఆప్ అధికారం లోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. వచ్చే యేడాది జనవరి 31నుంచే పాతపింఛను పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొస్తాం అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

## కొవిడ్‌తో రైళ్లలో తగ్గినవృద్ధుల ప్రయాణాలు

### వెల్లడించిన భారతీయ రైల్వే



**న్యూఢిల్లీ, నవంబరు28:** దేశంలో అతి పెద్ద ప్రజా రవాణా వ్యవస్థగా భారతీయ రైల్వే సేవలందిస్తోంది. కోట్ల మంది పౌరులు సుదూర ప్రయాణాల కోసం రైళ్లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఇటీ వల రైళ్లలో ప్రయాణించే వయోవృద్ధుల సంఖ్య తగ్గినట్లు వెల్లడయింది. 2019, 2020తో పోలిస్తే 2021,2022లో వయో వృద్ధుల ప్రయాణికుల సంఖ్య సుమారు 24 శాతం తగ్గినట్లు సమాచార హక్కు చట్టం కింద వెల్లడయింది. కొవిడ్ రెండో వేవ్ ఉధృతి కొనసాగడం వల్ల రైలు ప్రయాణాలకు దూరంగా ఉండటం ఇందుకు కారణమై ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు వయోవృద్ధులకు ఇచ్చే రాయితీ ఎత్తివేయడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. 2018,19లో మొత్తం 7.1 కోట్ల మంది వయో వృద్ధులు రైళ్లలో ప్రయాణించగా 2019,20 నాటికి ఈ సంఖ్య 7.2 కోట్లకు పెరిగింది. అయితే కరోనా మహమ్మారి విజృంభణ తర్వాత 2020,21 లో కేవలం 1.9 కోట్ల మంది మాత్రమే ప్రయాణించారు. అదే 2021,22 వచ్చేసరికి ఈ సంఖ్య 5.5 కోట్లకు పెరిగింది. ఇక ఆదాయ పరంగా చూస్తే వయోవృద్ధుల విభాగంనుంచి 2018,19లో రూ.2920కోట్లు రాగా 2019,20 లో రూ.3010కోట్లకు చేరింది. 2020,21లో రూ.875 కోట్లు, 2021,2022 లో రూ.2598 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ యేడాదిలో సెప్టెంబర్ వరకు 3.8 కోట్ల మంది వృద్ధులు రైళ్లలో ప్రయాణించగా వారి నుంచి రూ.2335 కోట్ల ఆదాయాన్ని భారతీయ రైల్వే పొందింది. కరోనా మహమ్మారి సమయంలో విధించిన ఆంక్షలు రెండో వేవ్ చివరి వరకు కొనసాగడం రైల్వేపై ప్రభావాన్ని చూపింది. రైలు ప్రయాణాల్లో 58 ఏళ్ల నిండిన మహిళలకు 50శాతం, 60 యేళ్ల నిండిన పురుషులకు 40 శాతం రాయితీని భారతీయ రైల్వేఅందిస్తోంది. అయితే కరోనా కారణంగా మార్చి 2020 నుంచి వాటిని నిలిపివేసింది. ఇప్పటివరకు వాటిని తిరిగి పునరుద్ధరించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 291, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,71,853

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 291 కేసులు నమో దయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,853కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,116 మంది కోలుకోగా 5123మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,614కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,35,684కి చేరగా,79,86,827 మంది వరకు కోలుకున్నారు. 1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,26,035కి చేరింది. అందులో 67,52,798 మంది కోలుకున్నారు. 71,492మంది మరణిం చారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,116కి చేరింది. అందులో 40,29,188మంది కోలుకున్నారు. 40,303మంది మరణిం చారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,087కి చేరింది. అందులో 35,55,770మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నగలు అమ్మేశాడని భర్త హత్య

### కొడుకు సాయంతో ముక్కలు చేసిన భార్య



**న్యూఢిల్లీ, నవంబరు 28:** వివాహం చేసుకున్న మహిళ ఆమె భర్తతో సంతోషంగా కాపురంచేసింది. దంపతులకు పెళ్లి వయసుకు వచ్చిన కొడుకు ఉన్నాడు. ఢిల్లీలో ప్రియుడు అతని ప్రియురాలిని హత్య చేసి ఆమెను 35 ముక్కలు చేసిన కేసు దేశాన్ని కుదిపేసిన విషయం విదితమే. అలాంటి సంచలన కేసును పోలీసులు అనేక కోణాల్లో విచారణ చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తు ఓ మనిషి శరీరంలోని భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలు శ్రద్ధావి అనే అనుమానంతో వాటిని పోలీసులు ల్యాబ్‌కు పంపించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ముక్కలు శ్రద్ధావి కాదని, మరో వ్యక్తివి అని వెలుగు చూడడంతో కథ కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో మరో మహిళ, ఆమె కుమారుడు అరెస్టు కావడం కలకలం రేపింది. అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగిందని వెలుగు చేసింది. అయితే పోలీసు విచారణలో శరీరంలోని ముక్కలు పాండవ్ నగర్‌లో నివాసం ఉంటున్న అంజన్ దాస్ అనే వ్యక్తివి అని వెలుగు చూసింది. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి కనపడడం లేదని పోలీసులు గుర్తించారు. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి మాయం అయినా అతని భార్య పూనమ్ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. పోలీసులు రంగంలోకి దిగి అంజన్ దాస్ భార్య పూనమ్‌ను, ఆమె కొడుకు దీపక్ దాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో కలకలం రేపే విషయాలు వెలుగు చూశాయి. అంజన్ దాస్‌కు అక్రమ సంబంధం ఉందని, ఇదే విషయంలో మా మధ్య చాలా గొడవలు జరిగాయని పూనమ్ దాస్ పోలీసులకు చెప్పింది. గత నెల జూన్‌లో భోజనంలో నిద్రమాత్రలు కలిపిన పూనమ్ ఆమె భర్తకు పెట్టింది. తర్వాత నిద్రమత్తులో ఉన్న భర్త అంజన్ దాస్‌కు కొడుకు దీపక్ దాస్‌తో కలిసి చంపేసింది. హత్యచేసిన తర్వాత భర్త అంజన్ దాస్ శవాన్ని 22 ముక్కలు చేశారు. అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు ఫ్రిజ్‌లో పెట్టారు. ఎవ్వరికి అనుమానం రాకుండా అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు మాయం చేయాలని స్కెచ్ వేశారు. అర్ధరాత్రి పూట దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు కొన్ని కొన్ని తీసుకెళ్లి పాండవ్ నగర్ సమీపంలోని గ్రౌండ్‌లో విసిరేశాడు. పోలీసులు అంజన్ దాస్ నివసం ఉంటున్న పరిసర ప్రాంతాల్లోని సిసి టివి ఫుటేజీలు పరిశీలించారు. దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు బయటకు తీసుకెళ్ల గ్రౌండ్‌లో విసిరేస్తున్న సమయంలో అతని తల్లి పూనమ్ కూడా వెంట తిరిగి కొడుకును అనుసరించిందని వెలుగు చూసింది. అంజన్ దాస్ హత్య కేసులో అతడి భార్య పూనమ్, కొడుకు దీపక్‌ను పోలీసులు అరెస్టు చేయడం ఢిల్లీలో కలకలం రేపింది.

## ఉగ్రవాదంపై పోరులో ఇద్దరు ప్రధానులను కోల్పోయాం


### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే



**అహ్మదాబాద్, నవంబరు 28:** వందేళ్లకుపైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో పార్టీకి చెందిన ఇద్దరు ప్రధానమంత్రులను దేశం కోసం త్యాగం చేసిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సోమవారం అన్నారు. ఉగ్రవాదం పేరు చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించిన ఒక రోజు తర్వాత కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పైవిధంగా ప్రధానికి కౌంటర్ ఇచ్చారు. అలాగే బిజెపికి చెందిన ఏ నాయకుడైనా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దాఖలాలున్నాయా అని ఖర్గే ప్రధాని మోడీని సూటిగా ప్రశ్నించారు. దేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు తాము పోరా డుతున్నాం. దేశంలో శాంతిని కాపాడటం కోసం పార్టీ తమ నాయకులను త్యాగం చేసింది. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఇందిరాగాంధీ తన జీవి తాన్నే ఫణంగా పెట్టారు. గాంధీ కూడా దేశ ఐక్యత కోసమే అమరు డయ్యారు. కనీసం బిజెపిలో ఏ నాయకుడైనా దేశ స్వాంతంత్ర్యం కోసం పోరాటం చేశారా అని కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ప్రశ్నించారు. గుజరాత్‌లోని ఖేడాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆదివారం ప్రధానమంత్రి మాట్లాడుతూ ఉగ్రవాదం సాకుగా చూపుతూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. అయితే దేశంలో ఉగ్రవాదం ఇంకా ముగిసిపోలేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఎటువంటి మార్పు కనిపించలేదన్నారు. దీనికి బదులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికా ర్జునఖర్గే మాట్లాడుతూ దేశాన్ని బలోపేతం చేయడానికి, ఐక్యంగా ఉం చడానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరుప్రఖ్యాతులు గల ప్రసిద్ధులైన ఇద్దరు ప్రధానమంత్రులను తమ పార్టీ కోల్పోయింది. గుజరాత్‌లో జరుగుతున్నవి అసెంబ్లీ ఎన్నికలే తప్ప పార్లమెంట్ ఎన్నికలు కావు. అలాగే ప్రధాని గుజరాత్‌లోని సమస్యల సాధన విషయాల్లో విజయాలు, అపజయాల గురించి మాట్లాడితే మంచిదని మల్లికార్జున ఖర్గే అన్నారు. గుజరాత్‌లో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని బిజెపి ఎన్నికల వాగ్దానం చేసిందని, ఓట్ల కోసం చేసే ఇటువంటి వాగ్దానాలు సమాజాన్ని విడదీసే ప్రయత్నం చేయడమే కాకుండా, ఓట్ల కోసం వివాదాల సృష్టించడం ఎంతవరకు సమంజసమని మల్లికార్జున ఖర్గే అన్నారు. బిజెపి నాయకులు ఎంత రెచ్చగొట్టినా తమ నాయకులు సంయమనాన్ని కోల్పోరని, రెచ్చిపోయి ఆగ్రహావేశాలు చెందేవారు కాదని, కాంగ్రెస్‌ను ఎంతగా రెచ్చగొట్టినా బిజెపి ఉచ్చులో తమ నాయకులు పడరని ఆయన అన్నారు. గుజరాత్‌లో జరిగిన అభివృద్ధి అంతా తన వల్లనే అని ప్రధాని చెప్పుకుంటున్నారని, ఆయన కన్నా ముందు ఆ రాష్ట్రంలో నాయకులే లేరా? వారు చేసిన అభివృద్ధి మాటేమిటని ఖర్గే అన్నారు. 70 యేళ్ల కాలంలో దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని ప్రధాని అంటున్నారు. ఏడు దశాబ్దాల్లో దేశ నిర్మాణం ఈ స్థాయిలో జరిగిందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లేనని మల్లికార్జునఖర్గే అన్నారు.

ఇదిలా ఉండగా.. బిజెపి నాయకులు గుజరాత్ మోడల్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని, అయితే 28వేల ఉపాధ్యాయ పోస్టులుసహా ప్రభుత్వ విభాగాల్లో ఐదు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, అభివృద్ధి అంటే ఇదేనా అని ఖర్గే అన్నారు. గుజరాత్ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధి స్తుందని మల్లికార్జున ఖర్గే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ఎయిర్‌పోర్టులో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్



### ఇద్దరు విదేశీయుల అరెస్ట్

**ముంబై, నవంబరు 28:** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్‌ని సీజ్ చేశారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎయిర్ పోర్టులో హెరాయిన్‌తో ఇథియోపియన్ జాతీయుడిని అరెస్టు చేశారు. డిఆర్ఐ అధికారులు ఒక ఆపరేషన్ సమయంలో ముంబై విమానాశ్ర యంలో 50 కోట్ల విలువైన 7.9 కిలోల పౌడర్ హెరాయిన్‌తో ఇథియో పియన్ జాతీయుడిని పట్టుకున్నారు. అడిస్ అబాబా నుంచి ముంబైకి ప్రయిణికుల ద్వారా కొన్ని మాదక ద్రవ్యాలు భారతదేశంలోకి అక్రమంగా రవాణా అవుతున్నాయనే పక్కా సమాచారంతో డిఆర్ఐ, ముంబై జోనల్ యూనిట్ విస్తృత తనిఖీలు చేపట్టింది. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుంచి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు 7.9 కిలోలు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అనుమానాస్పద ప్రయాణికులను డిఆర్ఐ అధికారుల బృందం గుర్తించి అడ్డుకున్నారు. ట్రాలీ బ్యాగ్‌లలో తెలివిగా దాచిపెట్టిన లేత గోధుమరంగు పౌడర్‌తో కూడిన కొన్ని ప్యాకెట్లు రికవరీ చేసిన అధికారులు వాటిని టెస్టులకు పంపించారు. ఆ పౌడర్‌లో హెరాయిన్ ఉన్నట్లు పరీక్షల్లో పాజిటివ్‌గా తేలింది. మొత్తం 7.9 కిలోల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత వస్తువుల అక్రమ అంతర్జాతీయ మార్కెట్ విలువ రూ.50 కోట్లకుపైనే ఉంటుందని తేల్చారు. ప్రయాణికులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలిం చారు. దీని వెనుక ఉన్న డ్రగ్స్ స్మగ్లింగ్ సండికేట్‌ను ఛేధించేందుకు ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ర్యాగింగ్‌కు భయపడి రెండో అంతస్తు నుంచి దూకిన విద్యార్థి!

**డిస్పూర్, నవంబరు 28:** మన దేశంలో ర్యాగింగ్‌పై నిషేధం ఉన్నప్పటికీ, ఇంకా ఈ విష సంస్కృతి కొనసాగుతూనే ఉంది. ర్యాగింగ్ పేరుతో కొన్ని చోట్ల విద్యార్థులు హద్దుతు దాటుతున్నారు. ఇటీవల ఒడిశాలోని ఓ విద్యార్థినిని ర్యాగింగ్ పేరిట లైంగికంగా వేధించిన విషయం విదితమే. దీనికి సంబంధించిన విడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే ఇలాంటి ఘటనే తాజాగా అస్సోంలో చోటు చేసుకుంది. అయితే ఇక్కడ బాధితుడు అబ్బాయి కావడం విశేషం. సీనియర్ల వేధింపులు తట్టుకోలేక, వారి నుంచి తప్పించునేందుకు దిబ్రూగఢ్ యూనివర్సిటీలో చదువుతున్న ఆనంద్ శర్మ అనే విద్యార్థి రెండో అంతస్తు నుంచి కిందకి దూకేశాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని సమీపంలోకి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. బాధితుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు దిబ్రూగఢ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనలకు కారణమైనట్లుగా భావిస్తున్న ఐదు గురిని అరెస్టు చేశారు. తాజాగా ఘటనలపై ముఖ్య మంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందిం చారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకో వద్దని విద్యార్థులను కోరారు. అయితే మరోపక్క విద్యార్థి తల్లి తన కొడుకును సీనియర్ విద్యా





ర్థులు శారీరకంగా, మానసికంగా వేధించేవారని పోలీసు లకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడి డబ్బులు గుంజుకునే వారని, మొబైల్ లాక్కొని హింసించేవారని, కొన్నిసార్లు చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. మద్యం తాగించి అభ్యంతరకరమైన ఫొటోలు తీసేవారని, వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామంటూ బెదిరించే వారని పోలీసులతో చెప్పారు. తీవ్రంగా ర్యాగింగ్ చేస్తున్నారంటూ గత నాలుగు నెలలుగా చెబుతూనే ఉన్నాడు. రాత్రంతా ర్యాగింగ్ చేసి హింసించారని ఫోన్ చేసి చెప్పాడు అని బాధితుడి తల్లి వాపోయారు.

# ప్రపంచదేశాల్లో శాంతించని మహమ్మారి

### 64.63 కోట్లకు పెరిగిన కేసులు

### 66.37 లక్షలకు చేరుకున్న మరణాలు



**జెనీవా, నవంబరు 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో అయితే ఈవైరస్ వ్యాప్తి మరింత ఆందోళ నకు గురిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 64.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.37 లక్షలమంది చనిపోయారు. మరో 36,421 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.63 లక్షలమంది చనిపోయారు. మరో 8110 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకుపైగా నమోద య్యాయి. మరో 29.31 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసా గుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.87 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.97 లక్షలమందిచ నిపోయారు. మరో 9537 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.02కో ట కుపైగా నమోదు కాగా మరో 69.84 లక్షల మంది ఇప్పటికీ వైరస్ తో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50కోట్ల మందికి కరోనా సోకి వారిలో 13.35 లక్షల మందిచనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.54లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూ సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాసోకి 2,58,073 మం దిచనిపోయారు. రిక వరీలు 1.20కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,31,132 మంది పరిస్థితి ఆం దోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.30కోట్లమందికి కరోనా సోకి వారిలో 22,215 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 2,05,310 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలువెళ్లాయి.

## నాపై ముగ్గురు షూటర్ల హత్యాయత్నం

### పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోపణ



**ఇస్లామాబాద్, నవంబరు 28:** పంజాబ్ ప్రావి న్స్‌లోని వజీరాబాద్‌లో నవంబర్ తొలి వారం లో తనపై జరిగిన హత్యాప్రయత్నంలో ము గ్గురుషూటర్లు పాల్గొన్నట్లు పాక్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఎఇన్సాఫ్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ అన్నారు. దేశంలో మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఆయన చేపట్టిన లాంగ్‌మార్చ్‌లో ప్రసంగించేందుకు సిద్ధమవు తుండగా దుండగుల కాల్పుల్లో ఆయన కుడికా లికి గాయాలైన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించిన ర్యాలీలో ఆయన తొలిసారి ప్రసంగించారు. పాక్‌లో అత్యంత శక్తిమంతమైన సైన్యం ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలో నిర్వహించిన భారీ ర్యాలీలో మాట్లాడిన ఇమ్రాన్‌ఖాన్ తనను హత్య చేసేందుకు ముగ్గురు షూటర్లు ప్రయత్నించా రన్నారు. లాంగ్‌మార్చ్‌లో ఒకడు తన పైన. పిటిఐ నేతలపై కాల్పులు జరపగా మరోవ్యక్తి కంటెయినర్ ముందు భాగంలో కాల్పులు జరిపాడన్నారు. అలాగే మూడో షూటర్ మొదటి సాయుధుడిని చంపేందుకు వచ్చాడని ఆ క్రమంలో జరిపిన కాల్పుల సమయంలోనే తూటా తగిలి ఒకరు బలైపోయారన్నారు. వజీరాబాద్‌లో తన హత్యకు ప్రయత్నాలు విఫలం కావ డంతో మళ్లీ తనను టార్గెట్ చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారంటూ ఆరో పించారు. తనపై దాడివెనుక ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ అంతర్గత వ్యవ హారాల మంత్రి రాణా సనావుల్లా, ఐఎస్ఐ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభా గం అధి పతి మేజర్ జనరల్ ఫైసల్ నసీర్ ఉన్నారంటూ పదే పదే ఆరోపిస్తోన్న ఇమ్రా న్‌ఖాన్ కొత్తఎన్నికల తేదీలను ప్రకటించే వరకు తన నిరసన కొనసాగుతుందని తేల్చి చెప్పారు. మరోవైపు తనపై కాల్పులఘటన మరుసటి రోజు జాతినుద్దే శించి చేసిన ప్రసంగంలో తన కుడికాలికి నాలుగు బుల్లెట్లు తగిలా యని ఇద్దరు షూటర్లు కాల్పులుజరిపినట్లు ఇమ్రాన్‌ఖాన్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## అన్యాయంపై ధ్వజమెత్తిన తేజ్‌బహదూర్

### సిక్కుగురువు వర్థంతిరోజు ప్రధానిమోడీ నివాళి



**న్యూఢిల్లీ, నవంబరు 28:** అన్యాయంపై ధ్వజమెత్తిన గురుతేజ్‌బహాదూర్ తలవం చేందుకు ఎంతమాత్రం అంగీకరించలేదని అందుకే ఆనాటి ముఘల్ రాజు లు ఆయన్ను పాశవికంగా ఉరివేసారని ప్రధా ని మోడీ పేర్కొన్నారు. ఆయన చూపించిన తెగువ, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తా యని మోడీ అన్నారు. తేజ్‌బహాదూర్ వర్ధంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు నివాళులర్పిం చారు. అన్యాయం, ఆశ్రితపక్షపాతంపై తేజ్‌బహాదూర్ ఎనలేని పోరాటం చేసారని, ఆయన ప్రవచనాలు నేటి తరం ప్రముఖులుసైతం అను సరణీయ మని, ఆయన చూపించిన బాటలోనే మనం ముందుకువెళుతున్నా మన్నారు. తొమ్మిదవ సిక్కుగురువు అయిన తేజ్‌బహాదూర్‌ను నాటి ముఘల్‌చక్రవర్తి ఔరం గజేబు ఆదేశాలమేరకు ఉరితీసారు. ఆయన వర్ధంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయన సాహసాలను గుర్తుచేసుకున్నారు. సిద్ధాంతాలపై రాజీపడని వ్యక్తి తేజ్ బహదూర్ అని కొనియాడారు. ఆయన భోధనలు మనల్ని మరింత ముందుకు నడిపిస్తాయని మోడీ పేర్కొన్నారు.

## మహిళలకు రాందేవ్ బాబా క్షమాపణ



**ముంబై, నవంబరు 28:** మహిళల వస్త్రధా రణపై ప్రముఖ యోగా గురువు రాం దేవ్ బాబా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపు తున్నాయి. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తోన్న నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై రాందేశ్ క్షమాపణలు తెలి పారు. మహిళలను కించపర్చాలన్న ఉద్దేశం తనకు లేదని, తనవ్యాఖ్యలతో ఎవరైనా బాధ పడినట్లయితే అందుకు తనను క్షమించాలని కోరారు. దుస్తులు ధరించకపో యినా మహిళలు అందంగానే ఉంటారంటూ గతవారం చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం విదితమే. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగ ణించిన మహారాష్ట్ర మహిళాకమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర మహి ళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈనోటీసులకు స్పందించిన రాందేవ్ బాబా, తన వ్యా ఖ్యలపట్ల క్షమాపణలు తెలియచేసినట్లు మహారాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌ప ర్సన్ రూపాలీ చకాంకర్ ట్విట్టర్‌లో వెల్లడించారు. రాందేవ్ బాబా క్షమాపణ లేఖను కూడాపోస్ట్ చేశారు. మహిళలు ఈ సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం పొందాలనే ఉద్దేశంతో వారి సాధికారత కోసమే నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం చేపట్టినో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాలను నేను ప్రోత్సహిస్తానని, మహిళలను అగౌరపర్చాలన్న ఉద్దేశం నాకు లేదు. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విడియో క్లిప్ పూర్తిగా వాస్తవం కాదు. అయిన్ప టికీ, ఎవరైనా బాధపడినట్లయితే నేను తీవ్రంగా చింతిస్తున్నా. నా వ్యాఖ్యల పట్ల బాధపడిన వారికి బేషరతుగా క్షమాపణలు తెలియచేస్తున్నా అని రాందేవ్ బాబా ఆ నోటీసులకు సమాధాన మిచ్చారు.



## చైనాలో విద్యాసంస్థలకు వ్యాపించిన ఆందోళనలు

**చైనా, నవంబరు 28:** చైనాలో జీరో కొవిడ్ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనలు మరింత విస్తరించాయి. తాజాగా అవి పలు విశ్వవిద్యాలయాలు క్యాంపస్‌ల్లో కూడా మొదలయ్యాయి. గత దశాబ్ద కాలంలో చైనాలోని కమ్యూ నిస్టుపార్టీ ఇలాంటి ఆందోళనలను చూడలేదు. దాదాపు 50కిపైగా విద్యాల యాల్లో ఇవి జరుగుతున్నాయి. ఉరుమ్‌ఖీలో అగ్ని ప్రమాదం కారణంగా 10 మంది ప్రాణాలు కోల్పోవడం ఈ ఆందోళనలకు బీజం వేసింది. మరోవైపు రికార్డుస్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతుండడంతో చైనా అధికారులు కఠిన లాక్‌డౌన్‌లను కూడా విధిస్తున్నారు. ఆదివారం ఒక్కరోజే చైనాలో 39,500 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్ మొదలైన నాటి నుంచి ఆ దేశంలో ఇవే ఒక్కరోజు అత్యధిక కేసులు. షాంఘైలో ఆందోళనలను అడ్డుకునేందుకు పోలీసులు భారీస్థాయిలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ నగరంలో ఆందోళనలు చేస్తున్న కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు చైనాలో కీలక నగరాల్లో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపై చైనా అధికారిక మీడియా మౌనం వహిస్తోంది. మరోవైపు ఈ ఆందోళనలను కవర్ చేస్తున్న పశ్చిమదేశాల మీడియాపై గ్లోబల్ టైమ్స్ వ్యతిరేక కథనం ప్రచురిం చింది. చైనాలో జరుగుతున్న ఆందోళనలకు మద్దతుగా పారిస్, అమ్‌స్టర్‌డామ్, డబ్లిన్, టొరెంటో, అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఈ ప్రదర్శనలు జరి గాయి. చైనాలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు కవర్ చేస్తున్న ఓ విదేశీ జర్న లిస్టును స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో అతడిపై దాడి కూడా చేసినట్లు విడియోలు వెలువడుతున్నాయి.

## ఆఫ్తాబ్‌కు మరోసారి పాలిగ్రాఫ్ టెస్ట్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశవ్యాప్తంగా సంచలం సృష్టిం చిన శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు ఆఫ్తాబ్ ఆమి న్ పునావాలాకు అధికారులు మరోసారి పాలి గ్రాఫ్‌పరీక్ష నిర్వహించారు. ఢిల్లీ రోహిణిలోని ఫోరె న్సిక్ సైన్స్ లేబొరేటరీలో ఆయనకు మరోసారి ఈ పరీక్ష చేపట్టారు. ఉదయం 9.50గం టలకు ల్యాబ్‌కు చేరుకోగా, 11గంటల నుంచి నిపుణులు పాలిగ్రాఫ్ పరీక్ష మొద లుపెట్టినట్లు సమాచారం. గతవారం కూడా ఆయనకు ఈ పరీక్ష నిర్వహించి నప్పటికీ, అందులో కొన్ని సెషన్లపై అధికారులు సంతృప్తికరంగా లేనట్లు తెలు స్తోంది. తాజా పాలిగ్రాఫ్ పరీక్షలో ఆఫ్తాబ్ సహకరించాడా లేదా అనే విషయంపై మాత్రం స్పష్టతలేదు. ఈ హత్య కేసులో కీలకాధారాలను చేజిక్కించుకునేందుకు అన్వేషణ కొనసాగిస్తోన్న దర్యాప్తుఅధికారులు, ఇప్పటికే నిందితుడి కుటుంబస భ్యులను ప్రశ్నించారు. నవంబరు 28, 29తేదీలతో పాటు డిసెంబర్ 5న ఎఫ్ ఎస్ఎల్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# రాష్ట్రానికి 3 రాజధానులు అవసరం : సజ్జల

## కర్నూలులో వివిధ జెసిలతో చర్చలు

## డిసెంబర్ 5న కర్నూలులో వికేంద్రీకరణ, న్యాయ రాజధానిపై సభ

**కర్నూలు,నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రానికి 3 రాజధానులు అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అందుకు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. కర్నూలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ జేఏసీ నాయకులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సమావేశం అయ్యారు. వికేంద్రీకరణకు మద్దతుగా కర్నూలులో ఉద్యోగ, ఉపాధ్యా, ప్రజా సంఘాలు మద్దతు ఇస్తున్నాయని ఏపి సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. కర్నూలు నగర శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, విద్య సంస్థల జేఏసి నాయకులు సజ్జలను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉందని, వికేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తుందని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. అమరావతికే తెలుగు దేశం పార్టీ నేతలు మద్దతు ఇస్తూ, రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి 3 రాజధానులు చాలా అవసరమని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. 3 రాజధానుల పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం న్యాయమైనదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. హైకోర్టు లో విభిన్నంగా తీర్పులు వచ్చాయని, న్యాయ వ్యవస్థ రాజకియ పార్టీ విధానాలు తప్పు బట్టేందుకు ప్రయత్నాలు చేశాయని ఆయన తెలిపారు. సీఎం వైఎస్ జగన్ ఆశయాలు నెర వేరుతున్నాయని, ఆయన తీసుకున్న నిర్ణయం వల్ల ఏపి ప్రజలు మద్దతు ఇస్తున్నారని, వారు స్వాగతిస్తున్నారు. ఒకే ప్రాంతానికి అభివృద్ధి కేంద్రికృతం కావడం వల్ల రాష్ట్రానికి నష్టం కలుగుతుందని, సుప్రీం కోర్టు కూడా తప్పు పట్టిందన్నారు. చంద్రబాబు నాయుడు కేంద్రీకరణ అభివృద్ధి కారణ ంతోనే, మంగళగిరి లో లోకేష్ ఓటమికి కారణం అయిందన్నారు. న్యాయవ్యవస్థ కూడా సిఎం వైఎస్ జగన్ కు సహకరిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు కుట్రలకు సుప్రీం కోర్టు మొట్టికాయలు కొట్టిందన్నారు.

వికేంద్రీకరణకు మద్దతుగా కర్నూలులో డిసెంబర్ 5వ తేదీన తలపెట్టాలని నిర్ణయంలో ఇలాంటి వార్త రావడం సంతోషంగా వుందన్నారు. ఒక్కే చోట రాజధాని కట్టాలని హైకోర్టు చెప్పడం సరైనది కాదని, దానిపై సుప్రీంకోర్టు తప్పుపట్టి ప్రశ్నించింది. పవన్ కళ్యాణ్, రామోజీ రావు కోరిక చంద్రబాబు సీఎం కావాలని కొరుతున్నారు.

కానీ ఇది ప్రజలు తప్పుపడుతున్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలని కోరిక లేదని, చంద్రబాబు సీఎం కావాలని ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు పూర్తి మద్దతు ఇస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. న్యాయ రాజధాని కోసం డిసెంబర్ 5వ తేదీన వికేంద్రీకరణ, న్యాయ రాజధాని గొంతు బలంగా వినిపిస్తుందన్నారు. కర్నూలు జిల్లాలోని న్యాయవాదులు, విద్యార్థి యువజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు పూర్తి మద్దతు ఇస్తున్నారని, ఈ వేదిక కర్నూలు నగరంలోని ఎస్టిబిసి కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల్లో చైతన్యం కలిగించి, ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వికేంద్రీకరణ ను అడ్డుకునే వ్యక్తులపై ఈ సభతో సమాధానం కావాలన్నారు.



# శాస్త్రోక్తంగా పద్మావతి అమ్మవారి పంచమీతీర్థం

**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రీనివాసుడి పట్టపురాణి తిరుచానూరులో వెలసిన శ్రీపద్మావతిఅమ్మవారికి అంగరంగవైభవంగా నిర్వహించిన కార్తీకమాస బ్రహ్మోత్స వాలు సోమవారం ఉదయం శుభముహూర్తాన పంచమీతీర్థంతో ముగిశాయి. తొమ్మిదిరోజుల అమ్మవారి బ్రహ్మోత్స వాల్లో చివరఘట్టంగా జరిగే పంచమీతీర్థం మహోన్నతమైన పవిత్రత కలిగింది. అమ్మవారి పద్మపుష్కరిణిలో దేవేరి చక్రత్తాళ్వార్‌కు ,అమ్మవారి సారెకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహించి పుష్కరిణిలో అభిషేకం చేశారు. మూడుసార్లు ఆలయ అర్చకులు, టిటిడి పెద్దలు వేదమంత్రోచ్చరణల నడుమ భక్తులు కూడా పుణ్యస్నానాలాచరించారు. ఉదయం 6.30గంటల నుంచి 7.30వరకు పద్మావతి అమ్మవారి ఉత్స వమూర్తిని పల్లకిలో ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అమ్మవారికి ఆస్థానం నిర్వహించి ఉత్స వర్లను ఊరేగింపుగా పంచమీతీర్థం మండపానికి వేంచేపు చేశారు. ఉదయం 10గంటల నుంచి 11.30గంటల వరకు వేడుకగా అర్చకులు వేదమంత్రాలతో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు,కొబ్బరినీళ్ళుతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమపువ్వు, అత్తిపండు,బాదం, జీడిపప్పు, నెల్లికాయలు, రోజా, తులసి మాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

తమిళనాడు తిరుపూర్‌కు చెందిన షణ్ముగసుందరం, బాలసుబ్రమణ్యాన్ ఈ మాలల తయారీకి విరాళం అందించారు. ఉదయం 11.30గంటల నుంచి 11.40వరకు పంచమీతీర్థం మహోత్స వంలో లక్షమంది భక్తులు పుణ్యస్నానాలాచరించి పులకించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు.తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పక్కా ప్రణాళికలతో అమ్మవారి పంచమీతీర్థానికి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా, తోపులాట కలగకుండా తిరుపతి ఎస్పి పరమేశ్వరరెడ్డి స్వీయ పర్యవేక్షణలో భారీ పోలీసు బలగాలు గట్టి చర్యలు తీసుకోవడంతో పంచమీతీర్థం విజయవంతమైంది.

# రికార్డు స్థాయిలో రాష్ట్ర ఆహార, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు

## ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త** ఆహార ఉత్తత్తుల ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధా కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు. 2018-19లో రాష్ట్రం నుంచి 31.48లక్షల టన్నుల ఆహార ఉత్పత్తులు ఎగుమతి జరిగితే... 2020-21లో 52.88 లక్షల టన్నులు, 2021-22లో ఏకంగా 79.33 లక్షల టన్నుల ఎగుమతులు జరిగాయని తెలిపారు. ఇది అరుదైన రికార్డుగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ వెల్లడించిందన్నారు. ఇక ఈ ఏడాది తొలి అర్ధ సంవత్స రంలోనే 35.90 టక్షల టన్నుల ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయని తెలిపారు. రైతన్నకు తోడుగా జగన్ ప్రభుత్వం రైతన్నలకు ప్రతి కష్టంలోనూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తోడుగా నిలుస్తోందని విజయసాయిరెడ్డి వివరించారు. రబీ 2020-21, ఖరీఫ్ 2021 సీజన్లకు సంబంధించిన వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ, ఖరీఫ్ 2022 సీజన్‌లో దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం రూ.199.94 కోట్లను సీఎం జగన్ రైతుల ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. ఫైబర్ నెట్ స్కాంలో లోకేష్ జైలుకెళ్లడం ఖాయం రూ.321 కోట్ల ఫైబర్ నెట్ స్కామ్‌లో నారా లోకేష్ జైలుకు వెళ్లడం ఖాయమని, ఇంటింటికి టెలిఫోన్, ఇంటర్నెట్ సర్వీసులివ్వమని కేంద్ర ప్రభుత్వం నిధులిస్తే స్వాహా చేశారని విజయసాయిరెడ్డి అన్నారు. వేమూరి హరికృష్ణ చౌదరి అన్ని విషయాలు కక్కుతాడని వివరించారు. చిత్తూరులో చంద్రబాబుకు మూడినట్లే పేదల ఇళ్ళ నిర్మాణంలో చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు 82 శాతం ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసుకొని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని విజయసాయిరెడ్డి తెలిపారు. పేదలకు ఇళ్లేంటని అడ్డగోలుగా వాదించిన చంద్రబాబు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని, ఇక చిత్తూరులో చంద్రబాబు మూడినట్లేనని వివరించారు.

# మంత్రి అప్పలరాజుకు మళ్లీ టికెట్ ఇచ్చారో ఓడిస్తాం జాగ్రత్త

## -హెచ్చరించిన అసమ్మతి వర్గం

**శ్రీకాకుళం, నవంబర్ 28 ప్రభాతవార్త:** మంత్రి సీదిరి ఎమ్మెల్యే కావడం కోసం సీనియర్లు సహకరించారన్న నేతలు ఇప్పుడు వారినే ఆయన అవమానిస్తున్నారని ఆగ్రహం, మంత్రి అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్, మంత్రి సీదిరి అప్పలరాజుకు మరోమారు టిక్కెట్ ఇస్తే ఓడిస్తామని పలాస నియోజకవర్గ వైసీపీ అసమ్మతి నేతలు హెచ్చరించారు.

జిల్లాలోని మందస మండలం దున్నూరు సముద్రతీరంలో ఆదివారం వనభోజనాల సందర్భంగా జరిగిన సమావేశంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రి సీదిరి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆయన ఎమ్మెల్యే అయ్యేందుకు సీనియర్లు ఎంతగానో సహకరించారని, ఇప్పుడు వారినే ఆయన అవమానిస్తున్నారని మండిపడ్డారు. మంత్రి అవినీతి అక్రమాలపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, పలువురు పాల్గొన్నారు.

## గోవిందనామస్మరణలతో

# వెంకన్న నుంచి పద్మావతికి చేరిన సారె

## కాలినడకన తిరుమల నుంచి తిరుచానూరుకు



తిరుమల ఆలయంలో ఊరేగింపుగా తీసుకొస్తున్న సారె

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సోమవారం వేకువజామున తిరుమల ఆలయం నుంచి సారెను తీసుకెళ్ళారు. ఎంతో భక్తిశ్రద్ధలతో, గోవిందనామస్మరణలతో , గజరాజులు ,వేదపండితులు, అర్చకులు, పరిచారకులు ముందు నడుస్తుండగా టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు సోమవారం వేకువజామున 4.30గంటలకు వెంకన్న పాదాలచెంత ఉంచిన పసుపు,కుంకుమ, పూలు, ప్రసాదాలు, తులసీ, వస్త్రాలు, అభరణాలకు పూజలు చేసి ఊరేగింపుగా ఆలయమాడవీధుల నుంచి బయలుదేరారు. భక్తిశ్రద్ధలతో స్వయంగా టిటిడి పెద్దలు తలపై పెట్టుకుని ఈ సారెను కాలినడకన తిరుపతి అలిపిరి వద్దకు తీసుకెళ్ళారు. అక్కడ నుంచి కోమలమ్మసత్రం, కోదండరామాలయం, గోవిందరాజ ఆలయం, లక్ష్మీపురం కూడలి, శిల్పారామం నుండి తిరుచానూరు పసుపుమండపం మీదుగా అమ్మవారి ఆలయం వద్ద పద్మావతిదేవికి సారెను సమర్పించారు. అంతకుముందు తిరుమల ఆలయంలో వేకువజామున 2.30గంటలకు పరిమళాన్ని నామకోపు,శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ సుగంధద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం)విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్షఃస్థలలక్ష్మీఅమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. తిరుచానూరు వద్ద ఆభరణాలతో కూడిన సారెను ఇఓ ధర్మారెడ్డి తిరుపతి జెఇఓ వీరబ్రహ్మంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, ఆలయ ఏవిఎస్ఓ అల్లంసురేంద్ర, అర్చకులు పాల్గొన్నారు. అమ్మవారికి వెంకన్న కానుక: తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి పంచమితీర్థం సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామి కానుకలు పంపారు. 25లక్షలు రూపాయలు విలువ చేసే 500 గ్రాముల బరువుగల రెండు బంగారు పతకాలు, ఒక హారం, సారెతో బాటు తిరుపతి పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్ళి అమ్మవారికి అలంకరించారు.

# హాత్యారాజకీయాలను మరోసారి చేయాలని చూస్తున్నారు

## ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులపై విరుచుకు పడ్డ టిడిపి నేతలు - ఘటనలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలో వైసీపీ నేతలు హత్య రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, దీనిని తెలుగుదేశం పార్టీ సహించేది లేదని జిల్లా టీడీపీ నేతలు హెచ్చరిచారు. జాకీ పరిశ్రమ తరలిపోయిన నేపథ్యంలోరాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై టీడీపీ నేతలు జిల్లాఎస్పీ పక్కీరప్పకి సోమవారం ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి,పార్థసారధి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పలు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెదిరింపుల వలనే జాకీ పోయిందని మేము విమర్శిస్తే.. దీనిపై ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డితోపాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి స్థాయి మరచి చంద్రబాబు, రామకృష్ణ, సోము వీర్రాజు, పాటు పరిటాల కుటుంబంపై వ్యక్తిగత ధూషణలకు పాల్పడ్డారని తెలియజేశారు. చెప్పలేని భాషలో అసభ్య పదజాలంతో దూషించారని, ఇది కూడా మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారమైందన్నారు. అలాగే గంటాపురం జగ్గు అరెస్టుపై పోలీసులు వ్యవహరించిన తీరు, వైసీపీ నాయకుల దాడుల గురించి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మొద్దుశీనును జైల్లో చంపించింది ప్రకాష్‌రెడ్డి సోదరులేనా.. మాజీ మంత్రి పరిటాల సునీత జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. చంద్రబాబు లాంటి పెద్ద వ్యక్తులను ఇష్టానుసారం దూషిస్తే వారిపై నామ మాత్రపు కేసులు పెట్టారని, అదే మా వాళ్లు అన్న మాటలకు 307 కేసులు పెట్టారని ఆగ్రహంవ్యక్తం చేశారు. కొందరు పోలీసులు వైసీపీ నాయకుల్లా వ్యవహరిస్తున్నారని, ఇష్టానుసారం కేసులు నమోదుచేయడం, బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారని అన్నారు. రామగిరి సిఐ చిన్నగౌస్ గురించి ప్రత్యేకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తోపుదుర్తి చందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదంటూ హితవుపలికారు. పోలీస్ వ్యయస్థ మీదే నమ్మకంసన్నగిల్లే ప్రమాదం ఉంది.. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లాంటి నాయకులనే టార్గెట్ చేస్తామంటూ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు అంటున్నారంటే వారి మనస్థత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని కాలవ శ్రీనివాసులు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థులను భయపెట్టి దాడులు చేసి రాజకీయాలు చేయాలని చూస్తుంటే.. దీనికి వైసీపీ నేతలు మద్దతు తెలుపుతారా అంటూ ప్రశ్నించారు. రాజకీయ నాయకులంటే అసహ్యం కల్గే విధంగా చందు లాంటి వారు వ్యవహరిస్తున్నారన్నారు. రేపు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడుమీరు స్వేచ్ఛగా తిరగగలరా అని ప్రశ్నించారు. మేము అధికారంలోకి వచ్చాక పోలీస్ వ్యయస్థ మీద విచారణకు కమిషన్ వేస్తాం :ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నారా లోకేష్‌ను చంపుతామంటూ ప్రత్యక్షంగా చెబుతున్నా.. పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని కేశశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ అనే పదానికి ఈ ప్రభుత్వంలో అర్థం మార్చేశారని, పోలీసు అధికారులు, సలహాదారుల కాల్స్ లిస్ట్ తీస్తే అసలు రంగు బయటపడుతుందన్నారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ వ్యవస్థ మీద ఒక కమిషన్ వేస్తామన్నారు. ఈ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. వారిపై బెయిలబుల్ కేసులు. మాకు నాన్ బెయిలబుల్‌కేసులా..? మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శించుకోవడం సహజంగాఉంటుందని, కానీ ఇళ్లలో ఉన్న మహిళల మీద కూడా విమర్శలు చేసే స్థాయికి వైసీపీ నేతలు వెళ్లారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ చందు మాట్లాడిన మాటలేఅన్నారు. ఇప్పటికైన సీఎం జగన్ వీటిపై స్పందించి, నాని, వంశీ, చందు లాంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ ఫ్యాక్షనిస్టులా పాలన సాగిస్తున్నారు.. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి గతంలో ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాం కానీ.. ఇలా కక్ష సాధింపులకు పాల్పడే సీఎం జగన్‌ను చూస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి అన్నారు. ఎవరైనా బహిరంగ సభల్లో మాట్లాడినా వారిపై అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు తోపుదుర్తి బ్రదర్స్ మాట్లాడిన మాటలపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. చంద్రబాబు ఆ రోజు ప్రతికారచర్యలు ప్రోత్సహించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు.

# సంకల్ప సిద్ది మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీం కేసులో 5గురు నిందితుల అరెస్ట్

## 10 సెల్‌ఫోన్లు,728 గ్రాముల బంగారం,వెండి,రూ.51లక్షల60వేల నగదు,కంప్యూటర్లు స్వాధీనం

**విజయవాడ క్రైం,నవంబరు 28,ప్రభాతవార్త:** సంకల్ప సిద్ధి మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీం కేసులో విజయవాడ పోలీసులు వేగం పెంచారు.ఈ స్కీం ద్వారా అమాయక ప్రజలకు ఒకటికి మూడు రెట్లు డబ్బులిస్తామని అత్యాశ చూపించి,మోసం చేస్తున్నారనే ఫిర్యాదుపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. దీనిపై తీవ్రంగా స్పందించిన సిపి క్రాంతి రాణా టాటా అమాయక ప్రజలు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో దర్యాప్తు నిమిత్తం పలు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. సంకల్ప సిద్ధి సంస్థకు చెందిన వివిధ ప్రదేశాల్లో సోదాలను నిర్వహించారు. సోమవారం పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ స్కీం కేసులో 5గురు నిందితులను అరెస్ట్ చేసామని వెల్లడించారు. విజయవాడ,గాంధీనగర్‌కు చెందిన ఈ స్కీంను నిర్వహిస్తున్న గుత్తా వేణుగోపాల్, కర్నాటక రాష్ట్రం,బళ్ళారి,విద్యానగర్‌కు చెందిన గుత్తా కిషోర్,గంజాల లక్ష్మి,గుంటూరు జిల్లా సీతానగరానికి చెందిన సయ్యద్ జాకీర్ హుస్సేన్,విజయవాడ నిడమానూరుకు చెందిన మావూరి వెంకట నాగలక్ష్మిలను అరెస్ట్ చేసామని వెల్లడించారు. వారి నుండి రెండు కార్లు,10 సెల్ ఫోన్లు,సుమారు 728 గ్రాముల విలువైన బంగారపు వస్తువులు,సుమారు 9.5 కిలోల వెండి వస్తువులు,రూ.51లక్షల60 వేల నగదు,నాలుగు కంప్యూటర్లు,ఒక లాప్‌టాప్,రెండు నగదు లెక్కింపు మిషన్లు,కొన్ని ల్యాండ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని,లావాదేవీలు జరిపిన బ్యాంక్ అకౌంట్లు,స్థిర నిధులు,కొన్న ఆస్థులను గుర్తించామన్నారు. వాటిని చట్ట ప్రకారం స్వాధీనం చేసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక దర్యాప్తులో ఇది ఒక మనీ సర్క్యులేషన్ స్కీం,పిరమిడ్ స్కీంగా తెలియవచ్చిందని, ఇది చట్ట ప్రకారం ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని ఆయన స్పష్టం చేశారు.విచారణలో కర్ణాటకకు చెందిన గుత్తా వేణుగోపాలకృష్ణ 5వ తరగతి వరకు చదువుకొని,జీవనోపాధి కోసం కొంతకాలం వ్యవసాయం చేయడమే కాక వివిధ కంపెనీలలో పనిచేసాడు. 1998లో క్వాంటం అనే మనీ సర్క్యులేషన్ స్కీం ద్వారా రూ.1500 పెట్టి వస్తువులను కొని అలాగే ఇతరులను కొనమని ఆ కంపెనీ తరపున ప్రచారం చేసి, కమీషన్ డబ్బులు తీసుకునేవాడు. ఆ సంస్థపై పోలీసులు కేసు నమోదు చేయగా దానిని మూసివేశాడు.తద్వారా ఇటువంటి సంస్థల ద్వారా ప్రజలను మెసం చేసి తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని తెలుసుకున్నాడు. కొంత కాలం పాటు లారీ క్లీనర్‌గా,సెక్యూరిటీ గార్డ్‌గా,స్వీపర్‌గా పనిచేసే సమయంలో వచ్చిన డబ్బులు సరిపోక తిరిగి ఎన్ మార్ట్,ఫ్యూచర్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ వంటి మనీ సర్క్యులేషన్ స్కీంలలో పనిచేసి వీటిపై అవగాహన తెచ్చుకొని,పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తానే స్వంతంగా ఒక సంస్థను ఏర్పాటు చేయడం కోసం హైదరాబాద్ వెళ్ళి అక్కడ ప్లాంట్ ఎన్‌రిచ్ ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థను ఏర్పాటు చేశాడు. తన సంస్థలో పనిచేసే ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుండి ఒక వెబ్‌సైట్ ద్వారా ఒక మనీ సర్క్యులేషన్ స్కీంను ఏ విధంగా నడపాలో తెలుసుకుని, విజయవాడ వచ్చి మరి కొంతమందితో కలిసి 2021 అక్టోబర్‌లో విజయవాడ,విజయా టాకీస్ సమీపంలో సంకల్ప మార్ట్‌ను ప్రారంభించారని ఆయన తెలిపారు. చట్ట ప్రకారం తీసుకోవాల్సి న అనుమతులు లేకుండా ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ఈ స్కీం ద్వారా మనీ సర్క్యులేషన్ స్కీం పద్ధతిలో సూపర్ మార్కెట్ ద్వారా కిరాణా,ఎర్రచందనం మొక్కలు,బంగారం,భూమి,నగదు వంటి మార్గాల ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేశారు. 2022 మే నెల నుండి సంకల్ప సిద్ధి ఈ కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ద్వారా ఈ మనీ సర్క్యులేషన స్కీంను కొనసాగించాడు. ఆన్‌లైన్ ట్రేడింగ్,మార్కెటింగ్,వినియోగ వస్తువుల ఎగుమతులు,దిగుమతులు వంటి చట్టబద్ధమైన వ్యాపారం చేస్తానని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుండి అనుమతులు పొంది ఆ అనుమతులతో చట్ట విరుద్ధమైన మనీ సర్క్యులేషన్ స్కీంను నడిపించారని తెలిపారు.ఎక్కువ మందిని చేర్చిన వారికి కమీషన్‌తో పాటు వారికి లభ్యమైన స్థాయిని బట్టి కారు,బైకు,ఫోన్లు,వెండి వస్తువులను గిఫ్ట్‌గా ఇస్తానని నమ్మించాడు. ఈ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు చాలా మంది దీనిలో చేరి, వారి తరపున ఎక్కువ మందిని చేర్పించి మోసపూరితంగా కమీషన్లను పొందారని ఆయన తెలిపారు.సూపర్‌మార్కెట్ పథకం అనే దానిని ఏర్పర్చి, సంకల్ప్ మార్ట్ యాప్ ద్వారా రూ.3వేలు చెల్లిస్తే సదరు వ్యక్తికి యాప్‌లో ఇచ్చిన చిరునామాకు 28 గ్రాసరీ వస్తువులను నిడమానూరులో ఉన్న సంకల్ప్ మార్ట్ నుండి అందిస్తారు. నేరుగా కూడ గ్రాసరీ వస్తువులను కూడ కొనుగోలు చేయవచ్చు. అనంతరం సదరు వ్యక్తి యొక్క యాప్ వ్యాలెట్‌లో ప్రతి రోజు రూ.10ల చొప్పున 300 రోజుల వరకు క్యాష్ బ్యాక్ జమ చేయబడుతుందని తెలిపారు. వీరు ప్రవేశపెట్టిన బంగారం పథకంలో రూ.లక్ష విలువైన రెండు సవర్ల బంగారాన్ని కొనుగోలు చేయాలని, దానిపై 30 శాతం క్యాష్ బ్యాక్ అందిస్తారని, రోజుకు రూ.100ల క్యాష్ బ్యాక్‌గా వారి వాలెట్లలో జమచేయబడుతుందని తెలిపారు. ఓపెన్ ప్లాట్ల పథకంలో రూ. 5లక్షల విలువైన ఒక సెంటు భూమిని రిజిష్టర్ చేసి వారి వాలెట్లలో 300 రోజులోల 30 శాతం జమచేస్తారని తెలిపారు.ఎర్రచందనం మొక్కల పథకంలో రూ.6వేలు కొంటే 15 సంవత్స రాల త్వరాత ఒక్కొక్క మొక్కకు గాను రూ.5లక్షలు చెల్లించడం జరుగుతుందని, చెల్లించే సొమ్మును ప్రతి రోజు 1 శాతం చొప్పున 300 రోఉలకు గాను 300 శాతం చెల్లిస్తారని తెలిపారు. నగదు పథకంలో ఒక వ్యక్తి కొంత మొత్తాన్ని చెల్లించి స్కీంలో చేరితే ప్రతి రోజు 1 శాతం చొప్పున 300 రోజులకు గాను 300% తిరిగి చెల్లిస్తారని, అతను ఎంత మందిని స్కీంలో చేరిస్తే చేర్చిన కొత్త సభ్యుల నుండి 0.2% నుండి 0.5% వరకు కమీషన్ వస్తుందని తెలిపారు. సంకల్ప మార్ట్ వారు ప్రజల నుండి వసూలు చేసిన డబ్బును ఏ విధమైన వ్యాపారం చెయ్యకుండా,రొటేషన్ పద్ధతిలో పరిమితంగా తిరిగి ప్రజలకు చెల్లిస్తూ, మిగిలిన డబ్బులను దారి మళ్ళించడం ద్వారా వ్యక్తిగత ఆస్థులను కూడగట్టుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. దీనితో గత కొన్ని రోజులుగా వినియోగదారులకు చెల్లించాల్సి న రోజు వారి మొత్తాలను చెల్లించలేని పరిస్థితికి వారు వచ్చారన్నారు.



మాట్లాడుతున్న సిపి క్రాంతి రాణా టాటా

## యుటిఎస్‌కు సంబంధించిన బుక్‌లెట్ ఆవిష్కరణ

## 40 వేల సిబ్బందికి పంపిణి ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. నవంబర్ 28. ప్రబాతవార్త.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతనముగా ఆధునిక సాంకేతికతతో (నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించుటకు) యూనిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్ (యుటిఎస్) సంబంధించి డిపో స్థాయిలో కండక్టర్ మరియు డ్రైవర్‌కు మెషిన్‌ను ఉపయోగించు విధి విధానాలను మరియు పాటించవలసిన నియమ నిభంధనల చేతి పుస్తకమును సంస్థ ఉన్నతాధికారుల సమక్షములో సంస్థ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు ఆవిష్కరించారు. సదరు పుస్తకము సంస్థ యందు ఉన్న దాదాపు 40 వేల మంది సిబ్బందికి పంపిణి చేయనున్నారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సంస్థలోని సిబ్బంది అందరు ఈ యుటిఎస్ చేతి పుస్తకమును వినియోగించుకొని సంస్థ అభివృద్ధికి ప్రయాణికులకు ఆధునిక సౌకర్యములు కల్పించుటకు సహకరించాలన్నారు.

# సుప్రీం వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు చెంపపెట్టు

## త్వరలో మూడు రాజధానులపై బిల్లు - విజయవాడ, విశాఖపట్నంలో

## హైకోర్టు బెంచ్ - రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్



రాష్ట్ర హైకోర్టు తీర్పుపై భారత సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలను తాము స్వాగతనిస్తున్నామని, మూడు రాజధానులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాలకు ఇవి చెంపపెట్టు అని రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని విషయమై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలపై చర్చ జరగాలని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు పాలనా వికేంద్రీకరణకు అడ్డంకులు సృష్టించడం మానడం మంచిదని అన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా అడ్డమైన యాత్రలు చేయడం ప్రాంతాల వారీగా ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవుపలికారు. అమరావతి అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అమరావతితోపాటు ఉత్తరాంధ్ర రాయలసీమ కూడా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఆలస్యమైనా న్యాయమే విజయం సాధించిందన్నారు. దేశంలో లెజిస్లేటివ్, జ్యూడిషియల్ ఎగ్జిక్యూటివ్, వ్యవస్థలు ఎవరి పాత్ర వాళ్ళు పోషించాలన్న అభిప్రాయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌లో పేర్కొందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. ఐదున్నర కోట్ల మంది ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా రాష్ట్ర విభజన జరిగిందన్నారు. హైకోర్టు న్యాయమూర్తులను బదిలీ చేస్తే ధర్నాలు చేయడం ఎక్కడైనా చూశామా అని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. దీనిపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని మంచి తీర్పులు వస్తాయని ఆశిస్తున్నామన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అమరావతిని రాజధానిగా అంగీకరించలేదని, విజయవాడలో రాజధానిగా ఉంచడం మంచిదని మాత్రమే అన్నారని, చంద్రబాబు తన వారి కోసం తన కోసం అమరావతిని రాజధానిగా ప్రకటించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏప్రిల్ నుంచి విశాఖ నుంచి పాలన సాగిస్తారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు.



## వచ్చే నెల నుంచి విశాఖ- విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైతులు త్వరలో విజయవాడ- విశాఖల నడుమ పరుగులు తీయనున్నది.దీనిని వాల్తేరు డివిజన్‌కు కేటాయిస్తున్నారు.విశాఖ- విజయవాడ నడుమ వందేభారత్ ట్రైయిన్ నడిపేందుకు రైల్వే శాఖ పూర్వరంగాన్ని సిద్ధం చేసుకుంది.డిసెంబరు రెండో వారం నుంచి వందేభారత్‌ను ఉమ్మడి పశ్చిమ జిల్లాలోని పలు స్టేషన్లు మీదుగా నడపనున్నారు.ఇప్పటికే రైలు నడకకు అనుగుణవు రైలు పట్టాల సామర్ధతపై పరీక్షలను నిర్వహించారు.రెండురోజులూ ఈ పట్టాలను నిపుణుల బృందం పరిశీలన చేస్తోంది.గంటలకు 160 కిలో మీటర్లు వేగంతో నడిచే ఈ రైలు తాడేపల్లిగూడెం ఏలూరు స్టేషన్‌లో మాత్రమే ఆగుతుంది.దీని వలన విశాఖ- విజయవాడ నడుమ ప్రయాణ వ్యవధి భారీగా తగ్గుతుంది.కేవలం మూడున్నర గంటల్లో అటు విశాఖ నుంచిగాని ఇటు విజయవాడ నుంచి గాని గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.ఈ రైలు పూర్తిగా ఏసీ సదుపాయం కలిగి ఉంటుంది. అత్యవసర లైటంగ్‌తో పాటుగా ప్రయాణీకులను బయటలకు వచ్చేందుకు నాలుగు ఏమర్జెన్సీ డోర్‌లు ఉంటాయి. ప్రతి కోచ్ బయట,లోపట సీసీ కెమెరాలు ఉంటాయి.అత్యవసర సందరాభ్లో అత్యాధునిక విధానాలతో ప్రయాణీకులకు సురక్షిత కల్పిస్తారు.చిన్న పాటి పొగ వచ్చినా వెంటనే ప్రయాణీకులను అప్రమత్తం చేసే అలదారం వ్యవస్ధఈ రైలులో ఉంటుంది.కేవలం ఎనిమిది బోగీలతో నడిచే ఈ రైలు చైర్‌కార్ ఉంటుంది.ఇందులో ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు మాత్రమే ఉంటాయి. క్లాస్‌ను బట్టి టిక్కెట్ ధరలు నిర్ణయిస్తారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు నీట్, జెఇఇ ఉచిత కోచింగ్

### వచ్చే నెల నుంచి విద్యార్థుల ఎంపిక

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే సైన్స్ విద్యార్థులకు నీట్, జేఈఈలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఇంటర్ విద్య అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లోని 20 జిల్లా కేంద్రాల్లో రెసిడెన్షియల్ విధానంలో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఉచితంగా కోచింగ్‌ను ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా 2023లో నీట్, జేఈఈ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల ఎంపిక ప్రక్రియను డిసెంబర్ నెల నుంచే ప్రారంభించనున్నారు. డిసెంబర్ నెల రెండో వారం నాటికి విద్యార్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. అలా ఎంపిక చేసిన విద్యార్థులకు జనవరి, ఫిబ్రవరి నెలల్లో వారు ప్రస్తుతం చదువుతున్న కాలేజీలోనే వారికి ప్రత్యేకంగా జేఈఈ, నీట్‌పై శిక్షణ ఇస్తారు. ఫిబ్రవరి చివరి వారంలో ప్రాక్టికల్ పరీక్షలు.. మార్చిలో వార్షిక పరీక్షలు ముగిసిన జరుగుతాయి. వార్షిక పరీక్షలు ముగిసిన వెంటనే వారం లోపుగా జేఈఈ, నీట్ పరీక్షలు రాసే విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్షను నిర్వహించి ప్రతి జిల్లాల్లోనూ 100 మంది విద్యార్థులను ఎంపిక చేస్తారు. వారిలో 50 మంది బాలికలు.. మరో 50 మంది బాలురు ఉండేలాగా చూస్తారు. అయితే ఎక్కువ మంది ఉచిత కోచింగ్‌కు ఆసక్తి చూపితే అవసరం అయితే 100 మంది బాలురు.. 100 మంది బాలికలను వేర్వేరుగా ఎంపిక చేసి వారికి రెసిడెన్షియల్ విధానంలో ఉచిత శిక్షణను ఇవ్వాలని ప్రణాళికను సిద్ధం చేశారు. వీటికి సంబంధించి ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ ప్రస్తుతం గుజరాత్ ఎన్నికల పరిశీలకులుగా వెళ్లిన నేపథ్యంలో .. ఎన్నికలు ముగించుకొని డిసెంబర్ 8కి రాష్ట్రానికి రానున్నారు. ఆయన వచ్చిన తరువాత వీటికి సంబంధించిన పూర్తిస్థాయి ప్రణాళికను సిద్ధం చేసుకొని ప్రభుత్వ జూనియఋన కాలేజీల్లో చదివే సైన్స్ విద్యార్థులకు నీట్, జేఈఈ కోచింగ్‌కు ఉచిత శిక్షణను ఇవ్వనున్నారు.

## క్యాన్సర్‌పై సమరానికి ఏపి రోల్ మోడల్ - ఢిల్లీ సదస్సులో మంత్రి విడదల రజనీ

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా),నవంబర్28,ప్రభాతవార్త:** క్యాన్సర్‌పై సమరానికి ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మం త్రి ఢిల్లీలో జరిగిన సదస్సులోతెలియచేశారు. నాట్‌హెల్త్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీతోపాటు దేశంలోని వైద్య ఆరోగ్యరంగానికి సంబందించిన వివిధ కంపెనీల ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రజనీ మాట్లాడుతూ క్యాన్సర్‌పై సమరానికి సహకరించాలని, చికిత్సలో ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా నిలుస్తుందని తెలియచేశారు.



ఢిల్లీలో నాట్‌హెల్త్ ఇండియా ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విడదల రజనీ

క్యాన్సర్ రోగానికి పూర్తిగా ఉచితంగా వైద్యం అందిస్తున్న రాష్ట్రంఆంధ్రప్రదేశేనని వివరించారు. వైద్య ఆరోగ్య రంగాన్ని రాష్ట్రంలో సమూలంగా మార్చేస్తునా ్నమని ఈ సందర్భంగా తెలియచేశారు. రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయాలుతీసుకోవాలని కంపెనీ ప్రతినిధులకు తెలియచేశారు. అనంతరం కంపెనీల ప్రతినిధులు రాష్ట్రంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయటానికి సిద్దంగా ఉన్నామని తెలియజేశారు.

## గుర్తుందా శీతాకాలం సినిమా పాటలు లాంచ్‌చేసిన జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** సత్యదేవ్, తమన్నా హీరో-హీరోయిన్లుగా నటించిన గుర్తుందా శీతాకాలం సినిమా పాటలను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సోమవారం లాంచ్‌చేశారు. ఈ చిత్రం డిసెంబర్ 9న విడుదల కానుంది. పాటలను లాంచ్‌చేసిన అనంతరం చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ ప్రేమకథా చిత్రం ప్రతిఒక్కరి జీవితంలో సంభవించే సంఘనలను ప్రతిబింబిస్తుందన్నారు. అలాగే చిత్ర కథ కూడా అందరిని ఆలోచింపజేస్తుందని, యువత గుండెల్లో నిలిచిపోయే ప్రేమకావ్యంగా ఆకట్టుకుంటుందని భిప్రాపడ్డారు. సత్యదేవ్, తమన్నా, మేఘ ఆకాష్, సుహాసిని తదితర నటులు ఈచిత్రంలో అద్భుంగా తమ పాత్రలను పోషించారన్నారు. తనకు పాటలను లాంచ్‌చేసే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్ చింతపల్లి రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సినిమా హీరో సత్యదేవ్, హీరోయిన్ కావ్యశెట్టి, డైరెక్టర్ నాగశేఖర్, సంగీత దర్శకుడు కాలభైరవ తదితరులుపాల్గొన్నారు.

## ‘ఘట్టమనేని కృష్ణ జీవిత చరిత్ర’ ఆవిష్కరణ

**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రుల అభిమాని ప్రముఖ సినీనటుడు దివంగత ఘట్టమనేని కృష్ణ జీవిత చరిత్ర పుస్తకాన్ని జాతీయ నటి జయప్రద ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృష్ణ జీవిత చరిత్ర పుస్తకాన్ని తాను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.సోమవారం రాత్రి తెనాలిలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి మండల పరిధిలోని బుర్రిపాలెం గ్రామంలో జన్మించిన అభిమాన నటుడు సూపర్‌స్టార్ కృష్ణ నటనా రంగంలో సినీ పరిశ్రమను ఉర్రూతలూగించిరన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ సినీనటి జయప్రద, వేదికపై మాజీమంత్రులు నెట్టెం రఘురామ్, ఆలపాటి రాజా, సినీ మాటల రచయిత బుర్రాసాయి మాధవ్ తదితరులు

భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ఉన్నట్టుగానే ఉందని, ఆయన జ్ఞాపకాలను మరువలేమన్నారు. టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్, పట్టణ ప్రముఖులు అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ సంక్షేమంలో దళిత బంధు మకుటాయమానం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమంలో తెలంగాణ దళిత బంధు మకుటాయమానంగా నిలుస్తోంది. ఇప్పటి వరకూ 31 వేల మంది లబ్దిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది. ఈ మేరకు వీటి వివరాలను రాష్ట్ర పౌర సంబంధాల కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కేసీఆర్ మానస పుత్రిక దళిత బంధు 2021-22లో ప్రారం భమైంది. ఈ పథకం కింద లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ చేస్తారు. అలాగే దళిత బంధు రక్షణ నిధిని ఏర్పాటు చేసి కష్టకాలంలో ఆదుకునేలా ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా లబ్దిదారుని వాటా కింద 10 వేల రూపాయలు, ప్రభు త్వం 10 వేల రూపాయలను సమకూర్చుతోంది. స్వయం ఉపాధి మార్గాల నిమిత్తం హుజూరాబాద్‌లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతీ దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున 15,402 మందికి లబ్ది చేకూరింది. ఎరువులు, మందులు, ట్రాక్టర్లు, పాలు, వాటి ఉత్పత్తులు వంటి దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు.

వాసాలమర్రిలో 75 మందికి అమలు చేశారు. అలాగే చింతకాని మండలంలో 100 కోట్లు, తిరుమలగిరి, చారగొండి, నిజాంసాగర్‌లో ఒక్కో మండలానికి 50 కోట్ల రూపాయలను లబ్దిదారులకు విడుదల చేశారు. ఈవిధంగా ఈ మండలాల్లో 4,808 మందికి మంజూరు చేశారు. ఇక 2021-22లో రాష్ట్రం లోని 118 నియోజక వర్గాల్లో ఇంత వరకూ మొత్తం 31 వేల మంది లబ్దిదారులకు 4,441 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఇందులో 3,100 కోట్ల రూపాయలను జిల్లాలకు విడుదల చేయడం జరిగింది. అలాగే 2022-23లో ప్రతీ నియోజక వర్గంలో 1500 యూనిట్ల ద్వారా 2.82 లక్షల మంది లబ్దిదారులకు 17,700 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. రాబోయే రోజుల్లో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సీఎం కార్యాచరణ రూపొందించినట్లు కమిషనర్ తెలిపారు.

## కెసిఆర్ రాజకీయ అజెండా మేరకే ఫాంహౌస్ కుట్ర కేసు విచారణ

### కేసు విచారణ సిబిఐకి ఇవ్వాలని కోరుతూ తుషార్ పిటిషన్

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్ విచారణపై వెంటనే స్టే ఇవ్వాలని, ఈ కేసు విచారణ అంతా సిబిఐకి అప్పగించా లని కోరుతూ ఈ కేసులో తాఖీదులు అందుకుని పరారీలో వున్న కేరళకు చెందిన బిడిజెఎస్ అధ్యక్షుడు తుషార్ వెల్లపల్లి సోమవారం నాడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫాం హౌస్ కుట్ర కేసులో భాగంగా వెలుగుచూసిన ఎంఎల్ఎలకు ఎరకేసు అంతా సిఎం కెసిఆర్ అజెండాలో భాగంగానే జరిగిందని తుషార్ తన పిటిషన్‌లో తె లిపారు. ఈ కేసు విచారణ అంతా బోగస్‌గా ఆయన అభివర్ణించారు. సిట్ విచారణ అంతా సిఎం ఆదేశాల మేరకు కొందరిని టార్గెట్ చేస్తూ సాగుతోందని ఆయన తెలిపారు.

## ఆత్మగౌరవం సామాజిక స్పృహ మనిషిని మహోన్నతునిగా చేస్తుంది

## బిసి చైతన్య వేదిక కన్వీనర్ టి. గోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, బిసి చైతన్య వేదిక కన్వీనర్ టి. గోపాల్

**తిరుపతి (విద్య), నవంబర్ 28, ప్రభాతవార్త** ఆత్మగౌరవం సామాజిక స్పృహ మనిషిని మహోన్నతడుగా చేస్తుందని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, బిసి చైతన్య వేదిక కన్వీనర్ టి. గోపాల్ పేర్కొన్నారు. సోమవారం సామాజిక విప్లవకారుడు నవ సమాజ నిర్మాత మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి పురస్కరించుకుని మహాత్మ జ్యోతిరావు పూలే ఫౌండేషన్, బిసి చైతన్య వేదిక ఆధ్వర్యంలో తిరుపతిలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు మహాత్మ పూలే విగ్రహానికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలని కొనసాగించడానికి సమాజంలోని సామాజిక కార్యకర్తలు బహుజన బిసి నాయకులు ఐక్యంగా మెలగాలని ఆత్మగౌరవంతో చైతన్య స్ఫూర్తితో ఐక్యత భావంతో నడిచి రాజ్యాధికారం సాధించుటకు కులమత వర్గ భావజాలకతీతంగా చైతన్య భావంతో మహాత్మ పూలే వేసిన అడుగలలో నడుస్తూ నవ సమాజ నిర్మాణానికి అంకితం కావాలని తెలిపారు. అనంతరం జరిగిన ఎస్సీ, ఎస్టీ బీసి ఐక్య సమావేశంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఫౌండేషన్ అధ్యక్షులు తులసీరాం పూలే అంబేద్కర్ రాజ్యాధికారసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పరమశివం, ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్, చితూతరు జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు లింగయ్యలు మాట్లాడుతూ సమాజంలో 80 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీలు ప్రజలు ఐక్యమత్యంగా మెలిగి జనాభా కనుగుణంగా అసెంబీలలోని మరి పార్లమెంటులోను తగిన ప్రాతినిధ్యం పొంది రాజ్యాధికారం సాధించి పరిపాలనను పూలే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కొనసాగించడానికి మహాత్మ జ్యోతిరావు పూలే కలలు కన్నా నవ సమాజం కుల రహిత సమాజం సామాజిక స్పృహతో కూడుకున్న సమాజాన్ని మూఢనమ్మకాలకు అతీతంగా శాస్త్రీయ భావనతో చైతన్య స్ఫూర్తి గల నవ యువ భారత దేశాన్ని నిర్మించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు ఎంవి ప్రసాద్, శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ వీఆర్‌వో వీర కిరణ్, ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో సంఘం తిరుపతి నగర ఉపాధ్యక్షులు రాజేష్, బిసి ఉద్యోగ సంఘం నాయకులు ఆనంద్, తిరుపతి నగర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు దేవరాజు, బిసి సంక్షేమ సంఘం నాయకులు, ఉమాపతి ఆచారి, బిసి ఉద్యోగ సంఘం నాయకులు సూళ్లూరు కోటేశ్వర ఆచారి గోకుల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవ పురస్కారాల ప్రదానం



ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవ పురస్కార అవార్డుల ప్రధానం, స్వీకరణలో తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ప్రముఖ నటి జయప్రద

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌ను ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవ పురస్కార అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. జంటిల్‌మెన్‌గా పేరు గడించిన రఘురామ్ మచ్చలేని నాయకునిగా పార్టీని బలోపేతం చెయ్యటంలో నిస్వార్థంగా, అంకితభావంతో పనిచేసే సీనియర్ నాయకునిగా కార్యకర్తలు, అభిమానులు స్వాగతిస్తారు. తెనాలిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సినీనటి జయప్రద, నందమూరి రామకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ్మ తదితర పార్టీ నాయకులు హర్షంవ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలియపర్చారు.



సిఎం జగన్మోహనరెడ్డితో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు.

## పెడన వైఎస్‌ఆర్‌సిపి పరిశీలకునిగా తన్నీరు నాగేశ్వరరావు నియామకం

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా ప్రతిభాపాటవాలతో పనిచేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన విద్యావేత్త తన్నీరు నాగేశ్వరరావును వైఎస్‌ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశీస్సులతో పార్టీ కేంద్ర కార్యాలయం పెడన వైఎస్‌ఆర్‌సిపి పరిశీలకునిగా నియమించింది. మున్సిపల్ కౌన్సిలర్ స్థాయి నుండి మున్సిపల్ చైర్మన్‌గా ప్రస్తుతం కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా పార్టీకి విధేయునిగా మెలుగుతున్న నాగేశ్వరరావును పార్టీ పరిశీలకునిగా నియమించటంపట్ల పలువురు కార్యకర్తలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియపర్చారు.

## రాజ్యాంగం భారతీయ జీవన విధానాన్ని ప్రతిబింబించే సాధనం - రైల్వేలో ఘనంగా 73వ రాజ్యాంగ దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 28 ప్రభాతవార్త** భారతీయ జీవన విధానాన్ని, గమనాన్ని ప్రతిభింబించే గొప్ప సాధనం మన భారతీయ రాజ్యాంగం అని డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. భారతదేశ ప్రజలమగు తాము, భారతదేశ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాలను, భావాలను భావ ప్రకటన, విశ్వాసమూ ధర్మము, ఆరాధన స్వాతంత్ర్యలను, అంతస్తుల్లోను, అవకాశాల్లోను చేకూర్చుటకై అందరిలోనూ వ్యక్తిగత గౌరవమును, జాతీయ సమైక్యత అఖండతలను సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకై సత్యనిష్ఠ పూర్వకంగా తీర్మానించుకున్నామని ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ సవిధానమును 1949 నవంబర్ 27 ఏకగ్రీవంగా ఆమోదించుకుని, 1950 జనవరి 26 నుంచి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. రాజ్యాంగం దేశంలో నివశించే ప్రతి పౌరుడికి ప్రాథమిక, పౌర హక్కులను కల్పించిందని రాజ్యాంగం ఆవిర్భావం, విశిష్టతలను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, మురళీ కృష్ణ, ఆయా విభాగాల రైల్వే ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, నిల్వ కుమార్, కిశోర్‌కుమార్, తులసీరాం, కుందా ప్రదీప్‌బాబు, ప్రశాంత్‌కుమార్, బాలాజీ కిరణ్, మల్లికార్జున, సుదర్శన్‌రెడ్డి, గంగరాజు, రామస్వామి, పుష్పరాజు, శీతల్ బన్సల్, మురళీధర, కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున, రాజశేఖర్, అధిక సంఖ్యలో రైల్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి

## ప్రభుత్వ శాఖల కరెంట్ బకాయిలపై నజర్

### పూర్తి స్థాయిలో రికవరీ చేయాలి

### రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్లకు కేంద్రం ఆదేశం

### రాష్ట్రంలో పెండింగ్‌లో రూ.20 వేల కోట్లు

### వసూలు చేయని విద్యుత్ పంపిణీ సంస్థలు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన కరెంటు బకాయిలను రికవరీ చేసే ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్లను (ఎస్ఇఆర్‌సి) కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు దీనికి సంబంధించి రాష్ట్రాల ఎస్ఇఆర్‌సిలకు తాజాగా లేఖ రాశారు. కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా ప్రతీ రాష్ట్రం విద్యుత్ నియంత్రణ కమిషన్‌ను కలిగి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు విద్యుత్ వినియోగం నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలను నియంత్రణ ఆస్తులుగా వర్గీకరిస్తున్న నేపథ్యంలో వాటిని రికవరీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రాల డిస్కంలకు ప్రభుత్వ శాఖలు బాయిలు పడిన మొత్తాలు, నవాటి ప్రస్తుత పరిస్థితిని నివేదించాలని ఎస్ఇఆర్‌సిలకు సూచించారు. అంతేకాకుండా ఈ బకాయిలను పూర్తి చేసేందుకు విద్యుత్ నియంత్రణ కమిషన్లు తమ ప్రణాళికను ఒక నెల లోపు సమర్పించాలని తెలిపారు. ఇకపై ఎలాంటి బకాయిలను రెగ్యులేటరీ ఆస్తులుగా రాష్ట్ర రెగ్యులేటరీ కమిషన్లు ఆమోదించకూడదని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది. ముఖ్యంగా పంపిణీ లైసెన్సులు, విద్యుత్ రంగం యొక్క ఆర్థిక సాధ్యత కోసం రెగ్యులేటరీ ఆస్తులను వీలైనంత త్వరితగతిన లిక్విడేట్ చేయడం చాలా అవసరమని స్పష్టం చేసింది. రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి, ఈ బకాయిలను పూర్తిగా వసూలు చేసే దిశగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కాగా తెలంగాణ డిస్కంలకు రాష్ట్ర పభుత్వ శాఖలు వేల కోట్ల రూపాయలను బకాయిలు పడ్డాయి. సామాన్య ప్రజల నుండి ముక్కుపిండి బిల్లులు వసూలు చేసే విద్యుత్ పంపిణీ సంస్థలు వివిధ ప్రభుత్వ విభాగాలు వివిధ ప్రభుత్వ శాఖలు కోట్ల రూపాయల మేర బకాయిలు ఉన్నా వాటిని వసూలు చేసేందుకు ముందుకు రావడం లేదు. డిస్కంల నుండి పెద్ద మొత్తంలో కరెంటు వాడుకుని బిల్లులు కట్టకపోవడంతో దాదాపు 25 వేల కోట్ల రూపాయలకు పైగా అవి మొండి బకాయిలుగా పేరుకుపోయినట్లు విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో కేవలం నీటిపారుదల, పంచాయితీరాజ్, మున్సిపల్, వాటర్ బోర్డు విభాగాలు 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి డిస్కంలకు ఏకంగా సుమారు 17 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పడ్డాయి. ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు, తాగు నీటి పథకాలకు సంబంధించి కరెంట్ బిల్లును సకాలంలో డిస్కంలకు చెల్లించడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ విభాగాలు పెద్ద ఎత్తున తెలంగాణ డిస్కంలకు బకాయిలు పడ్డాయి.

## ప్రజాప్రస్థాన యాత్రలో షర్మిల అరెస్టు.. హైదరాబాద్‌కు తరలింపు

**ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:** ప్రజాప్రస్థానం పాదయాత్ర ఉద్రిక్తంగా మారడంతో వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేశారు. గత రెండు రోజుల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం మీద నర్సంపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అద్యక్షురాలు షర్మిల ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యేపై ఘాటైన వాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సొంత మండలమైన నల్లబెల్లి మండలంలో చేసిన వాఖ్యలు నల్లబెల్లి మండలంలో దళిత ముఖ్య మంత్రి నుంచి దళితబందు వరకు కేసిఆర్ ఇచ్చిన హామీలన్ని మోసాలేనని షర్మిల మండిపడ్డారు. ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా శనివారం ఆమె ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి, నర్సంపేట, చెన్నారావుపేట మండలాల్లో పర్యటించిన ఆమె ఓట్ల కోసమే కేసిఆర్ వస్తారని కేసిఆర్ ఎనిమిదేళ్ల పాలనలో 8వేల మంది రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆమె ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ నాయకులందరు ఎమ్మెల్యే, మంత్రులు అవినీతికి మారుపేరుగా మారారని ఆమె ఆరోపించారు. అభివృద్ధిలో పెద్దిది చిన్న బుద్ధి, కాని భూ దందాలో పెద్ద బుద్ధి అని విమర్శించారు. గత కాలంలో రాళ్లవానతో 20వేల ఎకరాలతో పంట నష్టం జరిగితే ఒక్క రైతును కూడా ఆదుకున్న పాపన పోలేదన్నారు. 15 రోజుల్లో నష్టపరిహారం చెల్లిస్తామని గాలిమోటర్లలో వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు నేటి వరకు పరిహారం చెల్లించకుండా మొహం చాటేసి ఓట్లు అడగడానికి ఏమాత్రమైన చిత్తశుద్ధి ఉండాలని ఆమె ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అద్యక్షురాలు షర్మిలను పోలీసుల వలయంలో చుట్టు ముట్టడంతో ఆమె ను ఈడ్చుకు వెళ్లి జీపులో వేసే క్రమంలో పోలీసుల ఒత్తిళ్లు, ఉద్రిక్త వాతా వరణంలో ఆమె పెదవికి గాయమైంది. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అద్యక్షురాలు షర్మిల చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర స్థానిక రాజపల్లి గ్రామం నుండి సోమవారం ఉదయం మొదలైంది. నర్సంపేట పట్టణంలో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై షర్మిల చేసిన అనుచిత వాఖ్యలను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది.



## ఆలీ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన 'మెగాస్టార్' దంపతులు

ప్రముఖ నటుడు, ఎపి ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ పెద్దకుమార్తె ఫాతిమా వివాహ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ దంపతులు ప్రత్యేకంగా ఈ వేడుకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆలా కుటుంబంతో మెగాస్టార్ దంపతులు దిగిన గ్రూప్ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

## కోలీవుడ్‌లో మరో జంట వివాహం

కోలీవుడ్‌లో తాజాగా మరో జంట వివాహం చేసుకుంది.. నటి మంజిమా మోహన్, గౌతమ్ కార్తీక్ తమ ప్రేమబంధాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ క్యూట్ కపుల్ ఇరు కుటుంబాల సమక్షంలో పెళ్లితో ఒకటయ్యారు. మంజిమా తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో తన పెళ్లి ఫొటోలను షేర్‌చేస్తూ అధికారికంగా ప్రకటించారు. సోమవారం ఉదయం చెన్నైలోని ఓప్రైవేటు రిసార్ట్స్‌లో గౌతమ్‌తో తన వివాహం జరిగింది మంజిమా మోహన్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ జంట పెళ్లిఫొటోలు సోషల్‌మీడియాలో క్షణాల్లో వైరల్ అయ్యాయి. వీరి కొత్త ప్రయాణం ఆనందంగా సాగాలని సినీప్రముఖులు, అభిమానులు వీరిని ఆశీర్వదిస్తూ పోస్టులు పెడుతున్నారు.



## 'గుర్తుందా శీతాకాలం' గుర్తుండిపోతుంది

టాలెంటెడ్ వెర్సటైల్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా జంటగా నటించిన చిత్రం 'గుర్తుందా శీతాకాలం'.. కన్నడలో ప్రముఖ దర్శకుడు, నటుడు నాగశేఖర్‌ను తెలుగులోకి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్‌లు నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తు




న్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ, శీతాకాలంతో నాకు ప్రత్యేకమైన పరిచయం లేకపోయినా, ఈ శీతాకాలం మాత్రం నాకు గుర్తుండిపోతుందన్నారు. ఈసినిమాలో హీరో సత్యదేవ్, తమన్నా, మోఘా ఆకాష్, కావ్యశెట్టిలు వాళ్ల పాత్రల్లో పరకాయ ప్రవేశం చేశారన్నారు. పాత్రలు మాత్రమే కన్పిస్తాయన్నారు. సత్యదేవ్ తమన్నా ఇంతకుముందు చాలా చిత్రాల్లో అద్భుతంగా నటించి ఉండొచ్చు.. భవిష్యత్తులో మరిన్ని చిత్రాల్లో అద్భుతంగా నటించవచ్చు.. కానీ వారి కెరీర్‌లో మరియు ప్రేక్షకుల గుండెల్లో మా గుర్తుందా శీతాకాలం మాత్రం గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు ఎం.సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నవీన్‌రెడ్డి, ప్రియదర్శి, దర్శకుడు నాగశేఖర్, హీరో సత్యదేవ్ తదితరులు మాట్లాడారు.

## ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు


### -'మట్టి కుస్తీ' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజ

హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా 'మట్టి కుస్తీ'.. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆర్‌టి టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మించిన ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రవితేజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. దర్శకులు సుధీర్ వర్మ, వంశీ, జ్వాలా గుత్తా తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా రవితేజ మాట్లాడారు.. మట్టి కుస్తీకి పనిచేసిన సాంకేతిక నిపుణులందరికీ థాంక్స్ అన్నారు. ఈసినిమాకు సంగీతం అందించిన జస్టిస్



ప్రభాకరన్, సౌండ్ అంటే తనకు ఇష్టమని తనతో సినిమా కూడ చేయాలని విష్ణుతో చెప్పానన్నారు. అందం, ప్రతిభ కలిపితే ఐశ్వర్యలక్ష్మి అన్నారు. ఈచిత్రంలో ఆమె పాత్రను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారన్నారు. విశాల్, ఐశ్వర్యలక్ష్మి కెమిస్ట్రీ స్టన్నింగ్‌గా ఉంటుందన్నారు. ఇది కేవలం స్పోర్ట్స్ ఫిల్మ్ మాత్రమే కాదని, ఎమోషన్, ఫ్యామిలీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉంటాయన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందని, అందరూ టీం వర్క్‌గా ఎంతో కృషిచేశారన్నారు. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. డిసెంబర్ 2న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. విష్ణు విశాల్ మాట్లాడుతూ, రవితేజగారు నాపై పూర్తి నమ్మకం ఉంచారన్నారు. తెలుగుప్రేక్షకులు మంచి కంటెంట్‌ను ప్రేమిస్తారని, రవితేజగారి వంటి గొప్ప వ్యక్తి సపోర్ట్‌తో మీ ముందుకు వస్తున్నానని అన్నారు. మహిళా ప్రేక్షకులు సినిమాను చాలా ఇష్టపడతారన్నారు. కార్యక్రమంలో ఐశ్వర్యలక్ష్మి, దర్శకుడు చెల్లా అయ్యావు, జ్వాలా గుత్తా, సుధీర్‌వర్మ, వంశీ, అజయ్, కృష్ణచైతన్య, జస్టిస్ ప్రభాకరన్, రిచర్డ్ ఎం.నాధన్, రాకేందుమౌళి మాట్లాడారు.

## 'నేను స్టూడెంట్ సర్' ఫస్ట్‌సింగిల్ డేట్



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ నేను స్టూడెంట్ సర్.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 2గా వస్తున్న ఈచిత్రాన్ని నాంది సతీష్‌వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా యూనిట్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసింది.. ఫస్ట్‌సింగిల్ మాయే మాయే డిసెంబర్1 న విడుదల చేస్తున్నారు.. ఈసంద ర్భంగా విడుదల చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో గణేష్, అవం తిక జోడీ ముచ్చటగా ఉంది.. అలనాటి నటి భాగ్యశ్రీ కూతురు అవంతి క దస్సాని హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రలు పోషిస్తు న్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

## నిజ జీవితంలోనూ గోపీలాగే ఉంటా ..




స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటున్న మూడో చిత్రం 'మసూద'. సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, శుభలేఖ సుధాకర్ సత్య ప్రకాష్ తదితరులు నటించిన ఈచిత్రంలో సాయి కిరణ్‌ను దర్శకుడిగా పరిచయం చేశారు నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా. నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన నేటికీ విజయవం తంగా దూసుకుపోతోంది.. ఈసందర్భంగా హీరో తిరువీర్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. పరేషాన్ సినిమా చేస్తున్న సమయంలో మసూద గురించి తెలిసింది. సినిమాటోగ్రాఫర్ జగదీష్ చీకటి ద్వారా ఈసినిమా గురించి నాకు తెలిసింది.. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌న బ్యానర్‌లో సినిమా ఆఫర్ నీకు వస్తుంది..అని చెప్పాడు.. స్వధర్మ్ బ్యానర్ కాబట్టి కథ కూడ వినకుండా ఓకే చెబుదామని అనుకున్నా., మసూద డైరెక్టర్ నన్ను ఓ సారి కలిశారు. కలిసినంత మాత్రాన నిన్ను సినిమాలో తీసుకుంటానని అనుకోకు. నిర్మాతకు నచ్చితేనే తీసుకుంటాను అని అన్నారు. ఆడిషన్ కోసం ఓ సీన్ చేశాం.. అందులో ఇంగ్లీషు డైలాగ్ చెప్పాల్సి ఉంది.. ఐదారు టేక్స్ తీసుకున్నా.. ఇక సినిమా ఆపర్ రాదని అనుకున్నా. కానీ చివరకు దర్శక, నిర్మాతలకు నచ్చింది. మసూద ఆఫర్ వచ్చింది.. ఒకే రకమైన పాత్రలు చేయటం నాకు బాధగా అన్పించింది.. నాకు ఎక్కువగా విలన్, సైకో పాత్రలే వచ్చాయి.. నాకు చిన్నప్పటి నుంచి చీకటి అంటే భయం. నేను నా జీవింతలోనూ గోపీలాగే ఉంటాను. నాకు ఈ పాత్రను పోషించటం పెద్ద కష్టంగా అన్పించలేదు.. మిగతా సినిమాల్లో చేసిన క్యారెక్టర్లే కష్టంగా అన్పించాయి.. మసూదలో క్లైమాక్స్‌లో చేసిన స్టంట్స్ కాస్త కష్టంగా అన్పించాయి.. నేను చేసిన చిత్రాలన్నీ అవార్డు విన్నింగ్, విమర్శకుల ప్రశంసలు వచ్చేలాగే ఉంటాయి. మసూదలో గోపీపాత్ర వల్ల కామన్ ఆడియెన్స్ వరకు చేరాను.. నన్ను వారు గుర్తుపడుతున్నారు. సోషల్‌మీడియాలో మెసేజ్‌లు పెడుతున్నారు.నెగెటివ్ మాత్రమే కాదు. ఇలాంటి పాత్రలు కూడ పోషించగలడని అంతా నమ్ముతున్నారు. దిల్ రాజు గారికి నా పాత్ర చాలా నచ్చింది.. గోపీ పాత్రతో జనాలు ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. హీరో అనే ట్యాగ్ నాకు ఇష్టం ఉండదు.. ప్రస్తుతం పరేషాన్ సినిమా రిలీజ్‌కు రెడీగా ఉంది.. మోక్షపటం అనే చిత్రం కూడ లైన్‌లో ఉంది.. వైజయంతీ మూవీస్‌లో ఓ వెబ్‌సిరీస్ ఉంది. పారాహుషార్ అనే మరో సినిమా కూడ లైన్‌లోఉంది. అలా మూడు సినిమాలు, ఒక వెబ్‌సిరీస్ ఉన్నాయి. కొత్తగా ఏప్రాజెక్టును అంగీకరించలేదు. కథ నచ్చితేనే సినిమాలు చేద్దామని, కౌంట్ కోసం చేయకూడదని అనుకుంటాను.

## 'హను-మాన్' టీంకు కిషన్‌రెడ్డి అభినందన



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్ ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపం హీరో మూవీ 'హను-మాన్'.. యంగ్ హీరో తేజ సజ్జా టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్ సంచలనం సృష్టించింది.. దేశవ్యాప్తంగా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. టీజర్ 36 మిలియన్ ప్లస్ వ్యూస్ క్రాస్ చేసి, పాన్‌ఇండియా ప్రశంసలు అందుకుంటూ యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లోఉంది.. తాజాగా ఈచిత్రం యూనిట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. టీజర్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్, రాజన దీపక్‌శెట్టి కీలకపాత్రల్లో కన్పించనున్నారురు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్‌జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలోఉంది. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.




## ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'దోస్తాన్'

శ్రీసూర్య మూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, కార్తికేయ, ఇందు ప్రియ, ప్రియ పల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మగారి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా చిత్ర దర్శక,నిర్మాత సూర్యనారాయణ అక్కమ్మగారు మాట్లాడారు. సిద్ స్వరూప్ అందించిన కథ నచ్చటంతో ఈసినిమా చేశానని అన్నారు. తుని, లంబసింగి, తలకోన, వరంగల్, హైదరాబాద్, వైజాగ్,. కాకినాడ పోర్ట్ వంటి ప్రదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాలో ఫైట్స్ రియలిస్టిక్‌గా ఉంటాయన్నారు. అన్ని వర్గాల వారికి నచ్చేలా తెరకెక్కిన ఈసినిమాలో ఫ్యామిలీ ఎమోషన్‌తోపాటు లవ్, ఫ్రెండ్‌షిప్ ఇలా మూడు జోనర్స్ మీద తీసిన సినిమా అన్నారు.



చూసిన వారందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. టీం మొత్తం బాగా సహకరించటంతో సినిమా చాలాబాగా వచ్చిందన్నారు. ఇంతకుముందు హారీష్‌రావు విడుదలచేసిన సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇండస్ట్రీలోపెద్దలందరూ తమకు ఫుల్ సపోర్ట్‌చేశారని తెలిపారు. త్వరలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని డిసెంబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపారు. మా దోస్తాన్ చిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## సూపర్‌స్టార్ ధనుష్ చిత్రం ప్రారంభం


కోలీవుడ్ సూపర్‌స్టార్ ధనుష్ దేశంలోని అత్యుత్తమ నటుల్లో ఒకరు..కెరీర్‌లో బెస్ట్ పేజ్‌ని ఎంజాయ్ చేస్తున్న ఈ నేషనల్ ఆవార్డు విన్నింగ్ యాక్టర్ తన తొలి సినిమాతోనే నేషనల్ అవార్డు గెలుచుకుని, కళాత్మక విలువలతో కమర్షియల్ విజయాలను అందుకుని, సౌత్ బ్రేకింగ్ చిత్రాలను తెరకెక్కించటంలో మాస్టర్ అయిన టాలవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ములతో జత కట్టారు.. ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీఎస్ట్ చిత్రం తెలుగు, తమిళ,



హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరణ జరుపుకుని విడుదల కానుంది.. నారాయణదాస్ కె.నారంగ్ ఆశీస్సులతో , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి.తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి 'ఏషియల్ గ్రూప్ యూనిట్) నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనున్నారు. సోనాలి నారంగ్ సమర్పణలోన ఇంకా టైటిల్ ఖారారు కాని ఈచిత్రం సోమవారం పూజాకార్యక్రామలతో ప్రారంభమైంది.. వివిధ భాషలకు చెందిన ప్రముఖ నటీనటులు, అగ్రశేణి సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేయనున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

## '18 పేజీస్' కోసం పాటపాడిన శింబు

తమిళ స్టార్ హీరో శింబు.. నటుడిగానే కాకుండా మంచి సింగర్‌గా పేరుతెచ్చుకున్నారు. ఆయనకు పాటలు పాడటం కొత్తేమీ కాదు.. ఇదిలా ఉండగా కార్తికేయ చిత్రంతో పాన్‌ఇండియా హీరోగా ఎదిగిన నిఖిల్ ప్రస్తుతం చేస్తున్న 18 పేజీస్ చిత్రం కూడ ఉంది.. ఈచిత్రానికి సుకుమార్ కథను అందించారు.. ఆయనశిష్యుడు సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇటీవల టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన అనే పాట విడుదలైన సంగతి తెలిసిందే.. కాగా తమిళస్టార్ హీరో శింబుతో ఈ చిత్రంలో టైం ఇవ్వు పిల్ల.. అనే పాటను పాడించారు మేకర్స్.. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ పాటను డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే మంచి అంచనాలను నెలకొల్పిన ఈచిత్రాన్ని క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 23న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.



## రైతుల తిరుగుబాటు నేపథ్యంలో 'నాగలి'

1995లో తపస్సు అనే సినిమాలో నటించిన ప్రముఖ దర్శకుడు భరత్ పారేపల్లి మళ్లీ 27 సంవత్సరాల తర్వాత ప్రముఖ పాత్రలో ఒక రైతుగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో దిడ్రీమ్స్ కంపెనీ బ్యానర్‌పై శ్రీమతి పావని





మొక్కరాల సమర్పణలో నాగలి అనే చిత్రాన్ని తెరకెక్కించారు.. ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈ సందర్భంగా దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడారు.. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో నూతన నటీనటులతో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. నూతన కథానాయకుడు సుదీప్ మొక్కరాల నిడదవోలు, కథానాయకి అనుస్మతి సర్కార్ ముంబాయి, హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నాఉలగు పాటలు ఎంఎల్ రాజా సంగీత సమర్పణలో జరిగాయి.. రైతుల ఆత్మహత్యలు, వాళ్ల కథలు,, వెతలు కలయబోసిన 1857 , 58 మధ్య జరిగిన సిపాయిల తిరుగుబాటును తలపించేలా ఇపుడు రైతుల తిరుగుబాటు ముఖ్య నేపథ్యంలో ఈసినిమా చేశామన్నారు. ఇందులో చాలెంజింగ్ పాత్రలో నటిస్తూ నిర్మించారు.. రాజమండ్రి పరిసన ప్రాంతాల్లో నెలరోజులు నిర్వరామంగా షూటింగ్ పూర్తిచేసుకుని ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. జనవరిలో ఆడియో విడుదల చేసి ఫిబ్రవరిలో సినిమా రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## బోయపాటి శ్రీను అసోసియేట్ సుబ్బు కొత్త చిత్రం

నూతన దర్శకులు మంచి కాన్సెప్ట్‌తో వచ్చి వండర్స్ క్రియేట్ చేస్తున్నారు.. అదే కోవలోకి నూతన దర్శకుడు సుబ్బు ఒక సరికొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. స్టార్ డైరెక్టర్ బోయపాటి శ్రీను వద్ద పలు సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన సుబ్బు కొత్త హీరో శ్రీకాంత్ కవుటూరితో సినిమా చేయబో తున్నారు. త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఏఎన్‌రెడ్డి ఈసినిమాను నిర్మించ బోతున్నారు. శ్రీకాంత్ కవుటూరి లుక్, బాడీ లాంగ్వేజ్ ఈ కథకు కరెక్ట్‌గా సెట్ అవుతుందని దర్శకుడు సుబ్బు ఈమూవీకి ఆయన్ని సెలక్ట్‌చేసుకున్నారు. ప్రీపొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈసినిమా త్వరలో సెట్స్‌మీదకు వెల్లనుంది.. స్టైలిష్ లవ్, అండ్ యాక్షన్ మూవీగా తెరకెక్కబోతున్న ఈసినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో యూనిట్ ప్రకటించనుంది.. టైటిల్ ఫస్ట్‌ఉలక్ కూడ త్వరలోనే విడుదల చేయనున్నారు.





# శిరోజాలకు సహజ వర్ణాలు..



పార్లర్‌లో జుట్టుకు రకరకాల కలర్స్ వేసుకొన్నప్పుడు తాత్కాలిక మెరుపు కనిపిస్తుంది. క్రమేపీ శిరోజాలు పొడారి పేలవంగా మారతాయి. రసాయన రంగుల ప్రభావంతో జుట్టు నిర్జీవమై సహజత్వాన్ని కోల్పోతుంది. సహజ సిద్ధంగా వంటింటి పదార్థాలతో శిరోజాలకు వర్ణాలను అద్దొచ్చు.

**బర్గండీ ...** బీట్‌రూట్ తురుము నుంచి తీసే రసం లేదా ఈ దుంపను చిన్నచిన్నగా పలచని చక్రాల్లా కోసి ఎండలో వారం రోజులు ఆరనిచ్చి మిక్సీలో చేసిన మెత్తని పొడిని ఒకటిన్నర చెంచా తీసుకోవాలి. ఇందులో నాలుగు చెంచాల గోరింటాకు పొడి, చెంచా కుంకుడుకాయ పొడి. సరిపడేంత టీ డికాక్షన్, గుడ్డు తెల్లసొన వేసి బాగా కలిపి రెండు గంటలు నాననివ్వాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి షవర్ క్యాప్ ధరించాలి. గంటన్నర ఆరనిచ్చి షాంపును వినియోగించకుండా గోరువెచ్చని నీటితో కడిగేయాలి. మరుసటి రోజు షాంపూతో స్నానం చేస్తే చాలు. ఇలా నెలలో నాలుగైదుసార్లు చేస్తే శిరోజాలు ఎక్కువకాలం బర్గండీ వర్ణంలో మెరుస్తూ, మెత్తని మృదువైన పట్టుకుచ్చులా కనిపిస్తాయి. అలాగే రెండు బీట్‌రూట్ దుంపల తురుమును మిక్సీలో వేసి వడకట్టి రసం తీసి, 4 చెంచాల తేనె, 5 చెంచాల గోరింటాకు పొడి కలిపి రెండు గంటలు నాననివ్వాలి. దీన్ని శిరోజాలకు పట్టించి రెండు గంటలు ఆరనిచ్చి, షాంపూతో తలస్నానం చేసి కండిషనర్ అప్లై చేయాలి. వారానికి కనీసం రెండుసార్లు ఈ ప్యాక్ వేస్తే శిరోజాలకు సహజమైన బర్గండీ వర్ణాన్నివ్వడమే కాదు మృదువుగా మారుస్తుంది. జుట్టు ఒత్తుగా అవుతుంది. ఇందులోని పొటాషియం శిరోజాలను రాలకుండా సంరక్షిస్తుంది.

**కాఫీపొడితో..** జుట్టు మెరూన్ వర్ణంతో ప్రత్యేకంగా మెరుస్తూ ఒత్తుగా కనిపించాలనుకునే వారు. డై అలవాటు ఉన్నవారు కాఫీ పొడి ప్యాక్‌తో మంచి ఫలితాన్ని పొందొచ్చు. నాలుగు చెంచాల డికాక్షన్ కాఫీపొడికి కప్పు నీటిని కలిపి అయిదు నిమిషాలు మరిగించి చల్లార్చి వడకట్టాలి. ఇందులో రెండు చెంచాల బ్లాక్ కోకోవా, చెంచా కాఫీపొడి, నాలుగు చెంచాల గోరింటాకు పొడి, అరచెక్క నిమ్మరసం, రెండు చెంచాల ఆలివ్‌నూనె వేసి బాగా కలిపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్లవరకు రాసి కనీసం 3 గంటలు ఆరనిచ్చి షాంపూతో స్నానం చేయాలి. ఇలా వారానికొకసారి చేస్తే డైతో పని ఉండదు. ❑

# చనుబాలతో చిన్నారులకు ప్రాణదాత..

బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే దాకా తల్లిపాలే అన్నపానీయాలు. అయితే కొంతమంది పసి పిల్లలకు ఇవి అందక బాలారిష్టాల బారిన పడుతుంటారు. ఇందుకు కారణం.. వారి తల్లుల్లో పాల ఉత్పత్తి సరిపడినంతగా లేకపోవడమే! కానీ కొంతమంది తల్లుల్లో అవసరానికి మించి పాలు ఉత్పత్తవతుంటాయి. 'హైపర్ ల్యాక్టేషన్'గా పిలిచే ఈ అధిక పాల ఉత్పత్తే తనకు రెండు రికార్డులు సంపాదించి పెట్టిందంటోంది కోయంబత్తూరుకు చెందిన సింధు మోనిక. ఏడాదిన్నర పాపకు తల్లైన ఆమె. తన చిన్నారికి పాలిస్తూనే.. అదనంగా ఉత్పత్తయ్యే పాలను తీసి దగ్గర్లోని స్వచ్ఛంద సంస్థ సహాయంతో వందలాది మంది చిన్నారులకు అందించింది. అలా ఏడు నెలల్లో 42 లీటర్ల పాలను దానం చేసి.. అత్యధికంగా చనుబాలు దానం చేసిన మహిళగా.. 'ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డు', ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు'ల్ని సొంతం చేసుకుంది. వీటికి సంబంధించిన ఫొటోల్ని ఆ ఎన్జీవో ఇటీవలే సోషల్ మీడియాలో పంచుకోగా.. ప్రస్తుతం అవి వైరలవుతున్నాయి. రక్తదానం, అవయవదానం ఎలాగైతే ఓ ప్రాణాన్ని నిలబెడుతుందో.. తల్లిపాలు కూడా పసిబిడ్డను ప్రాణసంకటం నుంచి బయటపడేస్తాయంటోన్న మోనిక స్ఫూర్తిదాయక కథనమిది !




తమిళనాడులోని కోయంబత్తురులో ఉండే సింధు మోనిక.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్. పెళ్లయ్యాక గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తోన్న ఆమెకు ప్రస్తుతం 18 నెలల వెంబా అనే పాప ఉంది. మోనిక భర్త మహేశ్వరన్.. స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇంట్లో తన చిన్నారి పాలన చూసుకునే ఆమెకు సమాజ సేవ చేయడమన్నా మక్కువే! అయితే చనుబాల ద్వారా తనకు ఈ అవకాశం దొరికిందంటోంది మోనిక.

**అది తెలియక మొక్కలకు పోసేదాన్ని ...** 'పాప పుట్టినప్పట్నుంచీ నాలో చనుబాల ఉత్పత్తి ఎక్కువగానే ఉంది. మొదట్లో పాప తాగగా మిగిలిన పాలను తీసి మొక్కలకు పోసేదాన్ని. కానీ తర్వాత ఈ పాలను దానం చేయచ్చన్న విషయం తెలిసింది. ఇక అప్పట్నుంచి చనుబాలను వృథా చేయకూడదని నిర్ణయించుకున్నా. నా బిడ్డ వంద రోజులకు చేరుకున్నప్పట్నుంచి చనుబాలు దాని చేయడం మొదలు పెట్టా. పాప కడుపు నిండా పాలు తాగాక.. అదనంగా ఉత్పత్తయ్యే పాలను బ్రెస్ట్ పంప్ సహాయంతో సేకరించేదాన్ని. వీటిని దగ్గర్లోని 'అమృతం' అనే తల్లిపాల బ్యాంకును/స్వచ్ఛంద సంస్థకు అందించేదాన్ని. వాళ్లు ఈ పాలతో ఇక్కడి ప్రభుత్వాసు పత్రిలోని ఎన్ఐసియులో చికిత్స పొందుతోన్న చిన్నారుల కడుపు నింపేవారు



అలాగతేడాది జులై నుంచి ఈ ఏడాది ఏప్రిల్ దాకా.. సుమారు 42 లీటర్లకు పైగా చనుబాల అందించాను. ఈ పాలతో దాదాపు 1400 మందికి పైగా పిల్లల కడుపు నింపగలిగాను..' అంటూ గర్వంగా చెబుతోంది మోనిక.

**రెండు రికార్డులు !....** బిడ్డ ఆకలి తల్లికే తెలుస్తుందన్నట్లుగా.. లీటర్ల కొద్దీ చనుబాలు దానం చేస్తూ ఎంతోమంది అమ్మలకు ఆదర్శంగా నిలుస్తోంది మోనిక. ఈ క్రమంలోనే ఏడు నెలల్లో 42 లీటర్ల పాలు దానం చేసి. ఎక్కువ మొత్తంలో తల్లిపాలు దానం చేసిన మహిళగా.. 'ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్', 'ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు'ల్లో చోటు సంపాదించిందామె. నిజానికి ఈ ఏడాది జులైలోనే ఈ ఘనతను సొంతం చేసుకున్నప్పటికీ.. దీనికి సంబంధించిన ఫొటోల్ని 'అమృతం' స్వచ్ఛంద సంస్థ ఇటీవలే సోషల్ మీడియాలో పంచుకోవడంతో మోనిక సేవాదృక్పథం గురించి దేశవ్యాప్తంగా తెలిసింది. అయితే అంతటితో ఆగకుండా.. నేటికీ చనుబాలు దానం చేస్తూనే ఉంది మోనిక. ఈ క్రమంలోనే ఇటీవలే 50 లీటర్ల మార్కెన్ను కూడా దాటేసింది. ❑

# పిల్లలకు నచ్చేలా ..



ఒకప్పుడు హోటల్‌కి వెళ్తేనే బయటి తిండి. అదీ పెద్దలతో కలిసి వెళ్తేనే కుదిరేది. కానీ ఇప్పుడో స్కూలు పిల్లలు కూడా ఫుడ్ ఆర్డర్ పెట్టేస్తున్నారు. ఇలా అరుదుగా అయితే పరవాలేదు కానీ తరచుగా తింటే మాత్రం డబ్బుకు రెక్కలొచ్చేస్తాయి. అంతకంటే ముఖ్యంగా ఆరోగ్యం అడుగంటిపోతుంది. ఇంతా చేస్తే అవేమైనా అద్భుతమైన రుచులా అంటే కాదు. మనకు అంతకంటే నోరూరించే వంటకాలెన్నో ఉన్నాయి. పైగా అవి శరీరానికి హాని చేయవు. అయినా వాటికోసం వెంపర్లాట ఎందుకు? ఇకపై పిల్లల నాడి గ్రహించి ఇలా చేసి చూడండి.

- నీళ్లు కలపని చిక్కటి దోశల పిండిలో ఉల్లి, మిర్చి ముక్కలు, కాస్త అల్లం ముద్ద వేసి సన్నసెగలో ఊతప్పమ్ వేసి ముక్కలుగా కోయండి. టొమేటో, ఉల్లి, స్ప్రింగ్ ఆనియన్, క్యాప్సికం, కొత్తిమీర లాంటివి సన్నగా తరిగి పైన పేర్చండి. టొమేటోసాస్, చిల్లీసాస్‌లు కొద్దిగా వేసి ఇచ్చారంటే క్షణాల్లో తినేయడమే కాదు పిజ్జా దీనిముందు బలాదూర్ అనేస్తారు చిచ్చరపిడుగులు.
- జపాన్ వాళ్ల రైస్‌బాల్స్ అంటే పిల్లలకు నోట్లో నీళ్లూరుతాయి. వీటిల్లో ఒకరకంలో అన్నాన్ని ఉండలుగా చేసి నువ్వులూ గట్రా అద్ది అలాగే తినేస్తే ఇంకో రకంలో వేయించి క్రిస్పీగా చేస్తారు. మొదటిది నువ్వులన్నం, జీరా రైస్ తరహాదే, రెండోది కచోరీని తలపిస్తుంది. ఇలాంటివీ, ఇంతకంటే రుచికరమైనవీ అనేకమున్నా మనం గార్నిష్ జోలికి వెళ్లం. కానీ చిన్నారులు దానికే ముచ్చట పడుతున్నారని అర్థమైంది కనుక ఆకర్షణీయమైన రంగులతో అలంకరిస్తే పోలా!
- మనలో చాలామంది కేక్ ఇంట్లోనే తయారు చేస్తుంటాం కదూ! కానీ సిసింద్రీలకి బేకరీల్లో కొన్న కేకులే నచ్చుతాయి. అందుకు ముఖ్య కారణం అలంకరణే. అందుకే రుచిగా ఉన్నా సరే ప్లెయిన్‌గా వదిలేయకుండా చెర్రీస్, డ్రైఫ్రూట్స్ లాంటివి అందంగా అమరిస్తే ఆహా అంటూ తింటారు.
- చిరుతిళ్లు చేసేంత సమయం లేనప్పుడు పండ్లు తీసుకోండి. ఒకే రకం కాకుండా ద్రాక్ష, యాపిల్, కివీ, చెర్రీస్, అరటిపండు, నల్ల ద్రాక్ష, బొప్పాయి. ఇలా ప్లేటులో సర్ది ఇస్తే రంగురంగుల్లో అలరిస్తూ నచ్చేస్తాయి. వీలైతే వాటిని కూడా పొడవైన ముక్కలు, చతురస్రం, త్రిభుజం.. అలా వివిధ ఆకృతుల్లో కోసిపెడితే వహ్వా అనేస్తారు. ❑

**చెలి చిట్కా**




ఇల్లు తుడిచే నీటిలో కొంచెం వెనిగర్ వేస్తే జిడ్డు నేల తెలిగ్గా శుభ్రమవుతుంది.



**ఆధ్యాత్మికం**

# సుబ్రమ్మాణ్య షష్ఠి



**పరమేశ్వరుడి తనయుడైన** కుమారస్వామినే స్కందుడని, కార్తికేయుడని, సుబ్రహ్మణ్యేశ్వరుడని, తెలుగు నాట సుబ్బరాయుడని వ్యవహరిస్తారు. మార్గశిర శుక్ల షష్ఠినాడు కుమారస్వామి తారకాసురుని సంహరించి తారకాధిపతిలా ప్రకాశించాడని, ఈ తిథి అతడికి ప్రియమైనదని భవిష్యోత్తరం చెబుతోంది. కుమారస్వామి జన్మించిన షష్ఠి గనుక దీన్ని సుబ్రహ్మణ్య షష్ఠిగా వ్యవహరిస్తారని వ్రత చూడామణి పేర్కొంటోంది. కార్తికేయుడు దేవసేనాధిపత్యం పొందిన తిథిగానూ కొన్ని పురాణాలు చెబుతున్నాయి. కుమారస్వామి జననం గురించి పురాణాలు భిన్న గాథలు పేర్కొంటున్నాయి. శివపార్వతులు మన్మథ క్రీడలో ఉండగా తనను మించిన ప్రభావ వంతుడు ఉదయిస్తాడని ఇంద్రుడు భయపడి వారికి అంతరాయ కలిగించడానిక అగ్నిని నియమిస్తాడు. అగ్నిని చూసిన శివుడు పార్వతికి దూరం కాగా భూమిపై పడనున్న శివతేజాన్ని అగ్ని గ్రహించి దాన్ని భరించలేక గంగలో వదిలాడు. గంగ దాన్ని తన తీరంలోని రెల్లుపొదల్లో జారవిడిచింది. ఆ శరవనంలో జన్మించడం వల్ల శరవణుడయ్యాడు. కృత్తికలుగా పిలిచే అరుగురు ముని కన్యలు ఆ శిశువును తీసుకొనిపోయి బదరికావనం చేర్చారు కృత్తికలు పెంచినవారు కనుక కార్తికేయుడ య్యాడు. బ్రహ్మ మానవ పుత్రుల్లో సనత్కుమారుడు ఒకడు. ఆయన సంపూర్ణ వైరాగ్యమూర్తి. తన తపస్సు తప్ప ప్రపంచం, సుఖదుఃఖాలను గురించిన చింత లేనివాడు. అటువంటివాడికి ఒకనాడు ఒక కల వచ్చింది. కలలో తాను దేవసేనాధిపత్యం వహించి రాక్షసులతో యుద్ధం చేస్తున్న దృశ్యం కనిపించింది. వెంటనే బ్రహ్మ వద్దకు వెళ్ళి ఇహలోకమే వద్దనుకునే నాకు ఈ కల ఏమిటని అడిగాడు. బ్రహ్మ దివ్యదృష్టితో పరిశీలించి 'అది అలా జరగ బోతోంది కాబట్టి కలగా వచ్చింది. కానీ, ఇది రాబోయే జన్మలోనిది' అని చెప్పాడు. ఇది శివ పార్వతులకు తెలిసింది. సనత్కుమారుడంతటి వాడికి మరో జన్మ ఉంటే అతడు తమకే సంతానమైతే బాగుంటుందని వారికి అభిప్రాయం కలిగింది. సనత్కుమారుడు తపస్సు చేసుకుంటున్న ప్రదేశానికి శివుడు వెళ్లాడు. తపోనిమగ్నుడైన సనత్కుమారడు శివుణ్ని పట్టించుకోలేదు. కోపించిన శివుడు 'లయకర్తనైన నేనే స్వయంగా వచ్చినా పలకరించవా' అని గద్దించాడు. 'శపించగలను జాగ్రత్త' అని హెచ్చరించాడు. కళ్లు తెరచిన సనత్కుమారుడు 'శాప ఫలితం నా దేహానికే గాని ఆత్మక కాదు గదా' అన్నాడు శపిస్తానన్నా భయపడని వైరాగ్యమూర్తిని చూసి ఆశ్చర్యపోయిన శివుడు సనత్కుమారుడితో ఆదరంగా 'నీకు వరం ఇస్తాను.. కోరుకో' అన్నాడు. దానికి అతడు 'ప్రపంచం మీద ఏ ఆశా లేని నాకు వరం దేనికి? కావలిస్తే నీకే వరమిస్తాను కోరుకో' అన్నాడు. వచ్చి అవకాశం జారవిడువరాదని భావించిన శివుడు 'స్వామీ! నీవంటి వైరాగ్య సంపన్నుడు నాకు పుత్రుడిగా జన్మించా'లని కోరుకొన్నాడు. ఆయన అంగీకరించాడు. ఇది విన్న పార్వతి పురుషుడివైన నువ్వు 'నాకు పుత్రుడిగా' అన్నావు కదా. పురుషుడికి గర్భధారణ ఎలా? మళ్లీ వెళ్లి 'మాకు పుత్రుడు'గా అడగమంది కానీ తపోనిష్ఠలో ఉన్న సనత్కుమారుడి నుంచి వెలువడి వేగంగా వెళ్లి శరవనంలో పడింది. ఆ నిప్పు ముద్ద ఒక కుమారుడి రూపం ధరించగా కృత్తికా స్త్రీలు ఆరుగురు తమ స్తన్యంతో పోషించారు. అందుకే 'షణ్ముఖు'డయ్యాడు.

# మెరిసే ముఖ సౌందర్యం

**ఆభరణాలు, అలంకరణ.. ఎంతున్నా.. మోము బంగారంలా మెరిస్తేనే.. అందం సహజమనిపిస్తుంది. ఇంట్లో సహజ పదార్థాలతోనే గోల్డ్ ఫేషియల్ చేసుకుని మెరిసిపోవచ్చు అంటున్నారు నిపుణులు.**

ముఖాన్ని ముందుగా శుభ్రం చేసుకోవాలి. లేదంటే చర్మ రంధ్రాల్లోని మురికితో నూనెలు , బాక్టీరియా వంటివి కలిసి మొటిమలు, మచ్చలకు కారణమవుతాయి. మృదువైన క్లెన్సర్‌తో శుభ్రం చేసి, 5-10 నిమిషాలు ముఖానికి ఆవిరిపట్టాలి. దాంతో చర్మ రంధ్రాలు తెలరుచుకొని వ్యర్థాలు, అదనపు నూనె వంటి మలినాలన్నీ బయటకొచ్చి, రక్తప్రసరణ బాగా జరుగుతుంది. చర్మానికి మృదుత్వాన్నిచ్చే కొల్లాజెన్‌కు ఈ ఆవిరి తోడ్పడుతుంది. మృదువైన స్పాంజ్.ఇ లేదా దూది ఉండతో ముఖాన్ని తుడిచి శుభ్రం చేయాలి. చెంచా చొప్పున గులాబీనీరు, పాలను కలిపిన మిశ్రమంలో దూది ఉండను ముంచి ముఖానికి, మెడకు రాసి ఆరనిచ్చి కడిగితే చాలా. ఇది గోల్డ్ క్లెన్సర్‌గా మారి ముఖచార్మన్ని పూర్తి శుభ్రం చేస్తుంది.

**గోల్డ్ స్క్రబ్..** చర్మకణాలు ఉత్తేజితమవడానికి, మృతకణాలను తొలగించడానికి గోల్డ్ స్క్రబ్బింగ్ చేయాలి. చెంచా చొప్పున చక్కెర, తేనె, నాలుగైదు చుక్కల నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని ముఖమంతా రాసి 10 నిమిషాలు మృదువుగా రుద్ది కడగాలి. దీనివల్ల రక్తప్రసరణ బాగా జరిగి చర్మం మెరుస్తుంది. మెత్తని వస్త్రంతో తుడిచి, ముఖాన్నంతా మునివేళ్లతో పది నిమిషాలు మర్దనా చేస్తే, రక్తప్రసరణ వేగంగా జరిగి చర్మంపై ఒత్తిడి తగ్గుతుంది. రెండు చెంచాల కొబ్బరినూనెలో చెంచా షియా బటర్ వేసి బాగా కలిపి ముఖమంతా వలయాకారంలో మర్దనా చేస్తున్నట్లు మృదువుగా పావుగంట సేపు రాయాలి. ఇది గోల్డ్‌క్రీం మసాజ్‌లా మారి చర్మాన్ని మెరిపిస్తుంది.



**ఫేషియల్...** రెండు చెంచాల కలబంద గుజ్జును ముఖానికంతా రాసి అయిదునిమిషాలు మర్దనా చేయాలి. ఇది మాయిశ్చరైజర్‌లా మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలు, గీతలు, సూర్యరశ్మివల్ల వచ్చే మచ్చలు, పిగ్మంటేషన్ వంటివన్నీ తగ్గిస్తుంది. చివరిగా గోల్డ్ ఫేషియల్‌గా చెంచా శనగపిండి, పావు చెంచా పసుపు, చెంచా చొప్పున పెరుగు, గంధంపొడి ఒక గిన్నెలో వేసికలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు రాసి అరగంట అరనిచ్చి చన్నీళ్లతో కడిగితే చాలు. ముఖం బంగారుకాంతు లీనతుంది. ❑

# మరోసారి అలా జరగకుండా చూసుకోండి..

**ఆఫీసులో చాలా పని అని చెప్పి స్నేహి తులతో గడిపేయడం, ఐదునిమిషాల్లో వచ్చేస్తున్నా అంటూ గంటల కొద్దీ ఎదురు చూసేలా చేయడం.. శ్రీవారు మనతో చెప్పే అబద్ధాలు ఒకటా, రెండా! ఆ క్షణం కోపమొచ్చినా త్వరగానే క్షమించేస్తాం. అదే మన మనసుకు గాయం చేసేదైతే?**

- మన కళ్లే మనల్ని మోసం చేస్తాయి. పాత మాటే! కానీ ఇందులో నిజం లేకపోలేదు. ఒకరు చెప్పిన దాంట్లోనూ నిజం ఉండకపోవచ్చు. మీలో మీరు కుంగిపోకుండా నేరుగా తనతోనే మాట్లాడండి. భావోద్వేగాలకు లోనుకాకుండా ప్రశాంతంగా చర్చించండి. దాన్నిబట్టి నిర్ణయం తీసుకోండి.
- ఆయన ప్రవర్తన మీకు బాధ కలిగించిందే. అయితే, కొన్నిసార్లు తెలియకుండానూ తప్పు జరగొచ్చు. క్షమాపణ చెప్పారనుకోండి. దానిలో నిజాయితీ కనిపిస్తే క్షమించేయండి. మరోసారి అలా జరగకుండా చూసుకుంటానన్న హామీ తీసుకోండి. దాన్ని అంతటితో వదిలేయాలి. ప్రతి చిన్న విభేదానికీ అదే ప్రస్తావన తేవొద్దు. అది మీ అనుబంధానికి అంత మంచిది కాదు.
- ప్రేమతోపాటు సురక్షితమైన భావన ఉంటేనే అసలైన బంధం. తప్పించుకు తిరగడం, మిమ్మల్ని అశ్రద్ధ చేయడం లాంటివి కనిపిస్తే.. మీపై శ్రద్ధ లేదనే అర్థం. ఇలాంటివి తరచూ జరుగుతోంటే ఆ బంధం నుంచి బయటకు రావడమే మేలు.
- ఎంత ప్రయత్నించినా కొన్ని అబద్ధాలు మనల్ని దాటి పోలేవు. చాలాసార్లు చూసీ చూడకుండా ఉంటాం. అదే చేయొద్దు. మీరు కనిపెట్టలేదనుకొని కొనసాగించే ప్రమాదం ఉంది. పైగా ఆ కోపం.. ఒత్తిడి, మానసిక అలసటకీ దారితీయొచ్చు. గుర్తించినట్లుగా చెబుతూనే, క్షమించేయండి. ఇక అప్పట్నుంచి అబద్ధం చెప్పిన ప్రతిసారీ మీరెక్కడ కనిపెట్టేశారోనన్న ఒత్తిడి వాళ్లపై ఉంటుంది. ఇవన్నీ చిన్నవే! మార్చుకోవడమూ సులువే. మోసం విషయంలో మాత్రం 'మరో అవకాశం' సూత్రం పనికి రాదు. క్షమించేయండి ఫర్లేదు. కలిసి నడిచే ఆలోచన మాత్రం వద్దు. ❑



# పదార్థాలు పొంగిపోకుండా..

అన్నం, పాలు తరచూ గిన్నెలోంచి స్టౌ మీదకు పొంగిపోతుంటాయి. అలా జరగకుండా ఉండడానికి ఈ స్పిల్ స్టాపర్ ఉపయోగపడుతుంది. గుండ్రటి ఆకారంలో ఉండి, పువ్వులా విచ్చుకునే ఈ సిలికాన్ స్పిల్ స్టాపర్ గిన్నెలోంచి అన్నం, పాలు వంటివి పొంగకుండా కాపాడుతుంది. అంతేకాదు ఆ ఆవిరికి కూరగాయ ముక్కలను కూడా ఉడికిస్తుంది. అలాగే గిన్నెలోని పదార్థాం పొంగకుండా మూతను కొద్దిగా తెరిచి ఉంచడానికి యాంటీ ఓవర్ ఫ్లో గ్యాడ్జెట్ ఉపయోగపడుతుంది. వివిధ ఆకృతులలో లభించే ఈ గ్యాడ్జెట్ సిలికాన్‌తో తయారవుతుంది. ఆన్‌లైన్‌లో ఇవి అందుబాటులో ఉన్నాయి. ❑





## భారత ఒలింపిక్స్ అసోసియేషన్
# తొలిమహిళా అధ్యక్షురాలిగా పిటిఉష!



**న్యూఢిల్లీ:** పరుగులరాణి పిటి ఉషకు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలుచేపడుతున్నారు. 95 ఏళ్ల ఐఒఎ చరిత్రలో ఓమహిళ అధ్యక్షపదవిని చేపట్టడం ఇదే తొలిసారి. జాతీయ ఒలింపిక్ సంఘం హెడ్‌గా వ్యవహరిస్తున్న తొలి ఒలింపియన్ అంతర్జాతీయ పతకాలుసాధించిన క్రీడాకారిణిగాను ఉష రికార్డు సృష్టించారు. ఐఒఎ అధ్యక్షపదవికి వచ్చేనెల 10న ఎన్నికలు జరగనుండగా 58 ఏళ్ల ఉషమాత్రమే నామినేషన్ దాఖలుచేసారు. శుక్ర శనివారాల్లో అధ్యక్షపదవి కోసం ఎవరూ నామినేషన్ దాఖలుచేయలేదని రిటర్నింగ్ అధికారి ఉమేష్‌సిన్హా తెలిపారు. ఆఫీస్ బేరర్ల పోస్టులకోసం 24 నామినేషన్లు వచ్చాయి. దీనితో ఉషనే ఏకగ్రీవంగా ఎన్నిక అవుతున్నారు. మేరీకోమ్ నేతృత్వంలోని ఐఒఎ అథ్లెటిక్స్ కమిషన్ ఎంపికచేసిన ఎనిమిది మంది స్పోర్ట్స్ పర్సన్స్ ఆఫ్ ఔట్‌స్టాండింగ్‌మెరిట్‌లో ఉష ఒకరు.

లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో సెకన్లో వందోవంతు తేడాతో కాంస్యపతకం గెలిచే ఛాన్స్‌మిస్ అయిన ఉష ఐఒయ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గోల్డెన్ గర్ల్ పిటి ఉషకు అభినందనలు, ప్రఖ్యాత ఐఒఎ ఆఫీస్‌బేరర్లుగా ఎన్నికవుతున్న దేశక్రీడా హీరోలకు అభినందనలు, దేశం వాళ్లనుచూసి గర్విస్తోంది అని క్రీడా న్యాయ శాఖమంత్రి కిరణ్‌రిజిజు ట్వీట్‌చేసారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా ఫాన్స్ పిలిచే ఉషను ఈ ఏడాది జులైలో బిజెపిరాజ్యసభకు నామినేట్‌చేసింది. 2000వ సంవత్సరంలో ఆమె అథ్లెటిక్స్‌నుంచి రిటైర్ అయ్యారు. ఆసియా క్రీడల్లో 11 పతకాలు సాధించిన ఉష, 1986లో సియోల్‌లో జరిగిన ఆసియా క్రీడల్లోనే నాలుగుపతకాలు సాధించారు. 1983నుంచి 1998 వరకూ ఆసియన్ ఛాంపియన్‌షిప్‌లో 14 స్వర్ణాలుసహా 23 పతకాలను ఉష గెలుచుకున్నారు.

ఉష పూర్తిపేరు పిల్లవుల్లకాండి తెక్కేప్రరంబిల్ ఉష. కేరళలోని కోజికోడ్‌సమీపంలో కుట్టాలిలో 1964 జూన్ 24న ఉషజన్మించింది. 1977లో ఒఎం నంబియార్ అనే స్పోర్ట్స్‌కోచ్ ఉషను గుర్తించారు. బక్కపలచగా ఉండి వేగంగా నడిచే ఆమె మంచి స్ప్రింటర్ అవుతుందని భావించిన ఆయన కోచింగ్ ఇవ్వడంప్రారంభించారు. 1982లో ఢిల్లీలోనిర్వహించిన ఏసియన్ గేమ్స్‌లో 100 మీటర్ల 200మీటర్ల విభాగాల్లో ఉష రజత పతకాలుసాధించారు. సిఐఎస్ఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే వి.శ్రీనివాసన్‌ను ఉష 1991లో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడున్నాడు.





# ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు
## ధోనీయే నాకు స్ఫూర్తి: రుతురాజ్ గైక్వాడ్

**కాన్పూర్:** 'లిస్ట్:ఎ' క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు బాదిన తొలి బ్యాటర్‌గా రుతురాజ్‌గైక్వాడ్ రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలోభాగంగా ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈమహారాష్ట్ర బ్యాటర్ 159 బంతుల్లో 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 109 బంతుల్లో సెంచరీచేసిన రుతురాజ్ 138 బంతుల్లో 150 పరుగులుపూర్తిచేసాడు. 49వ ఓవర్‌కు ముందు 147 బంతుల్లో 165 పరుగులతో నిలిచిన గైక్వాడ్ అసాధారణ రీతిలో బ్యాటింగ్‌చివరివరకూ 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంటే 40 బంతుల్లో 120 పరుగులు రాబట్టాడు. ఐపిఎల్‌లో సిఎస్కె తరపున ఆడిన రుతురాజ్ ధోనీనుంచి తానెంతో నేర్చుకున్నట్లు చెప్పాడు. జట్టు గెలుస్తున్నప్పుడు అతిగా స్పందించకపోవడం, భావోద్వేగాలనను నియంత్రించుకుని న్యూట్రల్‌గా ఉండటాన్ని చెన్నై సూపర్‌కింగ్ ఆడేసమయంలో ధోనీనుంచే నేర్చుకున్నట్లు తెలిపాడు. ఆకాశ్‌చోప్రా ఛానల్‌లో మాట్లాడిన గైక్వాడ్ జట్టు ఓడినా సరే డ్రెస్సింగ్‌రూమ్‌లో ధోనీ సానుకూల ధృక్పథం నింపేందుకు యత్నించేవాడన్నాడు.

ధోనీ సపోర్టుతో క్లిష్టపరిస్థితుల్లోనూ జట్టు ఏకతాడిపై ఉండేదని, టీమ్ స్పిరిట్‌పెరగడానికి మహీసాయం అమూల్యమని రుతురాజ్ వెల్లడించాడు. మ్యాచ్ ఓడిన తర్వాతప్రతి ఒక్కరూ 15 నిమిషాలపాటు సైలెంట్ అయిపోయేవారు. కానీ మహీభాయ్‌ప్రెజంటేషన్‌నుంచి తిరిగొచ్చాక మమ్మల్ని సౌకర్యవంతంగాఉంచేవాడని, రిలాక్స్ బాయ్స్ ఇలా జరుగుతుందనేవాడని అన్నాడు. గెలిచినా ఓడినా జట్టు స్ఫూర్తి ఒకేలా ఉండేలా ధోనీచూసేవాడన్నాడు. ధోనీ వైఖరి తనను ఎంతో ఇంప్రెస్‌చేసిందని రుతురాజ్ అన్నాడు. ఓటమివస్తే టీమ్‌లోనే రకరకాల గ్రూప్‌లుంటాయి కానీ సిఎస్కెలో కింగ్ ధోనీ అలా జరగనీయలేదన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీ సమావేశాలు కూడా తక్కువసేపే ఉంటాయని, రెండులేదా మూడునిమిషాలు మాత్రమే ఉంటుందని, డిన్నర్‌ప్లాన్ ఉంది కాబట్టి అంతా రెడీ అయి వచ్చేయండి అని ధోనీ మాతో చెప్పేవాడని, సిఎస్కె ప్రతిసారి గెలవడం సాధ్యం కాదని మాకు అర్థం అయ్యేలా చెప్పేవాడన్నాడు.

# బిసిసిఐ మీటింగ్‌కోసం రోహిత్, ద్రవిడ్‌లకు పిలుపు



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌లను బిసిసిఐ ప్రత్యేక సమావేశానికి రావాలనికోరింది. డిసెంబరు ఒకటిన బంగ్లాదేశ్ పర్యటనకు భారత జట్టు బయలుదేరి వెళ్లనుంది. ఈలోపే రోహిత్‌ద్రావిడ్‌తో బోర్డుపెద్దలు మాట్లాడనున్నారు. వారిద్దరితోపాటు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీతోను చర్చలు జరుపుతారు. ముంబయిలో జరిగే సమావేశానికి సెలక్షన్‌కమిటీ బాధ్యతలనుంచి తప్పుకుంటున్న సెలక్టర్లుకూడా హాజరుకానున్నారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టుప్రదర్శనపై ఈ భేటీలో రివ్యూ నిర్వహిస్తారు. టి20లు వన్డేలు, టెస్టులకు వేర్వేరు కెప్టెన్లు, కోచ్‌ల నియామకం అంశంకూడా చర్చకురానుంది. భారత జట్టు టి20 ప్రపంచకప్ ఫైనల్‌చేరలేకపోవడంతో బిసిసిఐ ముందు చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. పొట్టిఫార్మాట్‌లో హార్ధిక్ పాండ్యను కెప్టెన్‌గా నియమించాలని, ఆఫార్మాట్‌లోకోచింగ్ బాధ్యతలను ధోనీకి అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మీటింగ్ జరుగుతుంది. ఎప్పుడో చెప్పలేను. బంగ్లాదేశ్‌కు బయలుదేరి వెళ్లేముందు రోహిత్ రాహుల్‌ను కలుస్తాం. కొన్ని అంశాలు చర్చించాల్సి ఉంది. రివ్యూలాంటిదేం లేదు. వచ్చే వరల్డ్‌కప్‌కోసం ప్లాన్‌చేసుకోవాలి. మనకు ఎలాంటి మార్పులు కావాలో రోహిత్,రాహుల్ ఇద్దరికీ తెలుసు. స్ప్లిట్ కెప్టెన్సీ, కోచ్‌కోసం కోచ్; కెప్టెన్‌తో పాటు సెలక్టర్లతోకలిసి సమావేశం ఏర్పాటుచేసి ఓనిర్ణయానికి వస్తామని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. ఈసారి బిసిసిఐ సమావేశంలో టి20 జట్టుకోసం ప్రత్యేకంగా కోచ్; స్ప్లిట్ కెప్టెన్సీ, టి20ల్లో కెప్టెన్సీనుంచి తప్పుకోవాలని రోహిత్‌ను కోరే ఛాన్స్ లేకపోలేదు.

# జట్టు ఓటమితో బెల్జియంలో ఫాన్స్ అల్లర్లు!



**దోహా:** ప్రపంచకప్‌లో తమజట్టు ఓడిపోయిందని బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఘర్షణలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. ఆజట్టు ఫిఫా వరల్డ్‌కప్‌లో మొరాకో చేతిలో ఓటమి పాలయింది. ఈ ఓటమిని జీర్ణించుకోలేని బెల్జియం అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు దిగారు. ఒక కారు, రెండు ఎలక్ట్రిక్‌బైకులకు నిప్పు పెట్టారు. సాయంత్రం ఏడుగంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. పోలీసు పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఎక్కడా గుంపులు కట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పలువురి నిరసనకారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక జర్నలిస్టుసహా పలువురికి గాయాలయ్యాయి. కర్రలు, ఇతర ఆయుధాలతో వీధుల్లోకి వచ్చిన ప్రజలు వాహనాలకు నిప్పుపెట్టారని అతికష్టం మీద పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని తెలుస్తోంది. ప్రపంచకప్ గ్రూప్ ఎఫ్‌లో భాగంగా బెల్జియం, మొరాకో తలపడ్డాయి. ఈమ్యాచ్‌లో ఎవరూ కూడా మొరాకో విజయం సాధిస్తుందని అనుకోలేదు. అయితే ఈప్రపంచకప్ ఆరంభంలోనే పలు సంచనలనాలు నమోదయిన సంగతి తెలిసిందే. ఇదే విరుసలో మొరాకోకూడా బెల్జియంను 2:0తో ఓడించింది. ఆట మొదటినుంచి మొరాకోజట్టు ఎటాకింగ్ గేమ్ ఆడింది. ఫస్టాఫ్‌లో ఎలాంటి గోల్స్ నమోదుకాలేదు. అయితే సెకండాఫ్‌లో మరింత చెలరేగిన మొరాకోజట్టు దూకుడుపెంచింది. రెండుగోల్స్ సాధించి బెల్జియంను ఆత్మరక్షణలో పడేసింది. ప్రత్యర్థిపై బెల్జియం జట్టు ఒక్కగోల్‌కూడా చెయ్యలేకపోయింది. దీనితో బెల్జియం ఓటమి మూటగట్టుకుంది. ఫిఫా ప్రపంచకప్‌ల చరిత్రలోనే మొరాకోకు ఇది కేవలం మూడో విజయమే కావడం గమనార్హం.

# ఫిఫా టోర్నీనుంచి కెనడా నిష్క్రమణ

**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌నుంచి మరోజట్టు నిష్క్రమించింది. ఆతిథ్యజట్టు ఖతార్ సెనెగల్‌చేతిలో ఓటమి పాలయి ఇంటిదారిపట్టింది. ఇపుడు కెనడా కూడా అదేబాటలో ఉంది. క్రోయేషియాతో జరిగిన మ్యాచ్‌లో తేలిపోయిన కెనడా 4:1 తేడాతో ఓటమిపాలై వరల్డ్‌కప్‌నుంచి ఎలిమినేట్ అయిపోయింది. ఈ మ్యాచ్‌లో కెనడాకు అదిరే ఆరంభం లభించినప్పటికీ ఆధిక్యం కాపాడుకోలేకపోయింది. గత మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 1:0తేడాతో ఓడిన కెనడా జట్టు ఎంతో పట్టుదలతో కనిపించింది. మొరాకోతో మ్యాచ్‌ను డ్రాచేసుకున్న క్రోయేషియాకూడా గెలుపుకోసంకృషిచేస్తోంది. ఈక్రమంలోనే మ్యాచ్‌మొదలైన వెంటనే దూకుడుగాఉన్న కెనడా 70 సెకన్లలోనే తొలిగోల్‌చేసింది. ప్రపంచకప్‌లో మ్యాచ్ మొదలైన తర్వాత అత్యంత వేగంగా గోల్‌చేసిన జట్టుగా కెనడా నిలిచింది. అయితే తొలిగోల్‌షాక్‌నుంచి తేరుకున్న క్రోయేషియా బలంగాకట్టడిచేసింది. 36వ నిమిషంలో తొలిగోల్‌చేసింది. 44వ నిమిషంలో క్రోయేషియా ప్లేయర్ మార్కో లివాజా మరోగోల్‌చేసాడు. దీనితో ఫస్టాఫ్‌ను 2:1 ఆధిక్యంతో ముగిచింది. సెకండాఫ్‌కూడా క్రోయేషియా దూకుడుపెంచింది. మరో రెండు గోల్స్‌చేసింది. ఆటచివరికి 4:1 తేడాతో కెనడా ఓటమిపాలయింది. దీనితో ప్రపంచకప్‌నుంచి నిష్క్రమించిన రెండోజట్టుగా కెనడా నమోదయింది.

# ఒక్కో వ్యాపారాన్ని మూసేస్తున్న అమెజాన్

**వాషింగ్టన్, నవంబరు 28:** ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-కామర్స్ వ్యాపార సంస్థల్లో ఒకటైన అమెజాన్ ఇటీవల వరుసగా తన వ్యాపారాలను మూసివేస్తోంది. మన దేశంలో అమెజాన్‌డాట్‌కామ్ కేవలం వారం రోజుల వ్యవధిలో తన మూడవ వ్యాపారాన్ని మూసివేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నవంబరు 24న అమెజాన్ అకాడమీని, నవంబరు 25న అమెజాన్ ఫుడ్‌ను నిలిపివేసింది కంపెనీ. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజం దేశంలో ఖర్చులను తగ్గించుకోవడం కష్టతరంగా మారటంతో మరో వ్యాపారానికి ఫుల్ స్టాప్ పెట్టేసింది. హోల్‌సేల్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్ డిస్ట్రిబ్యూషన్‌ను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ డిస్ట్రిబ్యూషన్ తాజా నిర్ణయం వల్ల కర్ణాటకలోని బెంగళూరు, మైసూర్, హుబ్లీ నగరాల చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలకు డిస్ట్రిబ్యూషన్ సేవలను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న కస్టమర్లు, భాగస్వాములను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిలిపివేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దేశంలో కిరాణా, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ బి2బి ఆఫర్ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడాన్ని కొనసాగించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అమిత్ అగర్వాల్ నేతృత్వంలోని అమెజాన్ ఇండియా దాదాపు దశాబ్దపు కార్యకలాపాల్లో లాభదాయకతను పొందడం చాలా కష్టమైంది. భారత దేశంలో అమెజాన్ ఇప్పటివరకు 6.5 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టబడింది. అయితే లాభదాయకత అస్పష్టంగానే ఉండడంతో ఇటీవల సంచనల నిర్ణయాలు తీసుకుంటోంది.




# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, నవంబరు 28:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల ప్రభావంతో గతవారం స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అదే ధోరణి ఈ వారం ప్రారంభమైన సోమవారం కూడా కనబరచాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, ప్రధాన కంపెనీల షేర్ల పుంజుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీలు జీవితకాల గరిష్టాలకు చేరాయి. చైనాలో జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా ఆసియా షేర్లు సోమవారం ఉదయం స్తబ్దుగా ప్రారంభమయ్యాయి. దీంతో మన సూచీలు కూడా స్వల్ప నష్టాలతో ప్రారంభమయ్యాయి. కాసేపటికే కోలుకున్నాయి. చైనాను కొవిడ్ పట్టిపీడిస్తున్న వేళ ఆ దేశ చమురు దిగుమతులు తగ్గే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ క్రూడాయిల్ 2 డాలర్ల మేర క్షీణించడంతో దేశీయ సూచీలకు కలిసొచ్చే అంశంగా మారింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రయోజనం కలిగించే అంశంగా మారడంతో దేశీయ మార్కెట్లపై ఇన్వెస్టర్లలో సానుకూలత ఏర్పడింది. అంతర్జాతీయంగా బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 3.11 శాతం క్షీణించి 81.03 వద్ద ట్రేడయింది. ఉదయం సెన్సెక్స్ 62.077 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 211.16 పాయింట్లు లాభపడి 62,504.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10 పాయింట్లు పెరిగి 18,562.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.66గా ఉంది.





# జిడిపి అంచనాలు ఎస్‌అండ్‌పి డౌన్




**న్యూఢిల్లీ, నవంబరు 28:** భారత్ జిడిపి వృద్ధిరేటు అంచనాల్లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ స్టాండర్డ్ అండ్ పూర్ కోత పెట్టింది. 2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 7శాతం వృద్ధి రేటు నమోదు చేయొచ్చని అంచనా వేసింది. గతంలో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా ఉండొచ్చని పేర్కొన్న ఆ సంస్థ, తాజాగా అంచనాల్లో 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2024 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా రేటింగ్ సంస్థ తగ్గించింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 6శాతం వృద్ధి రేటు నమోదవ్వొచ్చని పేర్కొంది. ఈ యేడాది చివరి వరకు దేశ ద్రవ్యోల్బణం 6శాతం కంటే ఎగువనే ఉంటుందని తెలిపింది. ప్రపంచవ్యాప్త పరిణామాల కారణంగా పసిఫిక్ దేశాల సెంట్రల్ బ్యాంకులపై ఒత్తిడి కొనసాగుతుందని అంచనా వేసింది.

# వాహనాలకు మళ్లీ కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ప్రభుత్వ వాహనాల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రభుత్వ పాత వాహనాలను స్క్రాప్‌గా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ వాహనాల్ని రద్దు చేస్తూ స్క్రాప్‌గా మార్చేలా ముసాయిదాగా నోటిఫికేషన్ జారీ చేసినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. 2023 ఏప్రిల్ 1 నుంచి దేశంలో 15యేళ్లు దాటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలను రద్దు చేయనున్నట్లు ఆ నివేదిక తెలిపింది. రాష్ట్ర కార్పొరేషన్లు, రవాణా శాఖల బస్సులు, ఇతర వాహనాలకు ఈ కొత్త నియయం తప్పనిసరి. రాబోయే 30 రోజుల్లో దీనికి సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ కోరింది. 15 యేళ్లపైబడిన భారత ప్రభుత్వ వాహనాలన్నింటినీ స్క్రాప్‌గా మారుస్తామని, దీనికి సంబంధించిన విధి, విధానాల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపినట్లు అగ్రికల్చర్ కార్యక్రమం 'ఆగ్రో విజన్' ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఓల్డ్ గవర్నమెంట్ వెహికిల్స్‌ను రద్దు చేస్తున్నట్లుగా ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన అధికారిక ఫైల్‌లో సంతకం చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అన్ని రాష్ట్రాలకు పంపాను. ఆయా ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో వెహికల్ స్క్రాపేజ్ పాలసీని అమలు చేయాలని కోరారు.



# సిప్ ఇన్వెస్టర్లతోనే మెర్సిడెస్‌కు పోటీ

**ముంబై, నవంబరు 28:** లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడిస్ బెంజ్ భారత్‌లో ఇన్వెస్టర్ల 'సిప్' సాధనం తమకు పోటీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిప్ అనేది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు సంక్షిప్త రూపం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్ని రోజులకు ఒకసారి అంటే వారం, పక్షం, మాసం కోరుకున్నంత దీని ద్వారా ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. కానీ ఇప్పుడు ఈ సిప్ లగ్జరీ కార్ల అమ్మకాల వృద్ధికి అవరోధమని మెర్సిడిస్ బెంజ్ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ సంతోష్ అయ్యర్ వ్యాఖ్యానించారు. బెంజ్ కార్లను సాధారణంగా ధనవంతులే కొనుగోలు చేస్తుంటారు. వారికి ప్రతి నెలా సిప్ రూపంలో పెట్టుబడులనేవి కార్ల కొనుగోలుకు అడ్డుకాబోవు. కనుక ఎగువ మధ్యతరగతి వారిని లక్ష్యంగా చేసుకుని సంతోష్ అయ్యర్ ఇలా మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో భార్ బిలియనీర్ల పరంగా మూడో అతిపెద్ద దేశం కావడం విశేషం. సిప్‌లు మాకు పోటీదారులు. సిప్ పెట్టుబడుల సైకిల్‌ను విచ్ఛినం చేయగలిగితే, భారీ వృద్ధి వస్తుంది అని అయ్యర్ చెప్పారు. కరోనా క్రాష్ తర్వాత ఈక్విటీ మార్కెట్లలోకి పెద్దఎత్తున రిటైల్ ఇన్వెస్టర్లు ప్రవేశించారు. వీరి రాకతో సిప్ పెట్టుబడులు కూడా పెరిగాయి. ప్రతి నెలా 12వేల కోట్ల రూపాయలు సిప్ రూపంలో ఈక్విటీ పథకాల్లోకి పెట్టుబడులుగా వస్తున్నాయి. విషయం ఏమిటంటే బెంజ్ కంపెనీ సెప్టెంబర్ తన చరిత్రలోనే అత్యధికంగా విక్రయాలు జరిగాయి. పాశ్చాత్య ప్రపంచంలో మాదిరిగా కాకుండా భారత్‌లో సామాజిక భద్రత రక్షణ పెద్దగా లేని విషయాన్ని సంతోష్ అయ్యర్ ప్రస్తావించారు.



# వాణిజ్యం

## కుమార్తె వల్లే బిస్లరీ అమ్మకం

**ముంబై, నవంబరు 28:** బిస్లరీ వ్యాపారాన్ని టాటాలు హస్తగతం చేసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ డీల్ విలువ దాదాపు రూ.7వేల కోట్లుగా ఉంది. నీటి వ్యాపారంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన కంపెనీ అమ్మాల్సిన పరిస్థితి ఎదుకొచ్చిందో తెలుసుకుందాం. బిస్లరీని తదుపరి స్థాయి విస్తరణకు తీసుకెళ్లేందుకు తగిన వ్యక్తి లేనందునే కంపెనీని విక్రయించాలని నిర్ణయించినట్లు బిస్లరీ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ చౌహాన్ తెలిపారు. అయితే ఆయన కుమార్తె జయంతి చౌహాన్ బిస్లరీ వ్యాపార వృద్ధిని దృష్టిసారించకపోవడం కూడా ఈ నిర్ణయానికి దారితీసినట్లు తెలుస్తోంది. అందుకే దశాబ్దాలుగా ఉన్న వ్యాపారాన్ని టాటాలకు విక్రయించాలని నిర్ణయించారు. శీతల పానీయాల వ్యాపారంలో రమేష్ చాలా అనుభవజ్ఞులు. తాజా ఒప్పందంతో రెండు సంవత్సరాల పాటు కంపెనీ నిర్వహణిని చేపట్టి ఆ తర్వాత దానిని టాటా గ్రూప్‌కు అప్పగిస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనిపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. టాటాగ్రూప్ బిస్లరీని బాగా నడుపుతుందని సెలహన్ కొద్దిరోజుల క్రితం అన్నారు. కంపెనీని అమ్మటం బాధాకరంగా ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బిస్లరీ ఒక లాభదాయకమైన కంపెనీ. కంపెనీకి సారథ్యం వహిస్తున్న రమేష్ చౌహాన్‌కు వారసురాలుగా ఒక కుమార్తె ఉంది. కానీ జయంతి ఫ్యాషన్ డిజైన్ కోర్సు చేశారు. దీనికి తోడు ఆమె లండన్‌లో ఫోటోగ్రఫీ, ఆధునిక డిజైన్‌లో తన ఆర్ట్‌కోర్సును పూర్తిచేశారు. అయితే 37 యేళ్ల జయంతి చిన్నప్పటి నుంచి విదేశాల్లోనే గడిపారు. అలా ఆమె తన 24యేళ్ల వయస్సులో తండ్రి బాటలో వ్యాపారంలోని అడుగుపెట్టారు. అలా 2011లో ముంబై కార్యాలయాన్ని పర్యవేక్షించడం ప్రారంభించింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో కంపెనీ వ్యాపారాన్ని తరువాతి స్థాయికి తీసుకెళ్లేందుకు బిస్లరీని టాటాలకు విక్రయించాలని నిర్ణయించడం జరిగింది. జయంతి పూర్తిస్థాయిలో వ్యాపారంపై దృష్టిసారించలేకపోతున్నందున లాభదాయకంగా నడుస్తున్న కంపెనీని టాటాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. రమేష్ చౌహాన్ 1969లో బిస్లరీ బ్రాండ్‌ను ఇటాలియన్ వ్యాపారవేత్త నుంచి ఈ కంపెనీని కొనుగోలు చేశారు. ప్రస్తుతం కంపెనీకి మొత్తం 133 తయారీ ప్లాంట్లున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.